తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | శనివారం 10-5-2024 | పేజీల్-12

# ఆగస్టు 15 కల్లా రైతు రుణమాఫీ

**మార్కెటింగ్ వ్యవస్థలో దళారుల పాత్రని ఏ మాత్రం ఉపేక్షించం**
**మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**

హైదరాబాద్,మే10: రైతు సర్వతోముఖాభివృద్ధికి ఈ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు మంత్రి తుమ్మల నాగేశ్వర రావు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఈ సంవత్సరం ఆగస్టు 15 కల్లా, రైతు రుణమాఫీ అమలుచేసి తీరుతామని ఇప్పటికే మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

మిగతా 2లో..

# లోక్‌సభ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**పోలింగ్ సిబ్బందికి అవసరమైన అన్ని ఏర్పాట్లు**
**హైదరాబాద్ ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్**
**ఎన్నికల నేపథ్యంలో హైదరాబాద్‌లో పోలీసుల ఆంక్షలు**
**నేటినుంచి 14 ఉదయం వరకు నిబంధనలు అమలు**
**పోలింగ్ కేంద్రాలకు 200 మీటర్ల పరిధిలో 144 సెక్షన్**

హైదరాబాద్,మే10: లోక్‌సభ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయని హైదరాబాద్ ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ తెలిపారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు చేయాల్సిన అన్ని పనులు పూర్తి చేశామన్నారు. పోస్టల్ బ్యాలెట్‌కు చాలా మంచి స్పందన వచ్చిందని... 14,000 మంది పోస్టల్ బ్యాలెట్ ఉపయోగించారని వెల్లడించారు. గతంతో పోలిస్తే 6000 మంది అధికంగా

మిగతా 3లో..



# రూ. 150తో హైదరాబాద్‌కు వచ్చా..

## ఇప్పుడు ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగా

మీ అందరి సహకారం వల్లే ఇవి సాధ్యమయ్యాయి

ఇంకో పదేళ్లపాటు అధికారంలో ఉంచేందుకు శ్రమిస్తా

కేసీఆర్ ను ఓడించిన వ్యక్తిగా నా పేరు చరిత్రలో శాశ్వతం

### ఓ ఇంటర్వ్యూలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్,మే10: కాంగ్రెస్ పార్టీని తెలంగాణలో ఇంకో పదేళ్లపాటు అధికారంలో ఉంచేందుకు నిరంతరం శ్రమిస్తా అని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఓ ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ.. "నేను కేవలం ఒక్కడినే రూ. 150 తో నా సొంత ఊరు కొండారెడ్డిపల్లి నుంచి హైదరాబాద్ కు వచ్చా.. ఇప్పుడు ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగా. ఇండిపెండెంట్ జెడ్పీటీసీగా నేను గెలిచినప్పుడు ఎవరైనా ఊహించారా నేను జెడ్పీటీసీని అవుతానని?. వీటన్నిటికీ కారణం శ్రమ, పట్టుదల, ప్రకృతి అనుకూలించడం, మీ అందరి సహకారం వల్లే సాధ్యమయ్యాయి. చరిత్ర ఎంత కాలముంటదో.. ఈ రాష్ట్ర మనుగడ ఎంత కాలముంటదో అంతకాలం నా పేరు గుర్తుంటది.. తెలంగాణ రాష్ట్రానికి రెండో ముఖ్యమంత్రిగా, అలాగే కేసీఆర్ ను ఓడించిన వ్యక్తిగా నా పేరు చరిత్రలో శాశ్వతంగా ఉంటుంది. వచ్చే పది సంవత్సరాల పాటు రాష్ట్రాభివృద్ధి కోసం పని చేస్తా% % నిరంతరం పరితపిస్తూనే ఉంటా.. అది నా బాధ్యత. భవిష్యత్ లో కూడా కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడం కృషి చేస్తా. పార్టీలో ప్రతి ఒక్కరినీ కలుపుకుంటూ ముందుకెళ్తా. పార్టీ కూడా కష్టపడ్డవారిని గుర్తిస్తుంది" అని ఆయన అన్నారు. పార్టీని అధికారంలోకి తీసుకరావడంలో కీలక పాత్ర పోషించాను కాబట్టే పార్టీ నాకు ఈ అవకాశం ఇచ్చింది' అంటూ ఆయన పేర్కొన్నారు. "నేను ఏ పని చేసినా

మిగతా 3లో..



# కేసీఆర్ మెడలు వంచింది నేనే.. ప్రభుత్వాన్ని గద్దె దించింది నేనే..

## కేసీఆర్ కంటే కేటీఆర్ దాదాగిరే ఎక్కువ

### బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు



హైదరాబాద్,మే10: కేసీఆర్ పై బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు నీ గడీలు బద్దలు కొట్టిం..నీ మెడలు వంచి..నీ ప్రభుత్వాన్ని గద్దె దించి.. నిన్ను ఫామ్ హౌస్ నుంచి గుంజుకొచ్చి ధర్నా చౌక్ వద్ద నిలబెట్టింది నేనే అంటూ కేసీఆర్ పై కరీంనగర్ ఎంపీ, బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ హిందూ ధర్మం మీద కసితో.. హిందువులు అంటే కోపంతో ఉన్నావ్.. అంతేకాదు హిందూ దేవుళ్లంటే భయంతో ఉన్నావని కేసీఆర్‌పై తీవ్రంగా మండిపడ్డారు. అయితే నిన్న కరీంనగర్‌లో కేసీఆర్ చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో బండి సంజయ్ ఇవాళ మాట్లాడుతూ.. కరీంనగర్‌లో కేసీఆర్ చేసిన వ్యాఖ్యలకు గాను తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

మిగతా 3లో..

## తెలంగాణ ఈసెట్ ప్రాథమిక ఆన్సర్ 'కీ' విడుదల

హైదరాబాద్,మే10: తెలంగాణ ఇంజినీరింగ్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (ఈసెట్)-2024 ప్రాథమిక ఆన్సర్ 'కీ' విడుదలైంది. పరీక్షకు హాజరైన అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ నుంచి ప్రిలిమినరీ ఆన్సర్ 'కీ' డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఆన్సర్ కీతో పాటు రెస్పాన్స్ షీట్, మాస్టర్ ప్రశ్నపత్రాలను కూడా వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు. ఆన్సర్ కీపై అభ్యంతరాలకు మే 12వ తేదీని తుది గడువుగా నిర్ణయించారు. అభ్యంతరాలను ఆన్‌లైన్‌లో

మిగతా 2లో..

# అన్ని వర్గాలను మోసంచేసిన కాంగ్రెస్

## కళ్యాణలక్ష్మి చెక్కుబౌన్స్, తులం బంగారం తుస్

### హుస్నాబాద్ ప్రచారంలో హరీష్‌రావు విమర్శలు

హుస్నాబాద్,మే10: కాంగ్రెస్ నేతలు అన్నివర్గాల ప్రజలను మోసం చేశారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామన్నారని, 5 నెలలవుతున్నా దిక్కులేదని విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వం రివర్స్ గేర్‌లో నడుస్తున్నదని ఎద్దేవా చేశారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో ఎంపీ అభ్యర్థి వినోద్ కుమార్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు.

మిగతా 3లో..



# దేశంకోసం బిజెపి గెలవాల్సిందే

మేయిన్ పేజీ తరువాయి..

పార్లమెంట్ ఎన్నికల్లో 10 నుంచి 12 సీట్లు గెలవాలన్నదే టార్గెట్‌గా కమలనాథులు వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. అందుకే అగ్రనేతలు తెలంగాణపై స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఈ నేపథ్యంలోనే హైదరాబాద్, మల్కాజిగిరి, చేవెళ్ల, సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాలను కలిపి ఎల్బీ స్టేడియంలో బీజేపీ నేతలు భారీ బహరింగ సభ నిర్వహించారు. అయితే.. చివరి సభలో మోదీ, తీవ్రస్థాయిలో విపక్షాలపై విరుచుకుపడ్డారు. జూన్ 4 తర్వాత ఉమ్మడి పౌరస్మృతి వ్యతిరేకులు, ఆర్టికల్ 370 రద్దు వద్దన్న వ్యక్తులు పారిపోక తప్పదని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. దేశంలోని 140 కోట్ల మంది కాషాయ పార్టీని గెలిపించాలని సంకల్పం తీసుకున్నారన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా హైదరాబాద్ ఎల్బీస్టేడియంలో నిర్వహించిన బహిరంగసభలో ఆయన ప్రసంగించారు. జూన్ 4 తర్వాత భారత విరోధులు పారిపోక తప్పదని హెచ్చరించారు. మధ్య తరగతి ప్రజల కలలను భారతీయ జనతా పార్టీ సర్కార్ నెరవేరుస్తోందన్నారు. గత పదేళ్లలో ఎన్నో సమస్యలకు ఎన్డీయే సర్కార్ పరిష్కారం చూపిందని మోదీ అన్నారు. డిజిటల్ రంగంలో, స్టార్టప్ సంస్థల్లో నేడు భారత్ సూపర్ పవర్ వంటి అనేక అంశాల్లో సాధించిన విజయాలే మోదీ ట్రాక్ రికార్డ్ అన్నారు. అయితే, దేశాన్ని లూటీ చేయడం, వారసత్వ రాజకీయాలు చేయడంలో దేశాన్ని విభజించి పాలించాలనేది కాంగ్రెస్ పార్టీ కుట్ర అని మోదీ విమర్శించారు. తెలంగాణకు ఉజ్వల భవిష్యత్ ఇచ్చేందుకు భాజపా కట్టుబడి ఉందని ప్రధాని నరేంద్ర మోదీ పునరుద్ఘాటించారు. కాంగ్రెస్, భారాస, ఎంఐఎం వద్దని తెలంగాణ ప్రజలు నిర్ణయించు కున్నారని, భాజపాను గెలిపించుకోవాలని కృత నిశ్చయంతో ఉన్నారని చెప్పారు. కాంగ్రెస్ పాలనలో నగరంలో ఎన్నోచోట్ల బాంబు పేలుళ్లు జరిగాయి. వారి పాలనలో ఎక్కడికెళ్లాలన్నా భయపడాల్సి వచ్చేది. భారతీయుల పట్ల కాంగ్రెస్ నేతలు జాతి వివక్ష వ్యాఖ్యలు చేస్తున్నారు. కాంగ్రెస్ రాకుమారుడి గురువు మనల్ని ఆఫ్రికన్లు అని మాట్లాడారు. దేశాన్ని విభజించి పాలించాలనేది ఆ పార్టీ కుట్ర. శ్రీరామనవమి జరుపుకోవడం కూడా తప్పే అన్నట్లు మాట్లాడుతున్నారు. శ్రీరాముడిని పూజించడం దేశ ద్రోహమా? 'అహింసో పరమోధర్మో అనేది ఇండియా సిద్ధాంతం. వసుధైక కుటుంబం, బుద్ధం శరణం గచ్ఛామి.. ప్రజాసేవే భగవాన్ సేవ. నరుడే..నారాయణుడు అన్నదే భారత్ సిద్ధాంతం. వేల సంవత్సరాల సంస్కృతి రక్షణ భారత్ అసలైన సిద్ధాంతం అన్నారు. గత ప్రభుత్వం హైదరాబాద్ ముక్తి దివస్‌ను నిర్వహించలేదు. భాజపా ప్రభుత్వం సెప్టెంబర్ 17ని అధికారికంగా నిర్వహించింది. మతపరమైన రిజర్వేషన్లు ఉ ండకూడద నేది భాజపా సిద్ధాంతం. తెలంగాణలో కాంగ్రెస్ సర్కారు వచ్చినప్పటి నుంచి ఆర్ఆర్ ట్యాక్స్ మొదలైంది. కేంద్రం ఇచ్చిన నిధులను ఏటీఎంగా మార్చుకున్నారు. తాజాగా ఇక్కడ ఆర్ఆర్ఆర్ ట్యాక్స్ కూడా మొదలైంది. మూడో ఆర్ అంటే.. రజాకార్ ట్యాక్స్. తెలంగాణకు ఏమీ ఇవ్వలేదని కాంగ్రెస్ అంటోంది. రాష్ట్రానికి 4 వందేభారత్ రైళ్లు ఇచ్చిందెవరు? తొలి ఎయిమ్స్ ఇచ్చిందెవరు? ఫెర్టిలైజర్స్ పరిశ్రమ ఇచ్చిందెవరు? పసుపు బోర్డు ఇచ్చిందెవరు? గిరిజన విశ్వవిద్యాలయం ఇచ్చిందెవరు?' అని మోదీ ప్రశ్నించారు. ఎప్పుడూ ఫారిన్ లెన్స్‌తో భారతదేశాన్ని చూసే కాంగ్రెస్‌కు భారతదేశం అనే ఆలోచన లేదన్నారు. ఏది ఏమైనప్పటికీ?భారతదేశం ఆలోచన ఏంటో ఒక్కటిగా వివరించారు ప్రధాని నరేంద్ర మోదీ. సత్యమేవ జయతే భారతదేశం ఆలోచన.. అహింస అత్యున్నత మతం. భారతదేశం ఆలోచన అంటే ఆచరః పర్మో ధర్మః. భారతదేశం ఆలోచన అంటే? అహింసో పరమ ధర్మం: ఐడియా ఆఫ్ ఇండియా అంటే ఏకం సత్ విప్రా, బహుధా వదంతి ఐడియా ఆఫ్ ఇండియా అంటే వసుధైక కుటుంబం. భారతదేశం ఆలోచన అంటే సర్వ పంత్ సమానత్వం ఐడియా ఆఫ్ ఇండియా అంటే ఆప్ దీపో భవ ఐడియా ఆఫ్ ఇండియా అంటే బుద్ధం శరణం గచ్ఛామి భారతదేశ ఆలోచన అంటే సర్వే భద్రాణి పశ్యన్తు, మా కశ్చిద్ దుఃఖ్ భాగ్ భవేత్ భారతదేశం ఆలోచన? దాతృత్వ సాతాన్ విభూతే: భారతదేశం ఆలోచన: మానవ సేవయే.. మానవ సేవ భారతదేశం ఆలోచన అంటే ఈశ్వర్: సర్వభూతానన్ ఐడియా ఆఫ్ ఇండియా అంటే అన్ని వెలుగుల మధ్య సమానత్వం. భారతదేశం ఆలోచన? దేవుడు గొప్పవాడు భారతదేశం ఆలోచన.. మనిషిలో నారాయణుడు, జీవిలో శివుడు! భారతదేశం ఆలోచన ? దేవి సర్వభూతేషు మాత్రి లాంటి సంస్థ. ఐడియా ఆఫ్ ఇండియా?మా విద్విషవహై. ఐడియా ఆఫ్ ఇండియా? మిచ్ఛామి దుక్కడం. భారతదేశం ఆలోచన.. లక్ష్మణుడికి తన బంగారు లంకపై ఆసక్తి ఉండేది. తల్లి జన్మస్థలం, స్వర్గం, స్వర్గం, పేదరికం, జనని జన్మ భూమిచ్చా.. స్వర్గాధపి, ధరియసి, అందుకే ఈ భూమి.. నాకు స్వర్గం కంటే ప్రియమైనది అంటూ రాముడు చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ..ప్రధాని మోదీ ఎమోషనల్ ప్రసంగం చేశారు. అంతేకాదు, ఇవి శ్రీరాముడి మాటలు మాత్రమే కాదు, ఈ రోజు భారతదేశం ఈ ఆలోచన కేవలం నమ్మకాలకే పరిమితం కాలేదు. ఈ భారతదేశపు ఆలోచనే నేటి భారతదేశానికి గుర్తింపు అని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. ఈ భారతదేశం ఆలోచన నేడు భారతదేశం వాయిస్ అన్నారు. మరి అందుకే ఈరోజు ఐడియా ఆఫ్ ఇండియా అంటే అంతర్జాతీయ యోగా దినోత్సవం. భారతదేశం ఆలోచన అంటే ఒక భూమి, ఒక కుటుంబం, ఒక భవిష్యత్తు. భారతదేశం ఆలోచన అంటే ప్రపంచానికి ఒక సూర్యుడు ఒక భూమి ఒక గ్రిడ్ ఆలోచన, ఐడియా ఆఫ్ ఇండియా అంటే చంద్రునిపై శివశక్తి పాయింట్, ఐడియా ఆఫ్ ఇండియా మదర్ ఆఫ్ డెమోక్రసీ, భారతదేశం ఆలోచన అంటే.. అందరికీ న్యాయం, ఎవరికీ శాంతి భద్రతలు, భారతదేశం ఆలోచనకు వ్యతిరేకంగా మనకు ఈ ప్రేరణ లభించిన శ్రీరాముని ఆరాధనను వద్దంటుంది.అంతేకాదు, అటు బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బీఆర్ఎస్‌లాగే.. కాంగ్రెస్ కూడా తెలంగాణను లూటీ చేస్తోందన్నారు ప్రధాని మోదీ. కాంగ్రెస్ హామీలు మరిచి.. ఫేక్ వీడియోల దుకాణం తెరిచిందని విమర్శించారు. ఆర్ఆర్ ట్యాక్స్‌పై ఢిల్లీలో సైతం చర్చ జరుగుతుందన్నారు. వీటన్నింటికి సమాధానం చెప్పే సమయం దగ్గరకు వచ్చిందన్నారు. వారసత్వ రాజకీయాలే కాంగ్రెస్ ట్రాక్ రికార్డ్. గతంలో బాంబు పేళుళ్లు జరిగేవి.. ఇప్పుడు జరుగుతున్నాయా? అన్ని ప్రధాని మోదీ ప్రశ్నించారు. ఢిల్లీలో బలమైన ప్రభుత్వం వచ్చే పేళ్లు ఆగిపోయాయి. కాంగ్రెస్‌కు ఓటు వేయడమంటే మళ్లీ పాత రోజులను ఆహ్వానించడమే అన్నారు. మీ సంపదను లాక్కునేవారు కావాలా? సంపదను పెంచేవారు కావాలా? తేల్చుకోవాలని మోదీ సూచించారు. ఈ సభా వేదికపై కిషన్ రెడ్డి, లక్ష్మణ్, ఈటెల రాజేందర్, మాధవీలత తదితరులు పాల్గొన్నారు. పదేళ్లుగా తెలంగాణను బీఆర్ఎస్ దోచుకుంటే.. ఇప్పుడు కాంగ్రెస్ దోచుకుంటుందని ప్రధాని మోదీ చెప్పారు. గడిచిన పదేళల్లో తెలంగాణకు ఇచ్చిన లక్షల కోట్లు బీఆర్ఎస్ జేబులు నింపుకుందని ప్రధాని మోదీ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నారాయణపేటలో నిర్వహించిన బహిరంగ సభలో మోదీ ప్రసంగించారు. 'నా పాలమూరు సోదర, సోదరీమణులకు హృదయ పూర్వక నమస్కారాలు. జోగులాంబ తల్లి పాదాలకు నమస్కరిస్తున్నా అంటూ తెలుగులో మోదీ తన ప్రసంగాన్ని ప్రారంభించారు. ఎన్నో కష్టాలకు ఓర్చి తనను ఆశీర్వదించేందుకు వచ్చిన కార్యకర్తలందరికీ ధన్యవాదాలు తెలిపారు. బీఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ కూడా తెలంగాణను లూటీ చేస్తుందన్నారు. టుక్‌డే టుక్‌డే గ్యాంగ్ అంతా కలసి వస్తున్నారని ప్రధాని మోడీ ఇండియా కూటమిపై ఘాటు విమర్శలు చేశారు. వీరిని నమ్మకుంటే దేశం ముక్కలయినా పట్టించుకోరని అన్నారు. మోదీ గ్యారంటీ అంటే అభివృద్ధి, భద్రతకు గ్యారంటీ అన్నారు ప్రధాని మోదీ. నా గ్యారంటీలు అన్నీ గ్యారంటీగా అమలవుతాయన్నారు. మోదీ గ్యారంటీ అంటే అన్ని వర్గాల అభివృద్ధికి గ్యారంటీ అన్నారు. పదేళ్లలో దేశం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. గత పదేళ్లలో తెలంగాణకు కేంద్రం రూ.లక్షల కోట్లు ఇచ్చిందని, ఆ నిధులన్నీ అవినీతి ఏటీఎంలోకి వెళ్లాయని ప్రధాని మోదీ విమర్శించారు. గతంలో భారాస ప్రభుత్వం, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం దోచుకుంటున్నాయని ఆరోపించారు. భారాస సర్కారు.. కాళేశ్వరం పేరిట లూటీ చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ కూడా భారాస దారిలోనే వెళ్తోందని ని విమర్శించారు. ఆర్ఆర్ ట్యాక్స్ వసూలు చేస్తోందని దుయ్యబట్టారు. తాను ఎవరి పేరూ చెప్పకపోయినప్పటికీ.. ఆర్ఆర్ ట్యాక్స్‌పై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారని, దీనిని బట్టి ఆ ట్యాక్స్ ఎవరు వసూలు చేస్తున్నారో అర్థమవుతోందని అన్నారు. మోదీ గ్యారంటీ అంటే.. దేశ అభివృద్ధికి గ్యారంటీ, విశ్వవేదికపై భారత గౌరవానికి గ్యారంటీ, ఇచ్చిన హామీలు నెరవేరతాయన్న గ్యారంటీ. మహబూబ్‌నగర్ ప్రాంతాన్ని భారాస, కాంగ్రెస్ నేతలు తమ స్వార్థానికి వాడుకున్నారు. ఈ ప్రాంతానికి కృష్ణా, తుంగభద్ర నదుల ఆశీర్వాదం ఉంది. సాగునీటి ప్రాజెక్టుల కోసం వేల కోట్లు ఇచ్చినప్పటికీ ఈ రాష్ట్రం సద్వినియోగం చేసుకోలేదు. ఇప్పటికీ ఈ ప్రాంత ప్రజలు ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లాల్సిన పరిస్థితి రావడం దురదృష్టకరమని అన్నారు. కాంగ్రెస్ రాకుమారుడు ఎన్నికలు రాగానే విద్వేష విషం చిమ్ముతున్నారు. ఆయన రాజగురువు మనల్ని రంగు ఆధారంగా విభజిస్తున్నారు. శరీర రంగును బట్టి దక్షిణ భారత్ వాళ్లు ఆఫ్రికన్లు అని మాట్లాడారు. కాంగ్రెస్‌కు హిందువులు, వారి పండుగలు అంటే ఇష్టం లేదు. హిందువులను ద్వితీయ శ్రేణి పౌరులుగా చేయాలని కాంగ్రెస్ చూస్తోంది. కులాలు, మతాల పేరిట దేశాన్ని విభజించాలని కాంగ్రెస్ చూస్తోంది. మతపరమైన రిజర్వేషన్లను అంబేడ్కర్ కూడా వ్యతిరేకించారు. అలాంటి రిజర్వేషన్లు ఇస్తే.. మతమార్పిడులు పెరుగుతాయి. కాంగ్రెస్ అంటే అభివృద్ధి నిరోధకులు, దేశ వ్యతిరేకులు. మహబూబ్‌నగర్‌లో కాంగ్రెస్, భారాస కుమ్మక్కయ్యాయి' అని మోదీ విమర్శించారు. కాంగ్రెస్ అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చిందన్నారు. పరిశ్రమలకు సంబందించి కాంగ్రెస్ ఫేక్ వీడియోల ఫ్యాక్టరీని ఓపెన్ చేసిందన్నారు. వచ్చే రాగానే అది బీఆర్ఎస్ జీరాక్స్ కాపీగా మారిపోయిందన్నారు. బీఆర్ఎస్ పదేళ్లలో ఎంత లూటీ చేసిందో.. కాంగ్రెస్ కొన్ని నెలల్లో అంత లూటీ చేయాలని ప్రయత్నిస్తోందన్నారు. పరిశ్రమల గురించి చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. ఇప్పుడు ఫేక్ వీడియోల ఫ్యాక్టరీని ఓపెన్ చేసిందన్నారు. కాళేశ్వరం పై విచారణకు కాంగ్రెస్ ఎందుకు ముందుకు రావడంలేదని ప్రశ్నించారు. మహబూబ్ నగర్ ప్రజలను బీఆర్ఎస్ , కాంగ్రెస్ నేతలు తమ స్వార్థ ప్రయోజనాలకోసం వాడుకుంటున్నారని మోదీ విమర్శించారు. తెలంగాణ వచ్చినంక కేసీఆర్ ను నమ్మి గెలిపిస్తే మహబూబ్ నగర్ ప్రజలను మర్చిపోయారన్నారు .. ఇప్పుడు కొత్త ముఖ్యమంత్రి కూడా ఈ ప్రాంతం నుంచి గెలిచారు. కాంగ్రెస్ కూడా అదే బాటలో నడుస్తుందన్నారు. మహబూబ్ నగర్ ప్రాంతంలో కృష్ణ, తుంగభద్రా నదులు ప్రవహిస్తున్నా.. రైతులకు చుక్క నీరందడం లేదన్నారు. ఈ తీరు మారాలంటే బీజేపీ ప్రతినిధి ఉండాలని ప్రధాని మోదీ అన్నారు. ఈ ఎన్నికలు దేశ భవిష్యత్తు కోసం అని తెలంగాణా ప్రజలకు తెలుసునని చెప్పారు. కాంగ్రెస్ నేతలు చేసిన వాగ్దానాలు జనాలను మోసం చేసేవే అని ఆరోపణలు చేశారు..మోదీ గ్యారెంటీ అంటే.. దేశ భద్రతకు.. పేదలకు మూడు కోట్ల ఇళ్లను ఇచ్చే గ్యారంటీ అని తెలిపారు. మోదీ గ్యారంటీ అంటే గ్యారెంటీగా పూర్తయ్యే గ్యారెంటీ అని చెప్పుకొచ్చారు.పదేళ్లలో దేశం చాలా అభివృద్ధి చెందిందని తెలిపారు. తెలంగాణ కోసం లక్షల కోట్ల రూపాయల పంపించానని.. కానీ అవినీతి బీఆర్ఎస్ జేబులు నింపుకుందని... ఇపుడు కాంగ్రెస్ నేతలు నింపుకుంటున్నారని మండిపడ్డారు. తెలంగాణలో మొన్నటి అసెంబ్లీ ఎ.న్నికల్లో కాంగ్రెస్ ఎన్నో వాగ్దానాలు చేసి ప్రభుత్వం ఏర్పాటు చేసింది.. కానీ బీఆర్ఎస్ కన్నా ఎక్కువ అవినీతి జరుగుతుందాని విమర్శించారు.

## ఆగస్టు 15 కల్లా రైతు రుణమాఫీ

మొదటిపేజీ తరువాయి..

, మేము ప్రకటించిన విషయం విదితమే. తిరిగి రైతు ఈ అప్పుల ఊబిలో పడిపోకుండా మా ప్రభుత్వము రైతాంగ సంక్షేమం కోసం ఇతర పథకాల అమలుకు ప్రణాళిక చేస్తుందన్నారు. ముఖ్యంగా పంటనష్టపోయిన సందర్భాలలో రైతులను ఆదుకునే విధంగా పంటభీమా, ప్రభుత్వమే ప్రీమియం చెల్లించి ఈ వానాకాలం నుండి అమలు చేస్తున్నదని ఆయన వ్యాఖ్యానించారు. చిన్న, సన్నకారు రైతులు ప్రభుత్వరంగ బ్యాంకుల నుండి ప్రతి ఒక్కరికి రుణ-సహాయం అందేలా, వడ్డీవ్యాపారస్థులపై ఆధారపడకుండా చేసేందుకు పటిష్ట ప్రణాళికలను రూపొందిస్తున్నామని, రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించి, సకాలంలో ఎరువులు అందేలా చేస్తాము. కేంద్రప్రభుత్వం కొన్నా, కొనకపోయినా ప్రతిపంటను రైతుకు గిట్టుబాటు ధర అందేలా చర్యలు చేపడుతామని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా.. 'తెలంగాణ భౌగోళిక పరిస్థితులకు అనుకూలంగా ఉండి, రైతులకు అధిక ఆదాయము సమకూర్చే పంటల ఎంపిక దిశగా రైతులను ప్రోత్సహిస్తాము. ఈ మేరకు ఇప్పటికే సంబంధిత యూనివర్సిటిలకు, శాఖలకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. రైతు ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని ప్రకటించిన కేంద్రప్రభుత్వం గడిచిన పదేళ్ళ కాలంలో రైతుల నికరఆదాయాన్ని పెంచే ఏ ఒక్క పథకాన్ని తీసుకురాలేకపోయింది. కనీసం రైతు రుణమాఫీ చేసే రాష్ట్ర ప్రభుత్వాలకు కూడా కనీస తోడ్పాటు అందిస్తామన్న చిన్న ప్రకటన కూడా చేయడానికి బిజెపి పెద్దలు సంశయిస్తున్నారంటే, రైతాంగ సంక్షేమం పట్ల వాళ్ళకి ఉన్న చిత్తశుద్ధి తెలుస్తుంది. వారికి పెట్టుబడిదారుల, సంపన్నుల రుణాలు మాఫీ చేయడంలో ఉన్న ప్రత్యేక శ్రద్ధ, పేద రైతాంగం పట్ల లేదు. మిగులు బడ్జెట్ తో ఏర్పాటైన, తెలంగాణ రాష్ట్రంను, తమ అసమర్ధ విధానలతో, అప్పుల ఊబిలోకి నెట్టిన, ఆర్థిక వ్యవస్థను దివాళాతీయించిన %దీ=ూ% నాయకులకు కూడా ఒకటే చెప్తున్నాం. ప్రత్యేక ఆర్థిక క్రమశిక్షణతో, ఈ ప్రజా ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తుంది. ఈ ప్రభుత్వానికి మీలాగా కల్లబొల్లి కబుర్లు, ఎన్నికలకోసమే కొన్ని ప్రాంతాలకే పథకాలు అమలు చేయడం వంటివి తెలియవు. తెలంగాణ ప్రజలు అత్యాశకు పోయి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎన్నుకొన్నారు అని వ్యాఖ్యానించడంలోనే తెలుస్తుంది %దీ=ూ% పెద్దలకు తెలంగాణ ప్రజల పట్ల వారి తీర్పు పట్ల ఎంత చులకనభావం ఉందో. వారికి అధికార మత్తు ఇంకా వదల్లేదని, దానిని పూర్తిగా ఈ లోక్ సభ ఎన్నికల్లో వదలగొట్టడానికి అదేవిధంగా రైతాంగ సమస్యల పట్ల బిజెపి వాళ్ళ ఉదాసీన వైఖరిని ఎండగట్టె విధంగా తీర్పు ఇవ్వడానికి తెలంగాణ ప్రజలు ముఖ్యంగా రైతులు సిద్ధంగా ఉన్నారని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

## తెలంగాణ ఈసెట్ ప్రాథమిక ఆన్సర్ 'కీ' విడుదల

మొదటిపేజీ తరువాయి..

మాత్రమే తెలియజేయాలి. తెలంగాణ ఈసెట్‌లో వచ్చిన ర్యాంకు ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పాలిటెక్నిక్ డిప్లొమా, బీఎస్సీ(మ్యాథమేటిక్స్) అభ్యర్థులకు 2024-2025 విద్యా సంవత్సరానికి సంబంధించి బీఈ/ బీటెక్/ బీఫార్మసీ కోర్సుల్లో లేటరల్ ఎంట్రీ విధానంలో సెకండ్ ఇయర్‌లో డైరెక్ట్‌గా ప్రవేశాలు కల్పిస్తారు. కాగా ఈ పరీక్షను రాష్ట్ర వ్యాప్తంగా మే 6వ తేదీన ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహించిన విషయం తెలిసిందే. అభ్యంతరాల స్వీకరణ అనంతరం త్వరలోనే ఫలితాలను కూడా వెల్లడించనున్నారు.యూపీఎస్సీ నిర్వహించిన నేషనల్ డిఫెన్స్ అకాడమీ అండ్ నేవల్ అకాడమీ ఎగ్జామినేషన్ (%చీణూ%-1) 2024, కంబైన్డ్ డిఫెన్స్ సర్వీస్ ఎగ్జామినేషన్ (%జణూ%-1) 2024 రాత పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి. రాత పరీక్ష ఫలితాలను అధికారిక వెబ్‌సైట్‌లో చెక్ చేసుకోవచ్చు. ఈ పరీక్షలు ఏప్రిల్ 21వ తేదీన దేశవ్యాప్తంగా పలు పరీక్ష కేంద్రాల్లో జరిగిన విషయం తెలిసిందే. ఎన్‌డీఏ అండ్ ఎన్ఏ ఎగ్జామ్ ద్వారా 400 ఖాళీలు, సీడీఎస్ఈ ద్వారా 457 ఖాళీలు భర్తీ చేయనున్నారు. రాత పరీక్షలో ఎంపికైన వారు తదుపరి దశకోసం సన్నద్ధం కావల్సి ఉంటుంది. పూర్తి వివరాలు అధికారిక వెబ్‌సైట్‌లో చెక్ చేసుకోవచ్చు.

## 'కాంగ్రెస్' అభ్యర్థిని పట్నం సునీత మహేందర్ రెడ్డిని గెలిపించండి : ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు

**మల్కాజిగిరి, మే 10, (ప్రజాజ్యోతి):** ఈ నెల 13 వ తేదీన జరగబోయే ఎన్నికల్లో అన్ని వర్గాల ప్రజలు 'చేతి' గుర్తు కు ఓటు వేసి 'కాంగ్రెస్'ను ఆశీర్వదించాలని మల్కా జిగిరి పార్లమెంట్ నియో జకవర్గం ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు కోరారు. శుక్రవారం ఆయన, మల్కాజిగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిని పట్నం సునీత మహేందర్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆమెకు మద్దతుగా మల్కాజిగిరి మసీదు, అదే విధంగా గౌతంనగర్ డివిజన్ పరిధిలోని జేఎల్ఎస్ఎన్ నగర్ లో సిపిఐ నాయకులతో కలి



సి ప్రచారం నిర్వహించా రు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సీఎం రేవంత్ రెడ్డి ఆరు గ్యారెంటీ సంక్షేమ పథ కాలు అమలు చేస్తున్నా రని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో జరుగుతున్న అభివృద్ధి, ప్రజా సంక్షేమ పథకాలను చూసి ఈ ఎన్నికలలో ప్రతి ఒక్కరూ 'చేతి' గుర్తుకు ఓటు వేసి సునీత మహేం దర్ రెడ్డిని భారీ మెజారిటీ తో గెలిపించాలనికోరారు. ఈ కార్యక్రమాలలో ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్, సీపీఐ నాయకు లు బాలమల్లేష్, రొయ్యల కృష్ణమూర్తి, లక్ష్మణ్ తో పాటు కాంగ్రెస్ బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, జిఎన్ వీ సతీష్ కుమార్, సత్యమూర్తి, బాబు సత్యనారాయణ, బి కే శ్రీనివాస్, జీడి సంప త్ గౌడ్, సంతోష్ రాందా స్, కన్నా, మోహన్ రెడ్డి, శ్యామ్ రావు, డివిజన్ అధ్యక్షుడు వైనాల ప్రవీ ణ్, జీవన్ రెడ్డి, రాంచంద ర్, ఫరీద్,సంతోష్ రాందా స్, కన్నేమల్ల నాగరాజు, సురే ష్ సింగ్,వినోద్ యాదవ్, సత్యనారా యణ,పంజా శ్రీనివాస్ యాదవ్,బాల్ రాజ్ యాదవ్,సురేష్ సింగ్, సుమలత యాదవ్, పుష్పలత,కనకలక్ష్మీ, సుజాత, మైనార్టీలు సయ్యద్ మబ్బు, హైమద్ భాయ్, జలాల్, గౌస్, ఉస్మాన్, సర్వార్, అజార్, మోసిన్, వాజీద్, మోమిన్ భాష,గఫూర్ తదితరులు పాల్గొన్నారు.

## 'కారు' గుర్తు కు ఓటు వేసి బీఆర్ఎస్ ను గెలిపించం డి : కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్

**మల్కాజిగిరి, మే 10, (ప్రజాజ్యోతి):** ఈ నెల న జరగబోయే ఎన్నికల్లో 'కారు' గుర్తు కు ఓటు వేసి మల్కాజిగిరి బీఆర్ఎస్ పార్లమెంటు అభ్యర్థి రాగి డి లక్ష్మారెడ్డికి మద్దతు ఇచ్చి భారీ మెజారిటీతో గెలిపించాలని గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్



మేకల సునీత రాము యాదవ్ కోరారు. శుక్రవా రం ఆమె, డివిజన్ పరిధి లోని ఇందిరా నెహ్రూనగర్ లోని మజీతీయ అబు బక్కర్, అదే విధంగా మిర్జాలగూడలోని ఋతువు సాహి మజీద్ ల వద్ద ప్రచారం నిర్వహిం చారు. ముస్లింలను కలిసి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ ముస్లింల సంక్షేమానికి ఎంతో కృషి చేశారని ఆయా సంక్షేమ పథకాలను వివరించారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ ను బలపరచి 'కారు' గుర్తు కు ఓటు వేసి రాగిడి లక్ష్మా రెడ్డిని గెలిపించాలని కార్పొరేటర్ కోరారు

## లోక్‌సభ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

మొదటిపేజీ తరువాయి..

ఓటు హక్కు వినియోగించుకున్నారన్నారు. సాయంత్రంతో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ముగుస్తుందని చెప్పారు. హోమ్ ఓటింగ్ కూడా చాలా పక్కాగా జరిగిందన్నారు. పోలింగ్ సిబ్బందికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. పోలింగ్ సిబ్బందిని డీఆర్సీ సెంటర్లకు తీసుకువచ్చేందుకు ప్రత్యేక బస్‌లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. పోలింగ్ స్టేషన్లో వద్ద ఉన్న క్యూ తెలుసుకోవడానికి పోల్ క్యూ ఆప్ చూసుకోవచ్చున్నారు. గూగుల్ మ్యాప్ ద్వారా పోలింగ్ స్టేషన్ దారి కనుక్కోవచ్చని చెప్పారు. వృద్ధులకు, వికలాంగులకు పికప్ అండ్ డ్రాప్ అవకాశం కలిపిస్తున్నామని.. ఇప్పటి వరకు 330 మంది దరఖాస్తు చేసుకున్నారన్నారు. ఇంకా కావలసిన వాళ్లు సాక్ష్యం యాప్‌లో రిజిస్టర్ చేసుకోవచ్చున్నారు. రూ.42 కోట్ల విలువైన వస్తువులు, లిక్కర్, డబ్బులు సీజర్ చేశామన్నారు. 3896 పోలింగ్ బూతుల్లో వెబ్ కాస్టింగ్ ఉంటుందన్నారు. పోలింగ్ బూతు బయట సైడ్ కూడా సీసీ కెమెరాలు ఉంటాయన్నారు. మైక్రో అబ్జర్వర్ల కేటాయింపు రేపు జరుగుతుందని ఎన్నికల అధికారి తెలిపారు. సి విజిల్' ద్వారా వచ్చిన ఫిర్యాదులను వేగంగా పరిష్కారం చేస్తున్నామన్నారు. 72 గంటల్లో మరింత పటిష్టంగా విజిలెన్స్ టీంలు పని చేస్తాయన్నారు. పౌరులు 50 వేల కంటే ఎక్కువగా నగదును క్యారీ చేయడానికి వీలులేదని స్పష్టం చేశారు. అవసరం ఉంటే సరైన పత్రాలు చూపించాల్సి ఉంటుందన్నారు. పొలిటికల్ పార్టీలో ఉన్నవారు రేపటితో పేపర్లో వివరాలు ప్రచురించాలన్నారు. ఎండాకాలం నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల వద్ద అవసరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఫస్ట్ ఎయిడ్ కిట్ ప్రతి పోలింగ్ స్టేషన్లో ఉంటుందన్నారు. ప్రచారం రేపు సాయంత్రం 6 గంటలకు ముగుస్తుందని... తర్వాత సైలెన్స్ పీరియడ్ ప్రారంభమవుతుందని తెలిపారు. నియోజకవర్గానికి చెందినవారు కాకుండా ఎవరూ అక్కడ ఉండకుండా చూసుకోవాలన్నారు. ప్రకటనలు ఎన్నికల అధికారులతో అనుమతులు తీసుకున్న తర్వాత మాత్రమే ప్రచురించాలని ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ స్పష్టం చేశారు. తెలంగాణలో ఈ నెల 13న లోక్‌సభ ఎన్నికల పోలింగ్ జరగనున్న నేపథ్యంలో హైదరాబాద్‌లో పోలీసులు ఆంక్షలు విధించారు. రోడ్లపై జనం ఎక్కువ మంది గుమిగూడటంపై ఆంక్షలు విధిస్తూ మూడు కమిషనరేట్లకు సంబంధించిన పోలీస్ కమిషనర్‌లు ఉత్తర్వులు జారీచేశారు. ఈ నెల 11న సాయంత్రం 6 గంటల నుంచి 14న ఉదయం 6 గంటల వరకు ఆంక్షలు అమల్లో ఉంటాయని అధికారులు స్పష్టంచేశారు. పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రాలకు 200 మీటర్ల పరిధిలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని



పోలీసులు ప్రకటించారు. పోలింగ్ కేంద్రం పరిధిలో ఐదుగురు అంతకుమించి గుమిగూడవద్దని పోలీసులు స్పష్టం చేశారు. శనివారం సాయంత్రం నుంచి సోమవారం సాయంత్రం వరకు అన్ని రకాల ప్రచార కార్యక్రమాలపై నిషేధం అమల్లో ఉంటుందని తెలియజేశారు. ఏ లైసెన్సు కింద అనుమతి ఉన్నప్పటికీ మద్యం విక్రయాలపై ఆంక్షలు ఉంటాయని స్పష్టంచేశారు. 13వ తేదీన పోలింగ్ కేంద్రానికి వచ్చిన ఓటర్లు రెండు క్యూలైన్లలో నిలబడాలని.. మహిళలకు, పురుషులకు వేర్వేరుగా క్యూలైన్‌లు ఉంటాయని పోలీసులు తెలిపారు. రెండు కంటే ఎక్కువ లైన్లలో ఉండటాన్ని ఎట్టి పరిస్థితుల్లో అనుమతించబోమని చెప్పారు. ఈ ఆదేశాలను ఉల్లంఘిస్తే చట్టప్రకారం చర్యలు ఉంటాయని పోలీస్ కమిషనర్‌లు హెచ్చరించారు. ఆంక్షల సమయంలో మైకులు, స్పీకర్ల ద్వారా పాటలు పెట్టడం, ప్రజలను ఉద్దేశించి ప్రసంగాలు చేయడం నిషిద్ధమని అన్నారు. బహిరంగ ప్రదేశాల్లో షామియానాలు, పందిళ్లు వంటి తాత్కాలిక నిర్మాణాలు చేపట్టడానికి అనుమతి లేదన్నారు. వ్యక్తులు, వర్గాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే ప్లకార్డులు, చిత్రాలు, గుర్తులు ప్రదర్శించడం నిషేధమని తెలిపారు. పోలింగ్ కేంద్రాలకు కిలోమీటర్ దూరంలో కర్రలతో కూడిన జెండాలు, తుపాకులు, మారణాయుధాలతో సంచరించడం నిషేధమని పేర్కొన్నారు. ఆత్మరక్షణ పేరుతో కర్రలు, తుపాకులు, మారణాయుధాలు వినియోగించరాదని తెలిపారు. ద్యం దుకాణాలు, కల్లు దుకాణాలు, బార్లు, మద్యం విక్రయించే అన్ని సంస్థలను మూసేయాలని, రాష్ట్రంలో ఎన్నికల ప్రచారం ముగిసినప్పటి నుంచి పోలింగ్? పూర్తయ్యే వరకు మద్యం అమ్మకాలకు అనుమతి లేదని రాష్ట్ర ఎన్నికల ముఖ్య అధికారి (సీఈవో) వికాస్? రాజ్? ఆదేశాలు జారీచేశారు. అదేవిధంగా ఓట్ల లెక్కింపు రోజున మద్యం దుకాణాలు తెరవరాదని స్పష్టంచేశారు. ఈ నెల 11న సాయంత్రం 5 గంటల నుంచి 13న సాయంత్రం 6 వరకు మద్యం దుకాణాలు మూసివేయాలని సీఈవో ఉత్తర్వులు జారీ చేశారు. అదేవిధంగా జూన్ 4న ఓట్ల లెక్కింపు సందర్భంగా కూడా సాయంత్రం 5 గంటల వరకు మద్యం దుకాణాలను మూసేయాలని ఎన్నికల అధికారి ఆదేశించారు. ఒకవేళ ఎక్కడైనా రీపోలింగ్ ఉంటే అక్కడ సాయంత్రం 6 గంటల వరకు మద్యం దుకాణాలను మూసేయాలన్నారు. మద్యం డ్రై డేను కచ్చితంగా అమలు చేయాలని ఎక్సైజ్ శాఖకు సీఈవో స్పష్టం చేశారు.

## అన్ని వర్గాలను మోసంచేసిన కాంగ్రెస్

మొదటిపేజీ తరువాయి..

ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బీఆర్ఎస్ హయాంలో విద్యుత్ నిరంతరం ఉండేదని, ఇప్పుడు నిత్యం సరఫరా నిలిచిపోతున్నదన్నారు. రైతులు, నిరుద్యోగులను ఈ ప్రభుత్వం మోసం చేసిందని విమర్శించారు. కల్యాణ లక్ష్మి చెక్కు బౌన్స్ అయింది.. తులం బంగారం తుస్సుమన్నదని చెప్పారు. పెండ్లి చేసుకున్న వాళ్లకు తులం బంగారం ఇస్తామన్న హామీ అమలు కాలేదన్నారు. పైగా కాంగ్రెస్ వచ్చాక బంగారం ధరలు కొండెక్కాయని, కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ నిలిచిపోయిందని చెప్పారు. కేసీఆర్ కిట్లు ఇవ్వడం లేదని విమర్శించారు. ప్రియాంక గాంధీ గతంలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి హుస్నాబాద్‌కు వచ్చినప్పుడు తాము గెలిస్తే ఇక్కడ మెడికల్ కాలేజీ ఇస్తామని చెప్పారని గుర్తించారు. ఆ హామీ ఏమైందని ప్రశ్నించారు. మహిళల ఖాతాల్లో రూ.2500 జమ చేశామని రాహుల్ గాంధీ చెప్పారని, ఆయన అబద్ధాల గాంధీగా మారారని చెప్పారు. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ, రూ.15 వేల రైతుబంధు, ధాన్యానికి రూ.500 బోనస్ రాలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. గురువారం హైదరాబాద్ సరూర్‌నగర్‌లో నిర్వహించిన రాహుల్ గాంధీ మీటింగ్ తుస్ మన్నది. 30 వేల కుర్చీలు వేసి కూలర్లు పెడితే పట్టుమని 3 వేల మంది కూడా రాలేదని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి రోడ్డు మీదకి పోయి లోపలకు రండని బ్రతిమిలాడిన ఎవరూ వస్తలేరని చెప్పారు.

## కేసీఆర్ మెడలు వంచింది నేనే.. ప్రభుత్వాన్ని గద్దె దించింది నేనే..

మొదటిపేజీ తరువాయి..

అయితే.. కేసీఆర్ మతం గురించి మాట్లాడితే సెక్యులర్%8%%% మేం మాట్లాడితే మతతత్వమా? అని ప్రశ్నించారు. అంతేకాకుండా.. కేసీఆర్ నిన్న కరీంనగర్‌కు వచ్చి 80 శాతం ఉన్న హిందువుల గురించి మాట్లాడకుండా, 20 శాతం ఉన్న ముస్లింలను ఒక్కటి కావాలని పిలుపునిచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ మాట్లాడుతూ.. హిందుగాళ్లు%8%%% బొందుగాళ్లు అన్న ఆయనకు కరీంనగర్ ప్రజలు బుద్ధి చెప్పారన్నారు.ఇక ఇప్పుడు మరోసారి బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. కాగా.. కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు ఆయన పెట్టిన పోలీస్ వలయాన్ని ఛేధించుకొని హైదరాబాద్ భాగ్యలక్ష్మి ఆలయం వద్దకు వెళ్లి జైశ్రీరామ్ అని గర్జించిన వ్యక్తిని తానే అన్నారు. సూటిగా చెబుతున్నానని, హిందువుల కోసం పని చేస్తానని, కరీంనగర్ అభివృద్ధి కోసం పని చేస్తానని, మోడీ బాటలో పయనిస్తానని తెలిపారు. దీంతో.. కరీంనగర్‌కు వచ్చిన కేసీఆర్ ఓ వర్గం ఓట్లను ఏకం కావాలని చెబుతున్నారని%8%%% ఇక్కడ బీఆర్ఎస్ అభ్యర్థి ఓడిపోతే ఆ మతం పుచ్చుకొని రాజకీయాల నుంచి తప్పుకుంటావా? అని సవాల్ చేశారు. కేసీఆర్ హిందూ ధర్మాన్ని హేళన చేసేలా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిని అందరూ గుర్తించాలన్నారు. ఇక హిందువులంతా ఒక్కటైతే ఎలాంటి గుణపాఠం ఉంటుందో నిరూపించుదామన్నారు. బండి సంజయ్ మాట్లాడుతూ.. బండి సంజయ్ హిందువుల గురించి, హిందూ సమాజం గురించి మాట్లాడుతున్నారని, మీ కోసం కొట్లాడే వ్యక్తిని తాను మాత్రమే అని బీఆర్ఎస్ కార్యకర్తలారా.. అన్నారు. కేసీఆర్ కరీంనగర్‌కు వచ్చి తమాషాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే.. నిన్న కేటీఆర్ భైంసాకు వెళితే హనుమాన్ భక్తులు నిలదీశారని గుర్తు చేశారు. ముస్లింలు కూడా బీఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా ఉన్నారన్నారు. కాగా.. మేం ధర్మం కోసం, అభివృద్ధి కోసం రాజకీయం చేస్తామన్నారు.

## రూ. 150తో హైదరాబాద్‌కు వచ్చా..

మొదటిపేజీ తరువాయి..

ఏకాగ్రతతో పని చేస్తా.. ఎట్టి పరిస్థితుల్లో కూడా 'ఏ.. అయితే అయ్యింది లేకపోతే లేదు' అన్నట్టుగా ఎప్పుడూ కూడా ఆలోచించను.. నేను ఏది చేసినా ఎక్కువ ఫోకస్ పెట్టి పని చేస్తా.. అందుకే తక్కువ కాలంలో నాకు ఎక్కువ అవకాశాలు వచ్చాయి" అని ఆయన అన్నారు. ఈ రాష్ట్రానికి వంద సంవత్సరాలకు అవసరమయ్యే అభివృద్ధి ప్రణాళికను ఆల్రెడీ డిజైన్ చేశాను.. ఆ దిశగా ముందుకెళ్తూ అభివృద్ధి చేసి చూపిస్తానని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుత పార్లమెంటు ఎన్నికల్లో కూడా అత్యధిక సీట్లు సాధించేందుకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామన్నారు. సాధారణ వ్యక్తి నుంచి ముఖ్యమంత్రి స్థాయికి తాను ఎదిగిన విధానం, అదేవిధంగా ఒక ముఖ్యమంత్రిగా తెలంగాణ రాష్ట్రాన్ని ఏ విధంగా అభివృద్ధి చేయాలనేదానిపై తనకు ఉన్న ప్రత్యేక శ్రద్ధ, ప్రణాళికలను, ఆ దిశగా వేస్తున్న అడుగుల విషయమై ఆ ఇంటర్వ్యూలో సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.



# హస్తం పేదల నేస్తం

**జగదేవపూర్, మే 10( ప్రజాజ్యోతి):**
హస్తం పేదల నేస్తం అని మెదక్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని మాజీ సర్పంచ్ భానుప్రకాష్ రావు, ఎంపీటీసీ మంజుల మహేందర్ రెడ్డి అన్నారు. జగదేవపూర్ మండలం తిగుల్ గ్రామంలో శుక్రవారం ఉదయం కాంగ్రెస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి కట్టుబడి పని చేస్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికలలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేసి అందరికీ సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి అందించడం జరిగిందన్నారు. మహిళలకు ఉచిత ఆర్టిసి ప్రయాణం, ప్రతి ఇంటికి జీరో విద్యుత్ బిల్లు, 500 కే గ్యాస్ సిలిండర్ లాంటి తదితర పథకాలను అమలు చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వాలు పేద ప్రజలను పట్టించుకోలేదని సంక్షేమ పథకాలు వారి గడప తట్టలేదని వివరించారు. కాంగ్రెస్ అంటే సబ్బండ



వర్గాలకు సంక్షేమ పథకాలు అందించే పార్టీ అని స్పష్టం చేశారు. లోకసభ ఎన్నికల్లో రాష్ట్రంలో 14 స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకోవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఇందిరమ్మ పోటీ చేసి ప్రధాని అయిన గడ్డ మెదక్ నుంచి నేడు కాంగ్రెస్ నుంచి నీలం మధు ముదిరాజ్ నిలబడ్డారని ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీకి ఓటేసి నీలం మధును గెలిపించే బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఇందిరమ్మ స్థానాన్ని కాంగ్రెస్ కైవసం చేసుకోవడం ఖాయమన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని జిమ్మిక్కులు చేసిన మెదక్ జిల్లా గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమన్నారు. ముఖ్యంగా సీఎం రేవంత్ రెడ్డి అమలు చేసిన ఆరు గ్యారెంటీ పథకాలపై ఓటర్లకు వివరిస్తున్నారు. ఏ ఇంటికెళ్లిన ఓటర్ల నుంచి మంచి స్పందన లభిస్తుంది. ఎన్నికల సమయం దగ్గర పడ్డ కొద్దీ ఎన్నికల ప్రచారపర్వం గ్రామంలో జోరుగా కొనసాగుతుంది. కాంగ్రెస్ కార్యకర్తలు కలిసికట్టుగా గ్రామంలో కలియ తిరుగుతూ కాంగ్రెస్ అభ్యర్థి ఎంపీ అభ్యర్థి నీలం మధుకు ఓటేయాలని అభ్యర్థిస్తున్నారు. కార్యకర్తల ప్రచారానికి ప్రజల నుండి అనూహ్య స్పందన వస్తుందని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల ప్రవీణ్, వెంకట్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, మల్లారెడ్డి, నితీష్ రెడ్డి, బిక్షపతి, రాజు, వెంకట్, వెంకట్ రెడ్డి, చంద్రం, కరుణకర్, నర్సింలు, కుద్దుస్ , కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ని ఓడించాలి

## మాలమహనాడు జాతీయ అధ్యక్షుడు డాక్టర్ పబ్బతి శ్రీ కృష్ణ

**సిద్దిపేట(మిరుదొడ్డి) ప్రజాజ్యోతి :**
బిజెపిని ఓడించి దేశాన్ని కాపాడుకొవాలని మాలమహనాడు జాతీయ అధ్యక్షుడు డాక్టర్ పబ్బతి శ్రీ కృష్ణ పిలపునిచ్చారు. శు



క్రవారం లింగుపల్లి లో డిబిఎఫ్ జాతీయ నేత శంకర్ ను పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 400 సీట్లు గెలిస్తే భారత రాజ్యాంగాన్ని మారుస్తామని బిజెపి నిసిగ్గుగా ప్రకటిస్తున్నందున బిజెపి ని ఓడించాలన్నారు. రాజ్యాంగాన్ని మార్చి తిరిగి బానిస వ్యవస్ధను అమలులోకి తెచ్చి అటవిక మనువాదాన్ని అమలుచెయనుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్దలను ప్రవేటికరణ చెసిందన్నారు. ప్రమోషన్లలలో రిజర్వేషన్ లను అమలు చెయడం లేదన్నారు. చెసిన అభివృద్ధి ని, చెయబొయె అభివృద్ధి గురించి చెప్పకుండా మత విద్వెషాలను రెచ్చగొడుతు దేవుడి పేరుతో ఒట్లను అడగడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి. శంకర్, నగెష అమర్ తదితరులు పాల్గొన్నారు.

# సామ్యవాద సాకారానికి పాటు పడిన సమాజ సంస్కర్త బసవేశ్వరుడు

## ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ భండారు ఉమామహేశ్వర రావు

## పాలకుర్తి లో ఘనంగా 891వ బసవ జయంతి వేడుకలు

**పాలకుర్తి, మే 10 (ప్రజాజ్యోతి)**
సామ్యవాద సాకారానికి పాటు పడిన సమాజ సంస్కర్త, ఆదర్శ సమాజ నిర్మాణానికి పునాదులు వేసిన పునీతుడు బసవేశ్వరుడని శ్రీ శైవ మహా పీఠం వరంగల్ శాఖ అధ్యక్షులు, ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ భండారు ఉమామహేశ్వర రావు అన్నారు. శుక్రవారం బసవేశ్వరుని 891 వ జయంతి వేడుకలు ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ



సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన పరిసరాలలోని సోమనాథ స్మృతి వనం లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బసవేశ్వరుని విగ్రహానికి ఆహుతులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన అనంతరం కళ్యాణ మంటపం లో ఏర్పాటు చేసిన కార్యక్రమం సోమనాథ కళా పీఠం అధ్యక్షులు రాపోలు సత్యనారాయణ అధ్యక్షతన జరుగగా ముఖ్య అతిథిగా ఉమా మహేశ్వర రావు పాల్గొని మాట్లాడారు. ప్రపంచంలో మొదటి సంసద సంస్థ (పార్లమెంట్) రూపకల్పన చేసింది బసవేశ్వరుడని అన్నారు. ఆచారాల పేరుతో పాతుకు పోతున్న మూఢాచారాలను ధిక్కరించిన హేతువాదని అన్నారు. అస్పృశ్యత వంటి దురాచారాలను తుననాడిన వీర శైవుడని శివ భక్తి అనే ఏక సూత్రంతో ప్రజలను ఏకం చేసిన విశ్వ గురువు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో శ్రీ శైవ మహా పీఠం వరంగల్ శాఖ కార్యదర్శి ముదిగొండ విశ్వనాథం, కోశాధికారి కస్తల రామలింగేశ్వర రావు, శివపురం వీరభద్రయ్య, పులిపాక రాజవీరు, సోమనాథ



కళాపీఠం కార్యదర్శి ఇమ్మడి దామోదర్, కోశాధికారి రాపాక విజయ్, నీలిమ, సభ్యులు బజ్జూరి వేణుగోపాల్, మెరుగు మధు సూదన్, గూడూరు లెనిన్, దేవస్థానం అర్చకులు దేవగిరి లక్ష్మన్న, దేవగిరి అనిల్, తెలంగాణ అర్చక ఉద్యోగ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ డి వి ఆర్ శర్మ, సిబ్బంది కొత్తపల్లి వెంకటయ్య, ఆంజనేయులు, వీరమనేని యాకాంత రావు, గజ్జి సంతోష్, పులి గణేశ్ పోతన సాహిత్య కళా వేదిక అధ్యక్షులు మాన్యపు భుజేందర్, వన్నాల ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు దేశానికి మలుపు

## సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే సిహెచ్ రాజారెడ్డి

**చేర్యాల ప్రజాజ్యోతి:** కాంగ్రెస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు ఈ దేశానికి మలుపు అని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే సిహెచ్ రాజారెడ్డి అన్నారు. శుక్రవారం చేర్యాల మండల కేంద్రంలోని సీపీఐ మండల సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రచార కార్యక్రమానికి సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే సీహెచ్ రాజారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. దేశంలో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల భూములను గుంజుకోవడానికి బిజెపి ప్రభుత్వం రైతు వ్యతిరేక చట్టాలు తీసుకురావడాన్ని నిరసిస్తూ లక్షలాదిమంది రైతులు ఢిల్లీ నగరం చుట్టుముడితే వెయ్యి మందికి పైగా చావుకు కారణమైన బిజెపికి ఎందుకు ఓటేయాలని రైతులు ప్రశ్నిస్తున్నారన్నారు. అలాగే కార్మికులకు ఉపయోగపడే 44 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు కోడులుగా చట్టం తేవాలనుకున్న బిజెపి ఐదు కోట్ల మంది కార్మికులు తీవ్రంగా వ్యతిరేకించినా పట్టించుకోని బిజెపిని అధికారం నుంచి తొలగించాలని కార్మికులు కంకణం గట్టుకున్నారని ఆయన అన్నారు. అందువల్ల కార్మికులు, కర్షకులు పేద ప్రజలు బిజెపిని ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ రాష్ట్రంలో ఇంతకాలం అధికారంలో ఉన్న టీఆర్ఎస్ ను బీఆర్ఎస్ గా మార్చినప్పుడే తెలంగాణ మీద అధికారం కోల్పోయిందని రాజారెడ్డి అన్నారు. తెలంగాణ పేరు చెప్పి అధికారంలోకి వచ్చి ఈ రాష్ట్రంలో ఏడు లక్షల కోట్ల అప్పుచేసిన బీఆర్ఎస్ పార్టీకి ఓట్లు అడిగే నైతిక హక్కు లేదన్నారు. రాష్ట్ర సంపదను దోచుకొని దాచుకున్న బీఆర్ఎస్ నాయకులను ఈ ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు. ఇలాంటి రాజకీయ వాతావరణంలో దేశ రక్షణ భద్రత కొరకు మైనార్టీల, పేద ప్రజల సంక్షేమం కొరకు ఇండియా కూటమిలో భాగస్వామి అయిన కాంగ్రెస్ పార్టీకి భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐగా సంపూర్ణ మద్దతిస్తూ తమ కార్యకర్తలు గెలిపించడం కోసం నిర్విరామంగా కృషి చేస్తున్నారని, ప్రజలంతా అర్థం చేసుకొని చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రాజారెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో



సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యులు అందె అశోక్, సీపీఐ డివిజన్ నాయకులు జంగిలి యాదగిరి, పొన్నబోయిన మమత, నంగి కనకయ్య, గుజ్జుక రమేష్, సిరిగిరి రాజు, రాసూరి శ్రీనివాస్, బైకని యాదయ్య, మనేపల్లి కిష్టయ్య, కొండ నాగరాజు, సురేందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆరు నూరైనా రఘున్న గెలుపు ఖాయం

**జగదేవపూర్, మే 10 (ప్రజాజ్యోతి):**
దేశానికి మోదీ నాయకత్వమే శ్రీరామరక్ష, మెదక్ లో బిజెపి ఎంపి అభ్యర్థి రఘునందన్ రావు గెలుపు ఖాయమని బిజెపి యువ నేత, మాజీ ఎంపిటీసి భాస్కర్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ దేశానికి మోదీ నాయకత్వం ఉంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందని చెప్పారు. ప్రధాని మోదీ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి పెద్ద పీట వేశారని వివరించారు. మెదక్ ఎంపీగా బిజెపి అభ్యర్థి రఘునందన్ రావు భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఏ గ్రామంలో ప్రచారం చేసిన బిజెపికి ప్రజలు మద్దతు తెలుపుతున్నారని బిజెపి గెలుపు నల్లేరు మీద నడికేనని పేర్కొన్నారు. యువత మొత్తం బిజెపి వైపు ఉన్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక ఎంపీ స్థానాలను బిజెపి కైవసం చేసుకోవడం ఖాయమన్నారు.
ఆరు గ్యారంటీల అబద్ధాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని చేసిందన్నారు. ఆరు గ్యారంటీలో రెండు మూడు పథకాలనే అమలు చేశారని మిగతా పథకాలను విస్మరించారని ఆరోపించారు. రైతుల రుణమాఫీ రెండు లక్షల వరకు చేస్తామని అధికారంలోకి వచ్చి ఐదు నెలలు దాటిన నేటికి చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే వడ్లకు బోనస్ అందిస్తామని చెప్పినప్పటికీ నేటికీ బోనస్ ఇవ్వడంలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న ప్రజా సంక్షేమాన్ని మర్చిపోయిందని విమర్శించారు. కాంగ్రెస్ నాయకులు అయితే తిట్లు లేదంటే ఒట్లు చేస్తున్నారని ఆరోపించారు. లేనిపోని అబద్ధాలతో ప్రజలను మోసం చేస్తున్నారని మోసపోతే గోసపడతామని వివరించారు. కాంగ్రెస్ నేత అద్దంకి దయాకర్ మతతత్వ విద్వేషాలను రెచ్చగొడుతున్నారని అలాంటి వ్యక్తికి ప్రజలే తగిన బుద్ధి చెప్తారని చెప్పారు. తొమ్మిది ఏళ్లు పరిపాలించిన ప్రజలకు ఎలాంటి సంక్షేమ పథకాలు అందలేదని వాపోయారు. అభివృద్ధి పేరిట అవినీతికి పాల్పడిందని ఆరోపించారు. బిఆర్ఎస్ లోకసభ ఎన్నికల తర్వాత కనుమరుగు కావడం ఖాయమని చెప్పారు.



## కాంగ్రెస్ పార్టీ దొంగ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసింది

### మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ జడ్పీటిసి ఉప్పల వెంకటేష్

### భవిష్యత్ తరాలను దృష్టిలో పెట్టుకొని కారు గుర్తుకు ఓటు వేయాలి

### ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్

**కల్వకుర్తి,మే 10(ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ పార్టీ దొంగ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందని మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ అన్నారు శుక్రవారం కల్వకుర్తి మండల పరిధిలోని మార్చాల గ్రామంలో కార్నర్ మీటింగులో పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను ఎంపీ ఎన్నికల్లో భారీ మెజార్టీతో





గెలిపించికెసిఆర్ కు కానుకగా ఇవ్వాలని ప్రజలను కోరారు. తెలిసి తెలియక మోసపోయం మరోసారి ఆ తప్పు చేయొద్దు భవిష్యత్ తరాలను ద్రుష్టిలో పెట్టుకొని కారు గుర్తుకు ఓటు వేయాలి.. కేసీఆర్ పథకాలు అందని ఇల్లు లేదు కేసీఆర్ పోంగనే కరెంట్ కష్టాలు మొదలు, కనీసం ఇంటి ఇంటికి తాగునీరు ఇవ్వడం చేతకానిది కాంగ్రెస్ ప్రభుత్వం కాంగ్రెస్ నాయకులు గ్రామాలకు వస్తే 6 గ్యారెంటీల పై నిలదీయండి కష్టం వచ్చినా నష్టం వచ్చినా ఆదుకునే నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడుదేశం పుల్లారెడ్డి, రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు తలసాని కృష్ణారెడ్డి, మాజీ ఉప సర్పంచ్ వెంకట్ రెడ్డి కడల సంతోష్ మల్లేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బాలయ్య, మాజీ సర్పంచ్ కృష్ణయ్య, గొరిగే పాపయ్య, లింగం,తిరుపతయ్య,కిషోర్,కృష్ణ,గ్రామస్తులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 6 గ్యారంటీలను తప్పక అమలు చేస్తాం..

## సురేష్ కుమార్ షెట్కార్ భారీ మెజార్టీతో గెలిపించాలి....

## నారాయణఖేడ్ నియోజకవర్గం ఎమ్మెల్యే సంజీవరెడ్డి..

పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి

మే 13 న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ కుమార్ షెట్కార్ ను అత్యధిక మెజార్టీ ఇచ్చి ఆశీర్వదించాలని నారాయ-



ణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పటోళ్ల సంజీవరెడ్డి అన్నారు.. ఎన్నికల ప్రచారం లో భాగంగా పెద్ద శంకరంపేట కేంద్రం లో వివిధ కుల సంఘాలను కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.. పేటలోని నీలి కుల సంఘం పద్మశాలి సంఘం ఆర్యవైశ్య సంఘం పలు సంఘాలతో నిర్వహించ న సమావేశం లో మాట్లాడుతూ ఎంపీ గా సురేష్ కుమార్ షెట్కార్ ను గెలిపిస్తే మన ప్రాంత అభివృద్ధికి ఎక్కువ నిధులు తీసుక వచ్చి అభివృద్ధి చేసుకోవచ్చని అసెంబ్లీ ఎన్నికల లో నన్ను ఆశీర్వదించి నట్లు మే 13 న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో సురేష్ కుమార్ షెట్కార్ అత్యధిక మెజార్టీ అందించాలని అన్నారు.. 6 గ్యాలరీలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు గ్యాస్ 500 .. 200 యూనిట్ల ఉచిత కరెంటు. ఆగస్టు 15 తరువాత రెండు లక్షల రైతు రుణమాఫీ నిర్వహిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని కచ్చితంగా దీనిని



అమలు పరుస్తామని ఆయన అన్నారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాయిని మధుసూదన్,మాజీ జడ్పీటీసీ సురేందర్ రెడ్డి,మాజీ ఎంపీపీ విగ్ర%శీ% శ్రీనివాస్ గౌడ్,అర్ ఎన్ సంతోష్ కుమార్,రాజేందర్ గౌడ్, వేణు గోపాల్ గౌడ్, దానం పల్లి నారా గౌడ్,రాజేందర్ గౌడ్ ఆలుగుల సత్యనారాయణ,గంగారెడ్డి భాను గౌడ్ సుభాష్ గౌడ్ నీలి కుల సంఘం అధ్యక్షుడు దొడ్ల దశ్వంత్. నందిగారి రమేష్ . రమేష్ సెట్. ఆయా కుల సంఘాల నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# భరత్ ప్రసాద్ గెలుపు ఖరారయ్యింది

## భారీమెజార్టీ కోసమే మా ప్రయత్నం

## విజయ సంకల్ప సభ ఏర్పాట్లను పరిశీలించిన కేంద్రమంత్రి.డా. యల్ మురుగన్

**వనపర్తి జిల్లా ప్రతినిధి, మే 10(ప్రజా జ్యోతి):** నాగర్ కర్నూల్ బీజేపీ ఎంపీ అభ్యర్థి పోతుగంటిభరత్ ప్రసాద్ గెలుపు ఖరారయ్యిందని..భారీమెజార్టీ కోసమే మా ప్రయత్నమని కేంద్రమంత్రి.డా. యల్ మురుగన్ అన్నారు. అభ్యర్థి భరత్ ప్రసాద్ కు మద్దతుగా కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా ముఖ్యఅతిథిగా నిర్వహించబోయే విజయ సంకల్ప సభ ఏర్పాట్లను శుక్రవారం ఆయన పరిశీలించారు. అనంతరం లక్ష్మి కృష్ణ గార్డెన్స్ లో నిర్వహించిన మండల అధ్యక్షులు సమావేశంలో కేంద్రమంత్రి డా.ఎల్.మురుగన్ మాట్లాడుతూ బిజెపి జాతీయ పార్టీ లక్ష్యం అప్ కీ బార్ చార్ సవ్ పార్ సీట్లలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ స్థానం ఉండనున్నదని, బిజెపి గెలుపు ఎప్పుడో ఖరారు అయిపోయిందని..మెజార్టీ దిశగా రేపు విజయ సంకల్ప సభ నిర్వహిస్తున్నామని ధీమా వ్యక్తం చేశారు. కేంద్రంలో 400కు పైగా రాష్ట్రంలో మెజార్టీ స్థానాలు బిజెపి గెలవబోతుందని గ్రహించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిజెపి అధికారంలోకి వస్తే రాజ్యాంగం ప్రమాదంలో పడిపోతుందని ఎస్సీ ఎస్టీ బీసీల రిజర్వేషన్లు రద్దు చేస్తారని తప్పుడు ఆరోపణలు మార్ఫింగ్ వీడియోలతో అడ్డంగా దొరికిపోయరని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల గౌరవాన్ని మూసి పాలు చేశాడని నాగర్ కర్నూల్ పార్లమెంట్ లో భరత్ ప్రసాద్ గెలుపుతో వనపర్తి ప్రజల చిరకాల వాంఛ రైల్వే లైన్,మామిడి ప్రాసెసింగ్ యూనిట్లతో మామిడి రైతులకు అధిక ఆదాయం ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లతో యువతకు ఉపాధి అవకాశాలు దొరకనున్నాయని అన్నారు. రేపు జరగబోయే బిజెపి అగ్ర నేత కేంద్ర హెూం సహకార శాఖ అమిత్ షా విజయ సంకల్ప సభకు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు డి నారాయణ, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సభ్య రెడ్డి వెంకట్ రెడ్డి, అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, జక్కా రఘునందన్ రెడ్డి, పార్లమెంట్ ప్రభారీ ఎడ్ల అశోక్ రెడ్డి, అసెంబ్లీ ప్రబారి కండి హరి ప్రసాద్, అక్కల రామన్ గౌడ్,జ్యోతి రమణ,



వెంకటేశ్వర్ రెడ్డి,సీతారాములు,కుమారస్వామి, బాశెట్టి శీను, చిత్తారి ప్రభాకర్, పెద్దిరాజు, బోయల రాము, శివారెడ్డి, మనీ వర్ధన్ సాగర్,అశ్విని రాధా,సుమిత్రమ్మ,రాఘవేందర్ గౌడ్, రవి నాయక్, బచ్చు రాము, వెంకటేష్, నారాయణ,నవీన్ రెడ్డి,తిరుపతి రెడ్డి,తిరుపతయ్య,అజయ్, వెంకటస్వామి, ఆంజనేయులు, ఖలీల్, ఓం ప్రకాష్ చారి తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ పాలనలోనే బీసీలకు ఎక్కువ అన్యాయం

## కుల గణనపై హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని గెలిపిద్దాం: ౖకాంగ్రెస్ పార్టీ నేత రాచాల యుగంధర్ గౌడ్

వనపర్తి జిల్లా ప్రతినిధి, మే 10(ప్రజా జ్యోతి): దేశవ్యాప్తంగా బీసీల ఆకాంక్షలు నెరవేరాలంటే కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడమే ఏకైక పరిష్కారమని కాంగ్రెస్ పార్టీ నేత రాచాల యుగంధర్ గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సంధర్భంగా రాచాల మాట్లాడుతూ పదేండ్ల బీజేపీ పాలనలో బీసీలకు తీరని అన్యాయం జరిగిందని,ప్రధానిగా ఓబీసీకి చెందిన మోడీ ఉన్నప్పటికీ బీసీలకు న్యాయం జరగలేదన్నారు. తెలంగాణలో కాంగ్రెస్‌కు, దేశవ్యాప్తంగా 'ఇండియా' కూటమికి బీసీలంతా స్వచ్ఛందంగా మద్దతు ఇస్తున్నారన్నారు. దేశంలో మొదటిసారి ఓబీసీ ప్రధానిగా మోడీ గుర్తింపు పొందారని,కానీ ఓబీసీ డిమాండ్లలో ఒక్కటి కూడా పరిష్కారం కాలేదని,బీజేపీ పాలనలోనే బీసీలకు ఎక్కువ అన్యాయం జరిగిందన్నారు. చట్ట సభల్లో బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు, కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ, బీసీ కులగణన, మహిళా బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోటా కల్పించకుండా అన్యాయం చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ నేతృత్వంలోని 'ఇండియా' కూటమి కేంద్రంలో అధికారంలోకి వస్తే సామాజిక ఆర్థిక సమగ్ర కులగణన అంశంపైనే మొట్టమొదటి సంతకం చేసి బీసీ రిజర్వేషన్లను పెంచుతామని,కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ, మహిళా బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోటా,సామాజిక రిజర్వేషన్ల పరిమితి ఎత్తివేత తదితర డిమాండ్లను మేనిఫెస్టోలో చేర్చడంతో పాటు వాటిని అమలు చేస్తామని వాగ్దానం ఇచ్చినందున బీసీలందరూ కాంగ్రెస్‌కు అండగా నిలబడాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ నేతృత్వంలోనే బీసీల



ఆకాంక్షలు నెరవేరుతాయని,అందుకోసం ఆ కూటమిని అధికారంలోకి తేవడానికి బీసీ శ్రేణులంతా శక్తి వంచన లేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు. బీసీలు వారి లక్ష్యసాధన కోసం ప్రయాణం కొనసాగించాలని,అందుకు కొన్ని రాజకీయ నిర్ణయాలూ తీసుకోవాలన్నారు. బీసీ కులగణన చేసి రిజర్వేషన్లు పెంచుతామన్న పార్టీకి అండగా నిలబడాల్సిన సామాజిక బాధ్యత బీసీలపై ఉందన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సమగ్ర కులగణన కోసం రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేసి కులగణన చేపట్టడానికి జీవో తీసుకొచ్చిన కాంగ్రెస్ పార్టీకి బీసీలు ఈ ఎన్నికలలో అండగా నిలబడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఈనెల 13వ తేదీన జరిగే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టి నాగర్ కర్నూలు ఎంపీ అభ్యర్థి డా: మల్లు రవి గారి చేతి గుర్తుపై ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టి నాయకులు సంపత్ కుమార్, మనిగిల్ల శివ, అమ్మపల్లి బాలు, మహేష్ యాదవ్,మ్యాదరి రాజు, శివ తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల గడ్డ కాంగ్రెస్ అడ్డ

**అభివృద్ధికి కేరాఫ్ కాంగ్రెస్**

**పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ విజయ బావుటా కాయం**

**జిల్లా కో ఆప్షన్ అధ్యక్షులు అక్బర్ బాబా**

**యాలాల్ మే 10 ప్రజా జ్యోతి**

అభివృద్ధికి నిదర్శనమైన కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మండల వ్యాప్తంగా అభివృద్ధి పరవళ్ళు తొక్కుతుందని వికారాబాద్ జిల్లా కో ఆప్షన్ అధ్యక్షులు అక్బర్ బాబా అన్నారు. చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డికి భారీ మెజార్టీ అందించడమే



లక్ష్యంగా శుక్రవారం యాలాల మండల కేంద్రంలోని ముస్లిం మైనార్టీ సోదరులకు, ప్రజలకు పెద్ద ఎత్తున పార్టీ ప్రచారం నిర్వహించి వారిని చైతన్యపరిచి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జరుగుతున్న అభివృద్ధిని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొందరిది కాదని అందరిదని ఈ సందర్భంగా వారు అన్నారు. చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా పార్టీ ప్రచారాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ప్రజల్ని చైతన్య పరుచడంతో పాటు మాడల్ ఈవిఎం లను గ్రామస్తులకు పరిచయం చేయడం జరిగిందన్నారు. చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ విజయభావుట ఎగురవేయడం ఖాయమన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఏ విధంగా విజయం సాధించిందో అదే తరహాలో పార్లమెంట్ ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ విజయ పంథాను కొనసాగిస్తుందన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి విజయానికి ప్రతి ఒక్కరు సహకరించి తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా కోరుతున్నామన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడంలో ముందుంటుందన్నారు. ఆరోగ్యారెంటీల అమలుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నాలుగింటిని ప్రజల చెంతకు తీసుకురావడం జరిగిందన్నారు. ఎలక్షన్ కోడ్ ముగిసిన వెంటనే మరో రెండింటిని కూడా ప్రజల వద్దకు తీసుకువెళ్తామన్నారు. యాలాల మండల వ్యాప్తంగా సొంతింటి కల నెరవేర్చుకోవాలని ఎదురుచూస్తున్న నిరుపేదలకు త్వరలోనే నిధులు అందిస్తామన్నారు.

## బిజెపికో హటావో..దేశ్ కో బచావో

**బిజెపి, బిఆర్ఎస్ లను ఓడించాలి..**

**కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి గెలిపించాలని సిపిఎం ప్రచారం**

**దోమ మే 10 (ప్రజా జ్యోతి) :** సిపిఎం ఆధ్వర్యంలో బ్రాహ్మణ్ పల్లి,దిర్సంపల్లి గ్రామంలో ఇండియా కూటమి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి ని గెలిపించాలని ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటయ్య మాట్లాడుతూ..బిజెపి అధికారంలోకి వచ్చిన పది సంవత్సరాలలో ప్రజలకు,రైతులకు,కార్మికులకు ఒరగబెట్టిందేమీ లేదన్నారు. జై జవాన్ జై కిసాన్ అంటూనే రైతులను,సైనికులను బిజెపి పొట్టన పెట్టుకున్నది. కార్మికుల హక్కులు



కాలరాశారు. పేద,మధ్యతరగతి ప్రజలపై విపరీతంగా భారాలు మోపారు. దళిత, గిరిజన,మైనార్టీలపై దాడులు చేశారు. మహిళలపై లైంగిక దాడి చేసే వారికి మద్దతుగా నిలిచారు. ప్రశ్నించే వారిని ప్రజాస్వామ్య హక్కులు కావాలన్నా వారి మీద దేశద్రోహి ముద్రవేసి జైల్లో నిర్బంధించారు. టీవీ ఛానల్ ను కబ్జా చేసి ప్రజలకు నిజాలు తెలియకుండా జాగ్రత్త పడ్డారు. దేశాన్ని బీజేపీ ప్రభుత్వం అదాని,అంబానీ పేరడుగా మార్చేసింది. అందుకని వారి బిజెపి బంధికాన నుండి మన దేశాన్ని దేశ ప్రజలను కాపాడాలంటే బిజెపి ని ఓడించాలన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్,బిజెపి ని ఓడించి కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డి ని గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎచ్ సత్యయ్య,మహిపాల్ రెడ్డి, సీఎచ్ సత్యయ్య, రఘురామ్,శేఖర్,ప్రభు,మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తిలో నేడు అమిత్ షా బహిరంగ విజయ సంకల్ప సభ

## పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో సభా ప్రాంగణం
## సభ స్తలి వద్ద భారీగా బందోబస్త్

**వనపర్తి జిల్లా ప్రతినిధి, మే 10(ప్రజా జ్యోతి):**
పార్లమెంట్ ఎన్నికలపై కమలం పార్టీ సీరియస్ ఫోకస్ పెట్టింది. తెలంగాణలో బీజేపీ అగ్రనేతలు వరసగా పర్యటిస్తున్నారు. ఈ క్రమంలో శనివారం కేంద్ర మంత్రి అమిత్ షా వనపర్తికి వస్తున్నారు. నేడు ఉదయం 11 గంటలకు వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో భారీ విజయ సంకల్ప బహిరంగ సభ నిర్వహించనున్నారు. నాగర్ కర్నూల్ బీజేపీ ఎంపీ అభ్యర్థి. భరత్ ప్రసాద్ కు మద్దతుగా ఆయన ప్రసంగం చేయనున్నారు.
కాగా బహిరంగ సభలో ఉదయం 11:15నిమిషాలకు కేంద్ర మంత్రి. అమిత్ షా ప్రశాంగించనున్నారు. మధ్యాహ్నం 12గంటల తర్వాత ముగియనుంది. వనపర్తి జిల్లా కేంద్రంలో నేడు కేంద్ర హెూం శాఖ మంత్రి. అమిత్ షా పర్యటన సందర్భంగా జిల్లా కేంద్రంలో పాలిటెక్నిక్ కాలేజ్ ఆవరణలో నిర్వహించే బహిరంగ సభ, హెలిపాడ్ ఏర్పాట్లను శుక్రవారం జిల్లా అడిషనల్ ఎస్పీలు రామదాసు తేజావత్,వీరారెడ్డిలు పరిశీలించారు. ఇద్దరు అడిషనల్ ఎస్పీలు, ముగ్గురు డిఎస్పీలు,ఏడుగురు సీఐలు,30 మంది ఎస్ఐలు,60మంది ఏఎస్సై,హెడ్ కానిస్టేబుల్,199మంది పోలీస్ కానిస్టేబుల్, 21మంది ఉమెన్ పోలీసులు మొత్తం 322 మందితో పోలీస్ బందోబస్తును ఏర్పాట్లు చేయనున్నారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ.... కేంద్ర హెూంమంత్రి అమిత్ షా పర్యటన సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, ట్రాఫిక్ డైవర్షన్ చేయాలని, విధుల్లో ఉన్న పోలీసు అధికారులు,సిబ్బంది సంయమానం పాటించాలని అధికారులకు సూచించారు. కేంద్ర హెూం శాఖ మంత్రి పర్యటన సజావుగా అయ్యేటట్లు చూడాలని పోలీసు అధికారులకు తెలిపారు. అడిషనల్ ఎస్పీ రామదాసు తేజా వత్ తో పాటు వనపర్తి అడిషనల్ ఎస్పీ. వీరారెడ్డి, డిఎస్పి. వెంకటేశ్వరరావు,వనపర్తి సీఐ నాగభూషణం, స్పెషల్ బ్రాంచ్



ఇన్స్పెక్టర్. ముని, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్,అప్పలనాయుడు,స్పెషల్ బ్రాంచ్ ఎస్సైలు నరేష్ ,మల్లేష్, వనపర్తి టౌన్ ఎస్సైలు జయన్న, రామరాజు జిల్లా పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# అన్ని రంగాల వర్గాల సమగ్ర అభివృద్ధి కేవలం కాంగ్రెస్‌తోనే సాధ్యం

## కాంగ్రెస్ పార్టీ నాయకులు కాయితి ఆశాదీప్ రెడ్డి
## జనాకర్షణ పథకాలే కాంగ్రెస్ గెలుపుకు పునాది

**కల్వకుర్తి, మే 10(ప్రజాజ్యోతి):**
అన్ని రంగాల వర్గాల సమగ్రహ అభివృద్ధి కేవలం కేవలం కాంగ్రెస్ తోనే సాధ్యమని పార్టీతోనే సాధ్యమని కాంగ్రెస్ పార్టీ నాయకులు కాయితి ఆశాదీప



రెడ్డి అన్నారు శుక్రవారం కల్వకుర్తి మండల పరిధిలోని జీడిపల్లి గ్రామంలో పాల్గొని మల్లు రవిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ సందర్భంగా కాయితి ఆశాదీప్ రెడ్డి మాట్లాడుతూ పేదరికాన్ని నిర్మూలిస్తూ బడుగు బలహీన వర్గాలను అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీతోనే దేశంలో అన్ని రంగాల సమగ్ర అభివృద్ధి సాధ్యమని, ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా ప్రతిష్టాత్మకంగా రూపొందించిన జనాకర్షణ పథకాలే కాంగ్రెస్ గెలుపునకు పునాదులని తెలిపారు . నిత్యవసరాల ధరలు మూడింతలు పెంచిన ఘనత బీజేపీ దే10 ఏళ్ల బిజెపి పాలనలో దేశంలో అభివృద్ధి కుంటుపడిందన్నారు నరేంద్ర మోడీ పాలనలో దేశంలో పేద మధ్యతరగతి వర్గాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని సమాజంలో ప్రతి వర్గం భయంతో జీవిస్తుందన్నారుదేవుని పేరుతో రాజకీయం చేసే పార్టీని ప్రజలే తగిన బుద్ధి చెప్తారు అని కోరారు 100 రోజుల్లోనే,200 యూనిట్ల ఉచిత కరెంటు, మహిళలకు ఫ్రీ బస్సు, రాజీవ్ ఆరోగ్య శ్రీ 10 లక్షలకు పెంపు, గ్యాస్ సిలిండర్ 500 ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వనిదిరైతు భరోసా వచ్చింది అన్నదాతల అకౌంట్లో డబ్బులు జమ అయినవిఆగష్టు 15 లోపు రైతులందరికి 2 రెండు లక్షల రుణమాపీ చేస్తాంప్రజల యొక్క సమస్యలను చెప్పుకునే విధంగా మాది ప్రజా ప్రభుత్వం, ప్రజల కోసమే పని చేస్తుందినాగర్ కర్నూల్ ఎంపీగా పని చేసిన అనుభవం ఉన్న ఈ ప్రాంత సుపరిచితుడు పిలిస్తే పలికే మల్లు రవికి అమూల్యమైన ఓటు వేసి గెలిపించడం వల్ల మన ప్రాంతం అభివృద్ధి చెందుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ పార్టీకి మరో బిగ్ షాక్

## -రోజురోజుకు పెరుగుతున్న పార్టీ వలసలు
## -ఒంటెద్దు పోకడ పై అసంతృప్తిగా ఉన్న కార్యకర్తలు.

**నవాబుపేట్ మే 10 (ప్రజా జ్యోతి)** చేవెళ్ల నియోజకవర్గం నవాబుపేట మండల పరిధిలో బిఆర్ఎస్ పార్టీకి మరో బిగ్ షాక్ తగిలింది. ప్రస్తుతం నవాబుపేట్ మండల పరిధిలో బిఆర్ఎస్ నాయకులు ఒంటెద్దు పోకడ పై అసంతృప్తిగా ఉన్న కార్యకర్తలు శుక్రవారం మాదిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ కార్యకర్తలు భాజపా చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జ్ కె.ఎస్ రత్నం ఆధ్వర్యంలో భాజపా పార్టీలో చేరడం జరిగింది. సందర్భంగా భాజపా చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జ్ రత్నం మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ నవాబుపేట్ మండల పరిధిలో ఒంటెద్దు పోకడ పోతుందని అందుకే వారి యొక్క ప్రణాళికపై అఇష్టం కలిగి ప్రస్తుతం భాజాపా చేపడుతున్న అభివృద్ధి పనులను దృష్టిలో పెట్టుకుని భారతీయ జనతా పార్టీలో మాదిరెడ్డిపల్లి ఉపసర్పంచ్ రవికుమార్, మాజీ వార్డు మెంబర్ జోగయ్య, టి రవికుమార్, తుల్జారాం, పవన్, మాదిరెడ్డిపల్లి యువకులు పెద్ద సంఖ్యలో చేరడం జరుగుతుందన్నారు. అందులో భాగంగానే మాదిరెడ్డిపల్లి మాజీ ఉపసర్పంచ్ తో పాటు మరికొంతమంది కార్యకర్తలు కూడా భాజపా పార్టీలో చేరడం జరిగిందన్నారు. రోజురోజుకు బిఆర్ఎస్ పార్టీలో నుండి కార్యకర్తలు నాయకులు పార్టీలోకి రావడం పార్టీ అభివృద్ధి కోసం ప్రాంతీయ అభివృద్ధి కోసం వారు పాటుపడే విధానాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో భాజాపా మండల అధ్యక్షులు నరేందర్ రెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షులు దగ్గుల శ్రీహరి గౌడ్, ఎమ్మార్పీఎస్ వికారాబాద్ జిల్లా కో కన్వీనర్ రవికుమార్, రాష్ట్ర ఐటీ సెల్ జాయింట్ కన్వీనర్ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా కార్యదర్శి సారా జగన్, మండల ఇన్చార్జ్



రామకృష్ణారెడ్డి, దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు గాలయ్య, భాజపా సీనియర్ నాయకులు పారాయణం గౌడ్, దుర్గయ్య, బాలరాజ్, రవికుమార్, కరుణాకర్, స్థానిక ఎంపిటిసిలు, మాజీ సర్పంచులు, బూత్ అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

**కొడంగల్ మే 10 ప్రజా జ్యోతి న్యూస్::**
పార్లమెంట్ ఎన్నికల సమీపిస్తున్న కొద్దీ కొడంగల్ నియోజకవర్గంలోని ఉమ్మడి 5 మండలాల చెందిన ప్రధాన పార్టీలకు చెందిన జడ్పిటిసిలు ఎంపీటీసీలు మాజీ సర్పంచులు పెద్ద ఎత్తున నాలుగైదు రోజుల నుండి దాదాపు ఐదు ఆరు వేల మంది వరకు కాంగ్రెస్ పార్టీలో చేరినారు. శుక్రవారం కూడా పెద్ద ఎత్తున పలు మండలాల కు చెందినా బి ఆర్ ఎస్ బిజెపి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తల తో పాటు కోడంగల్ మండలం లోని పలు గ్రామాల మాజీ సర్పంచులు అంగడి రైచూర్ మాజీ సర్పంచ్ గోవింద్ అన్నారం మాజీ సర్పంచ్ అనితా పకీరప్ప



ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు మరియు టిఆర్ఎస్ కార్యకర్తలతో దాదాపు 2000 మంది వరకు కాంగ్రెస్ పార్టీలో చేరారు వారందరికీ ముఖ్యమంత్రి సోదరుడు ఎనుముల తిరుపతిరెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి సాధారణంగా ఆహ్వానించారు. అనంతరం ఎనుముల తిరుపతిరెడ్డి మాట్లాడుతూ పాలమూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి వంశీచంద్రెడ్డికి భారీ మెజారిటీతో గెలిపించాలని వారందరినీ కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ ముద్దప్ప దేశ్ముఖ , మున్సిపల్ చైర్మన్ ఆర్ జగదీశ్వర్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్ గుప్తా , మాజీ ఎంపీటీసీ ఏనుగుల భాస్కర్ , మున్సిపల్ కౌన్సిలర్ శంకర్ నాయక్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు గోడల రామ్ రెడ్డి , పలు మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కారు గుర్తుకు ఓటు వేసి కాసాని జ్ఞానేశ్వర్ ని గెలిపిద్దాం

### – జిల్లా బిఅర్ఎస్ అధ్యక్షుడు మెతుకు ఆనంద్

**వికారాబాద్ ప్రతినిధి, మే10 ( ప్రజా జ్యోతి):** ఈనెల 13న కారు గుర్తుకు ఓటు వేసి కాసాని జ్ఞానేశ్వర్ ను భారీ మెజారిటీతో గెలిపిద్దామని వికారాబాద్ జిల్లా బి.ఆర్.ఎస్ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు



ఆనంద్ వికారాబాద్ ప్రజలను కోరారు. శుక్రవారం సాయంత్రం వికారాబాద్ మండలం నారాయణపూర్, పుల్మద్ది, గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ వాళ్లు 2 లక్షల రుణమాఫీ, రైతు భరోసా, మహిళలకు రూ. 2500, పెద్దమనుషులకు రూ. 4 వేలు, తులం బంగారం, స్కూటీలు అని ఇలా ఎన్నో దొంగ హామీలిచ్చి ప్రజల్ని మోసం చేశారని, అందుకే నాలుగు నెలల్లోనే కాంగ్రెస్ మీద ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మొదలైందన్నారు. బిఆర్ఎస్ పార్టీ నుంచి కొందరు నాయకులు పోతే పార్టీకి వచ్చిన నష్టం ఏమి లేదు పార్టీ చాలా బలంగా ఉంది అని స్వార్థం తో వెళ్లిపోయిన వాళ్లనివెళ్ళానిద్దాంఅన్నారు. పార్టీ నుండి ఒక్క నాయకుడు పోతే వంద మంది నాయకులని తయారు చేసే యంత్రం మన కెసిఅర్ అన్నారు. బిజెపి దేవుడి పేరుతో రాజకీయాలు చేస్తోందని శ్రీరాముడు అందరి వాడు, దేవుడి పేరు చెప్పి ఒట్లు అడిగే వారికి ప్రజలే బుద్ధి చెప్పాలి అన్నారు. 13 తారీఖు న కాసాని జ్ఞానేశ్వర్ ని కారు గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కామాల్ రెడ్డి, మాజీ జిల్లా రైతు బంధు అధ్యక్షులు రామ్ రెడ్డి, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి, మాజీ సర్పంచ్ మాధవ్ రెడ్డి, భాస్కర్, అశోక్, వెంకటయ్య గౌడ్, హనుమంత్ రెడ్డి, బుచ్చయ్య, నరేందర్, సాయిలు, మల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ ప్రక్రియలో సమస్యలు తలెత్తకుండా విజయవంతంగా నిర్వహించాలి

### – సహాయ రిటర్నింగ్ అధికారి రాహుల్ శర్మ

**వికారాబాద్ ప్రతినిధి, మే10(ప్రజా జ్యోతి):** పోలింగ్ లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పోలింగ్ ప్రక్రియను విజయవంతంగా నిర్వహించాలని వికారాబాద్ నియోజకవర్గం సహాయ రిటర్నింగ్ అధికారి,



అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో వికారాబాద్ నియోజకవర్గ స్థాయి మాస్టర్ ట్రైనర్స్, సెక్టోరల్ అధికారులతో పార్లమెంటరీ ఎన్నికల పోలింగ్ కు సంబంధించి చేపట్టాల్సిన విధి విధానాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా అదనపు కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ... పోలింగ్ విధుల్లో పాల్గొనే సిబ్బంది తొందరపాటుతో తప్పులు జరగకుండా రీపోలింగ్ కు అవకాశం రాకుండా నిర్వహించాలన్నారు. 4 సెక్టార్లకు ఒక అసెంబ్లీ స్థాయి మాస్టర్ ట్రైనర్లను నియమించడం జరిగిందని, ఏమైనా సందేహాలు ఉంటే వారిని సంప్రదించి సమస్యను నివృత్తి చేసుకోవాలని ఆయన తెలిపారు. మే 12 న మేరీ ఏ నాట్ పాఠశాలలోని ఈవీఎంల పంపిణీ కేంద్రానికి పోలింగ్ సిబ్బంది ఎన్నికల సామాగ్రిని సేకరించుకునేందుకు తొందరగా వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది వెళ్ళినప్పుడు అక్కడ సౌకర్యాలను చూసుకొని, అక్కడ ఏవైనా సమస్యలుంటే అధికారుల దృష్టికి తీసుకొచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. జిల్లాలోని 284 పోలింగ్ కేంద్రాలిన్నాయని, జిల్లాలోని 26 మంది సెక్టోరల్ అధికారులు తమకు తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలను తప్పనిసరిగా సందర్శించాలని ఆయన పేర్కొన్నారు. మే 13వ తేదీన పోలింగ్ కేంద్రాలకు తమకు నిర్దేశించిన సమయం లోపు వచ్చి ఉ



దయం ఐదు 5.30 గంటలకు మాక్ పోల్ జరిగేలా చూడాలని ఆయన సూచించారు. పోలింగ్ కేంద్రంలో చేపట్టాల్సిన పిఓ డైరీ, 17 ఏ రిజిస్టర్, 14 ఏ ఫారం , విజిట్ షీట్ లను తప్పనిసరిగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి రేణుకా దేవి, జిల్లా సాంఘిక సంక్షేమ అభివృద్ధి అధికారి మల్లేశం, పంచాయతీరాజ్ ఇఇ ఉమేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి సురేష్, జిల్లా మైనార్టీ అధికారి సుధారాణి, వికారాబాద్ మండల తహసిల్దార్ లక్ష్మీనారాయణ, జిల్లా ఎన్నికల మాస్టర్ ట్రైనర్ రామిరెడ్డి లు ఉన్నారు.

# మహాత్మా బసవేశ్వరుని మార్గంలో నడవాలి

### – పదవిలో ఉన్న లేకున్నా నన్ను ఆదరించారు
### వీరశైవ సమాజం అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తా
### – అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

**వికారాబాద్ ప్రతినిధి, మే 10 (ప్రజా జ్యోతి):**
మహాత్మా బసవేశ్వరుని మార్గంలో మనందరం నడవాలని తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. శుక్రవారం మహాత్మా



బసవేశ్వరుని జయంతిని పురస్కరించుకొని వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్నేపల్లిలో గల శ్రీ జగత్ జ్యోతి బసవేశ్వర విద్యాసంస్థ ప్రాంగణంలో వీరశైవ సమాజం ఆధ్వర్యంలో నిర్వహించిన బసవేశ్వరుని జయంతి వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 12వ శతాబ్దంలో కర్ణాటక రాష్ట్రంలో జన్మించి విశ్వ గురువుగా పేరుపొందిన మహాత్మా బసవేశ్వరుని మార్గంలో అందరం ముందుకు సాగాలన్నారు. పదవిలో ఉన్నా, లేకున్నా తనను వికారాబాద్ వీరశైవ సమాజం వారు అన్ని కార్యక్రమాలకు ఆహ్వానించారని, వారి ప్రేమానురాగాలకు కృతజ్ఞతలు తెలిపారు. వీరశైవ సమాజం వారికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, వారి అభివృద్ధికై తన హయాంలో ప్రత్యేక నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమాన్ని వీరశైవ సమాజం అధ్యక్షుడు కోషిగి విజయ్ కుమార్ అప్ప, కార్యదర్శి విద్యాసాగర్, జగత్ జ్జోతి బసవేశ్వర విద్యా సంస్థ చైర్మన్ నూలి బస్వరాజ్ పటేల్, కార్యదర్శి వీరేశం, కోశాధికారి ఆత్మలింగం, వీరశైవ యువదళ్ అధ్యక్షుడు దోమ సంతోష్, తదితరులు నిర్వహించగా, బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్, మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల, కౌన్సిలర్లు మాలె గాయత్రి, మోముల స్వాతి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రమేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సామ రామచంద్ర రెడ్డి, బిఆర్టియు జిల్లా అధ్యక్షుడు భూమొల్ల కృష్ణ, కాంగ్రెస్ పార్టీ పట్టణ మహిళా అధ్యక్షురాలు పల్లవి, వికారాబాద్ బిజెపి ఎలక్షన్ ఇంచార్జ్ కొండా విశ్వజిత్ రెడ్డి, విశ్వహిందూ పరిషత్ నాయకులు ప్రశాంత్, ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# మాదిగలు ముకుమ్మడిగా బిజెపికి మద్దతు

### – కొండా గెలుపును ఎవరు ఆపలేరు
### – మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షుడు పి. ఆనంద్ మాదిగ

**వికారాబాద్ ప్రతినిధి,మే 10(ప్రజా జ్యోతి):**
చేవెళ్ల పార్లమెంట్ బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపును ఎవరు ఆపలేరని మహాజన్ సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షుడు, అడ్వకేట్ పి. ఆనంద్ ధీమా వ్యక్తం చేశారు. మాదిగ, మాదిగ ఉప కులాలు మూకుమ్మడిగా బిజెపి కి సంపూర్ణ మద్దతు పలుకుతున్నాయని చెప్పారు. చేవెళ్ల ఎంపి గా కొండా ను గెలిపించి భారత ప్రధాని నరేంద్ర మోడీకి కానుకగా ఇస్తామన్నారు. దీనికి గాను మే 13వ తేదీన జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తు పైన ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించే బాధ్యత బరాబర్ ఎమ్మార్పీఎస్ కార్యకర్తలపై ఉందన్నారు. దీనిలో భాగంగా శుక్రవారం బిజెపికి ఓటు వేయాలని వికారాబాద్ పట్టణం, రూరల్ మండలంలోని పలు గ్రామాలలో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు తానేం నరసింహ మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు శ్రీనివాస్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజాజ్యోతి

శనివారం 10-5-2024

# కేంద్రంలో కొనసాగుతున్న నరేంద్ర మోడీ హవా

**కాప్రా జవహర్ నగర్ మే 10 (ప్రజా జ్యోతి)** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా మల్కాజ్గిరి భారతీ-య జనతా పార్టీ పార్లమెంటు అభ్యర్థి ఈటెల రాజేందర్ విజయాన్ని కాంక్షిస్తూ మల్కాజ్గిరి నియోజకవర్గం లోని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్లో భారతీయ జనతా పార్టీ శ్రేణులు ప్రతిరోజు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా బీజేవైఎం స్టేట్ సెల్ కన్వీనర్ ఉడుత సంతోష్ గుప్తా మాట్లాడుతూ దైవభక్తి ఉన్నవారికి దేశభక్తి ఉంటుందని, దేశభక్తి ఉన్నవారు దేశం అభివృద్ధి చెందాలని చూస్తారని, దేశం అభివృద్ధి చెందితే రాబోయే



తరాలకు మేలు చేసిన వారవుతారని ఉచిత పథకాలకు విలువ ఇవ్వరని అన్నారు. కాంగ్రెస్ పార్టీయే మతతత్వ పార్టీ అని ఒక మతానికి అనుకూలంగా చట్టాలు చేసింది కాంగ్రెస్ అని విమర్శించారు. పది సంవత్సరాల్లో బాంబులు పేలుడు లేదని, అవినీతి కుంభకోణాలు లేని పరిపాలన అందించిన ఘనత మోడీకి దక్కుతుందని అన్నారు. ప్రపంచం మొత్తం భారతదేశము వైపు చూస్తుందని, ప్రపంచ దేశాల్లో భారత్ ను ఉన్నతమైన స్థానంలో నిలబెట్టాడానికి మోడీకి ఇంకోసారి అవకాశం ఇవ్వాలని దానికి ఈటెల రాజేందర్ ని మల్కాజ్గిరి నుండి గెలిపించాలని ప్రజలను కోరారు. ఇంటింటికి తిరుగుతూ భాజపా పార్టీ విధి విధానాలను ప్రజలకు తెలియపరుస్తూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాల్సిందిగా అభ్యర్థించారు. దేశంలో భారతీయ జనతా పార్టీ పట్ల ప్రజలు పూర్తి నమ్మకంతో ఉన్నారని నరేంద్ర మోడీ హవా కేంద్రంలో కొనసాగుతోన్దని చెప్పారు. మల్కాజ్గిరి పార్లమెంటు అభ్యర్థి ఈటెల రాజేందర్ ని భారీ మెజార్టీతో గెలిపించాల్సిందిగా కాలనీవాసులను అభ్యర్థించారు. నరేంద్ర మోడీ, మల్కాజిగిరి నియోజకవర్గం పార్లమెంట్ అభ్యర్థి ఈటెల రాజేందర్ ని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ బిజెపి పార్టీ జనరల్ సెక్రెటరీ రాజశేఖర్ గుప్తా, సంజీవ్ గౌడ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## మృదువైన పోషకయుక్తమైన జుట్టు కోసం డైయి హెయిర్ మాస్క్ని ప్రయత్నించండి

**శేరిలింగంపల్లి,మే10(ప్రజాజ్యోతి):** వేసవి ప్రారంభమైనందున, యూవీ కిరణాలు, తేమ, కాలుష్యంల హానికరమైన ప్రభావాల నుండి మీ జుట్టు ను రక్షించే శిరోజ సంరక్షణ దినచర్యను క్రమం తప్పకుండా అనుసరించడం చాలా ముఖ్యం. ఈ కాలుష్య కారకాల కలయిక తరచుగా నిస్తేజంగా, పొడిగా ఉండే, చింపిరి జుట్టుకు దారితీస్తుంది. అంతేకాకుండా, కఠిన జలాల (హార్డ్ వాటర్)కు ఎక్కువగా గురి కావడం వల్ల నష్టం మరింత తీవ్రమవుతుంది. అది మీ జుట్టును నిస్తేజంగా, చిట్లి పోయేలా చేస్తుంది.




చింపిరిని నియంత్రించడానికి, మీ జుట్టుకు చక్కటి పోషణను అందించడానికి ఒక ప్రభావవంతమైన మార్గం ఒక సాధారణ హెయిర్ ఆయిల్ రొటీన్లో పాల్గొనడం. ఎంచుకోవడానికి అనేక హెయిర్ ఆయిల్ ఎంపికలు ఉన్నప్పటికీ, మీరు మీ జుట్టుకు సరైన పదార్థాలతో ఒకదాన్ని ఎంచుకోవాలి. కలబంద చాలా సంవత్సరా లుగా వేసవిలో ఇష్టపడే వాటిలో ఒకటి!అలొవేరాతో కూడిన కొబ్బరి ఆధారిత హెయిర్ ఆయిల్ విశిష్ట మిశ్రమం మీ శిరోజాల్లోకి పది పొరల దాకా చొచ్చుకుపోతుంది. జుట్టు చింపిరి కాకుండా తోడ్పడతుంది. శిరోజ వృద్ధిని పెంచడం, జుట్టు పలచన అయ్యేం దుకు దారి తీసే హెయిర్ ఫాల్ (వెంట్రుకలు రాలిపోవడం)ను నిరోధించేందుకు, మొత్తం మీద వేసవి కాలం లో శిరోజ ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు అలొవేరా ఒక గొప్ప దినుసుగా పేరొందింది. అంతేగాకుండా అలొవేరా విటమిన్లు, మినరల్స్ కు బాగా పేరొందింది. అది మాడుకు, జుట్టుకు పోషణను అందిస్తుంది. శిరో జాలను పటిష్ఠం చేస్తుంది. అవి చిట్లిపోకుండా చూస్తుంది. మాడు గోకుడుపెట్టకుండా చేస్తుంది. చుండ్రును కూడా తగ్గిస్తుంది.చిట్కా: ఈ ఆయిల్ ను మాడుపై వెంట్రుకల చివర్ల దాకా మసాజ్ చేయండి. 30 నిమిషాల తరువాత శిరోజాలను కడుక్కోవాలి. మంచి ఫలితాల కోసం వారానికి 2-3 రోజులు దీన్ని ఉపయోగించండి.

కాబట్టి, ఈ వేసవి సీజన్లో క్రమం తప్పకుండా ఈ హెయిర్కేర్ రొటీన్లో పాల్గొనండి. అలోవెరా మరియు కొ బ్బరి ఆధారిత హెయిర్ ఆయిల్ మిశ్రమ మంచితనం చింపిరిని నియంత్రించడంలో, మృదువైన పోషణతో కూడిన జుట్టును సాధించడంలో మీకు సహాయం చేస్తుంది.

# దేవుళ్ళ పేరు చెప్పి బిజెపికి గుణపాఠం తప్పదు

-చేవెళ్ళ లోక్ సభను బిఆర్ఎస్ కైవసం చేసుకోవడం ఖాయం

-అన్ని వర్గాలు బిఆర్ఎస్ వైపే ఉన్నారు

-ఆరు గ్యారెంటీల గారడీతో అధికారంలోకి కాంగ్రెస్

-మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా రెడ్డి, చేవెళ్ళ పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్

**తాండూర్ మే 10 ప్రజా జ్యోతి :**
తాండూరు పట్టణంలో మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి నేతృత్వంలో జరిగిన



బిఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభకు మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా రెడ్డి, చేవెళ్ళ పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ లు ముఖ్య అతిథులుగాపాల్గొన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి దేవుళ్ళ పేరు చెప్పి ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నదని విమర్శించారు. ఈనెల 13న జరిగే ఎన్నికలలో బిజెపికి తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. చేవెళ్ళ లోక్ సభను బిఆర్ఎస్ పార్టీ కైవసం చేయడం ఖాయమని ధీమా వైద్యం చేశారు. రాష్ట్రంలోని అన్ని వర్గాలు బిఆర్ఎస్ వైపే ఉన్నారని చెప్పారు. రాష్ట్రంలో ప్రజలను తప్పుదారి పట్టించి ఆరు గ్యారెంటీల గారడీతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. అదేవిదంగా వృద్ధులకు వికలాంగులకు అందించే ఆసరా పెన్షన్ ను రెట్టింపుచేస్తామని బూటక మాటలు చెప్పారన్నారు.అంతే కాదు చదువుకున్న యువతకు నిరుద్యోగ భృతి



ఇస్తామని మోసం చేశారన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ ఇచ్చామని చెప్పారు. ప్రతి ఇంటికి మంచినీళ్లు అందించేందుకు మిషన్ భగీరథతో ఇంటింటికి మంచినీళ్ళు అందించామని చెప్పారు. రెండు లక్షల రైతు రుణమాఫీ చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయిందన్నారు. ఆగస్టులో రుణమాఫీ చేస్తానంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేవుళ్ళ పైన ఒట్టేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా పరిషత్తు వైస్ చైర్మన్బెండ్ల విజయకుమార్, రాజు గౌడ్, వీరేందర్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, జెడ్పిటిసి మంజుల, రాకేష్ గౌడ్,ఆర్ సి గౌడ్,పట్టణ అధ్యక్షుడు అప్పు, కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ నాయకులపై బురద చల్లే మాటలు మానుకోవాలి

మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి కుటుంబం పై ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఖబర్దార్,
విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ సినియర్ నేతలు,

**బషీరాబాద్ మే 10ప్రజా జ్యోతి**
పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత శ్రీశైల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి, వారి కుటుంబం పై ఇసుక దందా, భూకబ్జా, చేశారని, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు బుధవారం రోజ ప్రెస్ మీట్ లో మాట్లాడడం జరిగింది, ఇటువంటి వ్యాఖ్యలపై శుక్రవారం రోజు బషీరాబాద్ మండల కేంద్రంలో రవీందర్ సింగ్ నివాసం నందు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులువిలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంలో అబ్దుల్ రజాక్, అనంతయ్య మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీపై కాంగ్రెస్ పార్టీ నాయకులు బురదజల్లే మాటలు మానుకోవాలని, వికాస్ అయిన నిజమైన నాయకుడు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి, మా నాయకుడు శ్రీశైలల్ రెడ్డి మాట్లాడుతూ ఏ ఒక్కరి నాయకుని పైన పేరు పెట్టి మాట్లాడలేదు అది మీ మీద వేసుకొని మీరే మాట్లాడుతున్న అది మీకే వదులుతున్నాం, మీరుబి ఆర్ఎస్ పార్టీలో ఉ ండి,కాంగ్రెస్ పార్టీలో ఎందుకు వెళ్లారు, ప్రజలు ముందు ముందు మిమ్ములను గమనిస్తున్నారు, నిలదీస్తారని పేర్కొన్నారు,బి ఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే కుటుంబంపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే సహించలేదు ఖబర్దార్, ఊరికి 50 లక్షల నిధులు ఇచ్చారని డామ్మి కాగితాలు అయితే అగ్రిమెంట్ ఏ విధంగా అవుతుంది,రికార్డ్స్ ఏ విధంగా చేస్తారు ఆలోచించి మాట్లాడండి, బషీరాబాద్ గ్రామపంచాయతీ ముందు రోడ్డు వేయలేదు అంటారు, ఐదు సంవత్సరాలు సర్పంచ్ చేశారు, రెండు టర్మ్ ఎంపీపీ చేశారు మరి మీరు అప్పుడుఏ పార్టీలో ఉన్నారు మీరే కదా పదవులు అనుభవించింది ఎందుకు రోడ్లు వేయలేకపోయారు అది ఆలోచించి మాట్లాడండి, బషీరాబాద్ మండల కేంద్రంలో మూడు కోట్ల నిధులతో అభివృద్ధి చేసే ఘనత మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డికి దక్కిందని పేర్కొన్నారు, బి ఆర్ఎస్ పార్టీ యువకులు



ప్రచారం చేయడానికి వెళితే యువకులకు బెదిరిస్తున్నారు, డంకీలిస్తున్నారు అది మంచి పద్ధతి కాదు, మీరు ప్రచారం చేసుకోండి అభివృద్ధి చేసి ప్రజలకు సేవ చూపండి కానీ యువకులకు బెదిరిస్తేసహించేదే లేదు,కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలతో ప్రజలను మోసం చేసింది,కళ్యాణ లక్ష్మి ఒక్క తులం బంగారం, రెండు లక్షల రుణమాఫీ ఎవరికి చేశారని అన్నారు, అభివృద్ధి అంటే బిఆర్ఎస్ పార్టీ చేసిందని గడపగడపకు తిరిగి బీసీ నేత చేవెళ్లి పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ కారు గుర్తుకు ఓటు వేసి ప్రచారం చేయడం జరుగుతుంది అని అన్నారు, ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేతలు మునీందర్ రెడ్డి, రంగారెడ్డి, నర్సింలు, రవి, తహేర్ బోండా,బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## కొండ విశ్వేశ్వర్ రెడ్డిని గెలిపించండి చందానగర్ మహిళలు విస్తృత ప్రచారం

**శేరిలింగంపల్లి,మే10(ప్రజాజ్యోతి):** బిజెపికి మద్దతుగా, కొండా విశ్వేశ్వర్ రెడ్డిని గెలిపించారని కోరుతూ చందానగర్ లో విస్తృత ప్రచారం వినూత్నంగా చేస్తున్న మహిళా నేతలు%ా% చందానగర్ డివిజన్ లో నరేంద్రమోడీకి, కొండా విశ్వేశ్వర్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ బిజెపి మహిళలు చేస్తున్న ప్రచారానికి పెద్ద ఎత్తున మద్దతు లభిస్తున్నది.ఇంటింటికి తిరుగుతూ స్టిక్కర్లు, కరపత్రాల ద్వారా చేస్తున్న ప్రచారం ఓటర్లను ఆకట్టుకుంటున్నదని ఈ సందర్భంగా వారు అన్నారు. జనం మూడ్ బిజెపికి అనుకూలంగా ఉందని బిజెపి ఘన విజయం సాధించి మోడోసారి మోడీ ప్రధాని కావడం తథ్యమన్నారు.ఈ ప్రచారంలో యాళ్ల శ్రీవాణి, అనూరాధ, శోభాదూబే, అనూరాధ, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.



# బీరు, బిర్యానీలకు అమ్ముడు పోయి పిల్లల బతుకులు తాకట్టు పెట్టొద్దు

**షాబాద్ , మే 10 (ప్రజాజ్యోతి )**
ఎన్నికల్లో బీరు, బిర్యానీలకు అమ్ముడు పోయి పిల్లల బతుకులు తాకట్టు పెట్టొద్దని దేశం కోసం ధర్మం కోసం జరిగే ఈ పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి గెలవాలని జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్ రెడ్డి, అన్నారు. బిజెపి ఆధ్వర్యంలో





భారీ ర్యాలీ నిర్వహించారు. నిర్వహించిన సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో బంగారు తెలంగాణ పేరు చెప్పి బిఆర్ఎస్ కుటుంబ పాలన సాగించింది. ప్రజలు అన్నీ గమనిస్తరు తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు విరుద్ధంగా అవినీతి పాలన సాగించిన బిఆర్ఎస్ ను ప్రజలు ఇంటికి పంపినరు. అబద్ధపు హామీలతో కాంగ్రెస్ ప్రజలను మోసం చేసి గద్దెనెక్కింది. ఆరు గ్యారంటీలు అమలు చేయకుండా కాంగ్రెస్ ఓట్లు ఎట్ల అడుగుతది అని శ్రీధర్ రెడ్డి ప్రశ్నించారు . కాంగ్రెస్ ప్రచారం చేస్తున్న రిజర్వేషన్ల రద్దు అవాస్తవం అని, దుష్ప్రచారం చేస్తున్న కాంగ్రెసు కు బుద్ధి చెప్పాలని కోరారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు అంబేద్కర్ ను అవమానించినరన్నారు. కనీసం పూల దండ వేయని వారు రాజ్యాంగం గురించి, రిజర్వేషన్ల గురించి బెంగపడడం హస్యాస్పదం అన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం మా పార్టీకి పవిత్ర గ్రంథం లాంటిదని మోడీ పలు మార్లు ఉద్ఘాటించారని గుర్తుచేసారు. మోడీ ప్రభుత్వంలో కులమతాలకు అతీతంగా మహిళలకు ప్రాధాన్యత లభించిందని అన్నారు. త్రిబుల్ తలాక్ రద్దు తో ముస్లిం మహిళల హక్కులు కాపాడిన మోడి పెద్దన్నగా నిలిచాడన్నారు. 500ఏల్ల కల రామ మందిర నిర్మాణం జరిపించిన కారణ జన్ముడు మోడీ అని కొనియాడారు. జాతీయ రహదారుల నిర్మాణంతో రవాణా వ్యవస్థ దేశమంతా మెరుగయ్యింది. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి అన్ని రకాలుగా సహకరించిన మోడీని మరో మారు ప్రధాని చేయడం కోసం కమలం పూవుగుర్తుకు ఓటు వేయాలి ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సత్యనారాయణ, మాజీ డిప్యూటీ సర్పంచ్ గోపాల్, శీల బీరయ్య, సాలె అంజయ్య, లాలపేట బంధయ్య, శెంకరయ్య, ముషిలయ్య, శ్రీకాంత్, శ్రీధర్,ప్రవీణ్,శ్రావణ్, బాలు,రామకృష్ణ, సురేష్, ప్రవీణ్,మల్లేష్, శెంకరయ్య,బీరయ్య,గుడి కాడి శెంకరయ్య,బీజేపీ కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# కూకట్ పల్లి నియోజకవర్గంలో హోరెత్తిస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రచారం....

## పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపు ఖాయమని ఆశాభావం వ్యక్తం చేస్తున్న నాయకులు
## సుడిగాలి పర్యటన చేసిన సునీత మహేందర్ రెడ్డి...

**కూకట్ పల్లి, మే 10 (ప్రజా జ్యోతి) :**
పార్లమెంటు ఎన్నికల ప్రచార ఘట్టానికి ఒక్కరోజే టైమ్ ఉండటంతో కాంగ్రెస్ పార్టీ ప్రచారాన్ని హోరెత్తించింది. కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలోని మూసాపేట, కెపిహెచ్బి డివిజన్లో పార్లమెంటు అభ్యర్థి పట్నం సునీత



మహేందర్ రెడ్డి, కూకట్ పల్లి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ బండి రమేష్ పాదయాత్రలు, రోడ్డు షోలతో శుక్రవారం సుడిగాలి పర్యటన చేశారు. కార్యకర్తలను కలుస్తూ, కరపత్రాలను పంచుతూ, ఓట్లు అడుగుతూ, ఇంటింటికి తిరుగుతూ పెద్ద ఎత్తున ప్రచారం కొనసాగించారు. ప్రజల నుండి తనకు భారీ మద్దతు లభిస్తుందని లక్ష ఓట్లకు పైగా మెజార్టీతో తన గెలుపు ఖాయమని సునీత పేర్కొన్నారు.
కేంద్రంలోని బిజెపి గానీ రాష్ట్రంలోని టిఆర్ఎస్ ప్రభుత్వాలు గాని పేద ప్రజలకు చేసి%శీ%ది ఏమీ లేదని మోయలేని విధంగా ధరలను పెంచి వారి నడ్డి విడిచిందని కూకట్ పల్లి పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ విమర్శించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న మల్కాజ్గిరి సీటును ప్రజలందరి అభిమానంతో తిరిగి నిలబెట్టుకుంటామని రమేష్ ఆశాభావం వ్యక్తం చేశారు. అంతకుముందు ఇందు ప్రాజెక్టులో మరియు విష్ణు విస్తారా అసోసియేషన్లతో సునీత, బండి రమేష్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు స్థానికంగా నెలకొన్న సమస్యలను వీరి దృష్టికి తీసుకురాగా ఎన్నికల అనంతరం వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి సత్యం శ్రీరంగం, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు సతీష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు, కార్యదర్శులు, మహిళా నాయకురాళ్ళు తదితరులు పాల్గొన్నారు.

# సోనాలికా 2025 ఆర్థిక సంవత్సరంలోకి 11,656 మొత్తం ట్రాక్టర్ల అమ్మకాలతో దూసుకెళ్తోంది

## ఏప్రిల్'24లో మార్కెట్ వాటాను సాధించింది

శేరిలింగంపల్లి,మే10(ప్రజాజ్యోతి): 2024 ఆర్థిక సంవత్సరంలో అపూర్వ విజయం తర్వాత..అత్యధిక వార్షిక మొత్తం మార్కెట్ వాటా, భారతదేశం యొక్క నెం.1 ట్రాక్టర్ ఎగుమతి బ్రాండ్ సోనాలికా ట్రాక్టర్స్ తన ఎఫ్ వై%డచ39బీ%25 ప్రయాణాన్ని పటిష్టమైనదానితో ప్రారంభించినందుకు ఉత్సాహంగా ఉందికొత్త ప్లాట్ ఫామ్.. కంపెనీ మొత్తం 11,656 ట్రాక్టర్ల అమ్మకాలను నమోదు చేసింది దానితో ఏప్రిల్%డచ39బీ%24 లో వై-ఓ-వై ప్రాతిపదికన మార్కెట్ వాటాను పొందడం కొనసాగించింది.పట్టుదల, పట్టుదల.సోనాలికా వరల్డ్ నెం.1 నుంచి విడుదల చేసిన ప్రతి వినూత్న ట్రాక్టర్ పూర్ లోని ట్రాక్టర్ ప్లాంట్ డెలివరీ పరంగా శ్రేష్టతను ప్రదర్శిస్తుంది.రైతులకు ఉత్పాదకత మరియు లాభదాయకత.పర్ఫెక్ట్ క్రియేట్ చేయడంలో సోనాలికా పట్టుదలహెవీ ట్రాక్టర్ రేంజ్ లో నాణ్యత,పనితీరు యొక్క మిశ్రమం ఈ క్రింది వాటిని ఎనేబుల్ చేసింది.భారతదేశంలో 3 వ అతిపెద్ద ట్రాక్టర్ బ్రాండ్ స్థానాన్ని దృఢంగా పొందనున్న కంపెనీ ప్రపంచంలోనే అతిపెద్ద ట్రాక్టర్ మార్కెట్.. కంపెనీ ఇప్పటికే 5 సంవత్సరాల కాలపరిమితిని ప్రారంభించింది.వారంటీ,ట్రాక్టర్ ధరలను దాని వెబ్ సైట్ లో ప్రదర్శించడం,ఇది వాటిని ఉంచుతుంది.తమ వ్యవసాయంలో సోనాలికా నమ్మకమైన భాగస్వామిగా ఉన్నందుకు ఎల్లప్పుడూ ఉత్సాహంగా ఉన్నారు.ప్రయాణం.కొత్త బెంచ్ మార్క్ పనితీరుపై తన ఆలోచనలను పంచుకున్న రామన్ మిట్టల్,ఇంటర్నేషనల్ ట్రాక్టర్స్ లిమిటెడ్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ మాట్లాడుతూ.. 11,656 అద్భుతమైన ప్రదర్శనతో మా %ఖీడచ39బీ%25 ప్రయాణాన్ని ప్రారంభించినందుకు సంతోషంగా ఉంది.ఏప్రిల్ 24 లో మొత్తం ట్రాక్టర్ అమ్మకాలు మార్కెట్ వాటా లాభంతో ఉన్నాయి. మన అడ్వాన్స్డ్ హెవీ డ్యూటీ ట్రాక్టర్ సిరీస్ లు నిరంతరం రైతులను కొత్త ప్రపంచం వైపు నడిపించాయి.అవకాశాలు,అందుకే మనం ఈ రోజు



సగర్వంగా 15o లక్షల రైతు కుటుంబంగా ఉన్నాము.అంతేకాకుండా ఎల్ నినో ప్రభావం బలహీనపడి సాధారణం కంటే ఎక్కువగా కొనసాగుతోంది.వచ్చే ఏడాది రుతుపవనాల అంచనాలు, జలాశయాలు పుంజుకునే అవకాశం సాధారణ స్థాయికి వేగంగా చేరుకోవడం, తరువాత ఆరోగ్యకరమైన గిరాకీని సృష్టించాలి.ఏడాదిలో.. అపరిమితమైన అవకాశాలతో నిండిన సంవత్సరంతో, మేము ఇప్పుడు ఉన్నాము2025 ఆర్థిక సంవత్సరంలో రైతును పెంచడం కొరకు కొత్త ఉత్పత్తులను ప్రారంభించడానికి మరింత కృషి చేస్తున్నాము.

# రంజిత్ రెడ్డిని భారీ మెజార్టితో గెలిపిస్తాం

**– కాంగ్రెస్ యువ నాయకులు వెంకటేష్ బాబు**

**చేవెళ్ల మే 10 (ప్రజా జ్యోతి):**
పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ గడ్డం రంజీత్ రెడ్డి గెలుపు కోసం కాంగ్రెస్ నాయకులు ముమ్మర ప్రచారం నిర్వహిస్తున్నారు. రంజిత్ రెడ్డి గెలుపే లక్ష్యంగా చేవెళ్ళ మండలం అంతారం గ్రామంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారం భాగంగా యువ నాయకుడు వెంకటేష్ బాబు ప్రజా జ్యోతి ప్రతినిధితో మాట్లాడుతూ%ౌ% పార్లమెంటు ఎన్నికల్లో రంజిత్ రెడ్డిని



భారీ మెజార్టీతో గెలిపిస్తామన్నారు. ఆయన గెలుపు కోసం శక్తివంచన లేకుండా పని చేస్తామన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల కంటే ఎక్కువ మెజారిటీ అందిస్తామన్నారు. డా.గడ్డం రంజిత్ రెడ్డి సేవా గుణం కలిగిన వ్యక్తి అని నిత్యం ప్రజలతో ఉంటూ పిలిస్తే పలికే మచ్చలేని నేత అన్నారు. వ్యాపార రంగాన్ని వదిలి ప్రజలకు సేవ చేయడానికి రాజకీయాల్లోకి వచ్చాడన్నారు.అనతి కాలంలోనే అందరికి ఆత్మీయుడై ప్రజలకు దగ్గరయ్యాడన్నారు. చేవెళ్ల పార్లమెంట్ ప్రజలకు రంజిత్ రెడ్డికి విడదీయలేని బంధం ఏర్పడిందన్నారు. చేవెళ్లలో క్రీడా మైదానని సొంత డబ్బులు బాగు చేయించారన్నారు.అదేకకుండా సొంత ఖర్చులతో ఆరోగ్య రథం ఏర్పాటుచేసి గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్నరన్నారు. ప్రజలు ఆపదలో తన ఇంటి తలుపు తడితే తోచిన రీతిన ఆర్థిక సాయం అందిస్తూ పెద్దన్న పాత్ర పోషిస్తున్నారు అన్నారు. ఎంపీగా ఈ ప్రాంత అభివృద్ధి కోసం పాటుపడుతూ... ప్రజలకు ఎంతో సేవ చేశారన్నారు. చేవెళ్ల లో రంజిత్ రెడ్డికి భారీ మెజార్టీ అందించి గెలిపించాలని ప్రతి ఒక్కరిని కోరారు.

# కాంగ్రెస్ నాలుగు నెలల పాలనలోనే నలభై ఏళ్ళ నరకం

**మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్**
**తెలంగాణకు కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ కు శ్రీరామరక్ష**
**మూడో వార్డ్ కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్**
**తిమ్మాపూర్ చౌరస్తా,చేగూర్ రోడ్డులో గడప గడపకూ ప్రచారంలో గులాబీ జోష్**

**కొత్తూరు మే 10 (ప్రజా జ్యోతి)**
నాలుగు నెలల పాలనలోనే ప్రజలకు నలభై ఏళ్ళ నరకాన్ని చూపించిన పాపం కాంగ్రెస్ పార్టీది అని మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్,కోస్గి శ్రీనివాస్ విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని తిమ్మాపూర్ చౌరస్తా,చేగూర్ రోడ్డులో గడప గడపకు ప్రచారాన్ని వేగవంతం చేస్తూ



కేడర్లో జోష్ నింపుతున్నారు.ప్రస్తుత పాలనలో తమ ఎదుర్కొంటున్న కరెంటు కష్టాలు,గత ప్రభుత్వ పథకాలు ఆగిపోవడంతో పడుతున్న ఇబ్బందులు చెప్పుకుని గ్రామస్తులు వాపోయారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కేసీఆర్ ప్రభుత్వ హయాంలో జరిగిన సంక్షేమం, అభివృద్ధిని వివరించారు.అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా కోట్లాది రూపాయలను ఖర్చు చేసిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానికే దక్కిందన్నారు.తెలంగాణలోని వనరులు దోపిడీకి గురికాకుండా ఉండాలంటే పెద్దదిక్కు బీఆర్ఎస్ అని ప్రజలు ఇప్పటికే గ్రహించారనిఅన్నారు.కాంగ్రెస్ అబద్ధపు వాగ్దానాలు నమ్మి ఒకసారి మోసపోయిన ప్రజలు మరోసారి నమ్మేందుకు సిద్దంగా లేరని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ డోలి రవీందర్,కౌన్సిలర్ సోమ్లా నాయక్,అనిత శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గోవింద్ రెడ్డి,ఓం ప్రకాష్ చారి,వీరమని శ్రీను ముదిరాజ్,రవి నాయక్,శ్రీను చారి,బండి శ్రావణ్,కుమార్,మున్సిపాలిటీ బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు కోస్గి యాదయ్య, ప్రమోద్,ప్రకాష్,గోపి, నరసింహ గౌడ్,పి శ్రీనివాస్ గౌడ్,వెంకటేష్,గండేటి సాయి కిరణ్,రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# కారు గుర్తుకు ఓటు వేయండి కాసాని జ్ఞానేశ్వర్ రావును గెలిపించండి...

కార్పొరేటర్ మాధవరం గోజాదేవి రంగారావు..

**కూకట్ పల్లి, మే 10 (ప్రజా జ్యోతి) :**
తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బిఆర్ఎస్ పార్టీ హయాంలో ఎంతో అభివృద్ధి జరిగిందని ప్రజలు జరిగిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు అన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం ఆర్కే స్ట్రీట్ వివేకానంద నగర్ కాలనీలో నిర్వహించిన ఇంటింటి ఎన్నికల ప్రచారానికి ముఖ్య అతిథి కార్పొరేటర్ రోజా రంగారావు పాల్గొని



ఇంటింటికి తిరిగి కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. కాలనీ అధ్యక్షులు జనంపల్లి పురంధర్ రెడ్డి, కార్యదర్శి ఆర్ రామచంద్ర రావు, యూత్ అధ్యక్షులు ఆర్ కార్తీక్ రావు, కమిటీ సభ్యులు శ్రీధర్, సూర్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, జి ప్రసాద్, వెంకటేశ్వరరావు, కిషోర్, మూర్తి, రవి కిరణ్, సత్యనారాయణ, లక్ష్మీనారాయణ, సూరిబాబు, వెంకటేశం, చంగల్ రెడ్డి, రాఘవేందర్ తదితరులు పాల్గొని కాలనీలో ఇంటింటికి తిరిగి ఓట్లు వేయాలని కోరారు. ఈ సందర్భంగా పురందరెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ రోజా దేవి ఆధ్వర్యంలో కాలనీలో సిసి రోడ్లు, మంచినీటి పైప్లైన్లు, విద్యుత్ స్తంభాలు, వీధిలైట్లు తదితర అభివృద్ధి పనులు ఎమ్మెల్యే, కార్పొరేటర్ ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్మాణము అయ్యాయని కాలనీవాసులకు ఓటర్ మహాశయులకు తెలియజేశారు. కావున ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ కారు గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.

## కాంగ్రెస్ పార్టీ మైనార్టీలకు, బడుగు, బలహీన వర్గాలకు అండగా ఉంటుంది....

**కూకట్ పల్లి, మే 10 (ప్రజా జ్యోతి)**
శేరిలింగంపల్లి నియోజకవర్గ కూకట్ పల్లి డివిజన్ గొట్టిముక్కల వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో దినబందు కాలనీ నాయకులు దత్తులూరి అశోక్ నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులలో మల్లేష్, రవీందర్ చారి, నర్సింహ రావు, శ్రీనివాస్,



రోహిత్, హరీష్ కుమార్, శివ దస్తగిరి,గోపాల్ రెడ్డి, మురళీధర్ రెడ్డి, మణికంఠ, మధు, చంద్రం, నవీన్, శేఖర్, ప్రవీణ్ సాయి, జానీ, ఆకాష్, అక్షయ్, అమర్, సోను, మోసయ్య, అశోక్,కిరణ్, శ్రీనివాస్ చారి, ఫక్రుద్దీన్, వీరభద్రం, రాకేష్, గణేష్, స్వరూప్, వాసు, నవీన్ కి శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రజల ఆశీర్వాదం ఈసారి బలంగా ఉందని,శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని మెజార్టీ సాధిస్తుందని అన్నారు. ఎంపీ గెలుస్తే మరింత అభివృద్ధి చేసుకొనే అవకాశం ఉందని అన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో సిటీకి అనుకోని ఉన్న శేరిలింగంపల్లి అభివృద్ధికి నోచుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటామని, ప్రభుత్వం నుంచి భారీగా నిధులు తీసుకువచ్చి నియోజకవర్గంలోని అన్ని డివిజన్లను అభివృద్ధి చేస్తామని అన్నారు. అందుకు కార్యకర్తలు సిఫాయిల్లా పనిచేలాని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు నల్ల సంజీవ రెడ్డి, కృష్ణ ముదిరాజ్, శివ, పరుశురాం, మోహన్ రావు, ఆవుల రాజు, విష్ణు, ఘట్టం సునీల్, దశరథ్, రఘు, విట్ఠల్ తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి, సంక్షేమం

- మున్సిపల్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దేవిడి వేణుగోపాల్ రెడ్డి
- చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి
- విస్తృతంగా ఇంటింటా పార్లమెంట్ ఎన్నికల ప్రచారం

**ఇబ్రహీంపట్నం, మే 10 (ప్రజాజ్యోతి):** పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం పెద్ద అంబర్పేట్ మున్సిపల్ పరిధిలోని తట్టిఅన్నారం, జీవీఆర్ కాలనీలలో మున్సిపల్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దేవిడి వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోరుతూ గడపగడపకు ప్రచారాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీతోనే



సంక్షేమ పాలన సాధ్యమవుతుందని కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ఆరు గ్యారెంటీల సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించడంతోపాటు కాంగ్రెస్ బ్యాలెట్ నమూనాను ఓటర్లకు వివరించారు. అనంతరం వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ... బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక పథకాలను అందుబాటులోకి తీసుకువచ్చిందని అన్నారు.
పార్లమెంట్ ఎన్నికలు ముగిశాక అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. ఎన్నికల కోడ్ రావడంతో సంక్షేమ పథకాలకు కొంత ఆలస్యం జరిగిందన్న మాట వాస్తవమేనని అన్నారు. బీజేపీ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. మతాల మధ్య చిచ్చు పెడుతున్న బీజేపీని తరిమికొట్టేందుకు ప్రజలందరూ సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్.. ప్రజల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని పదేళ్లు అధికారంలో ఉండి కేసిఆర్ ప్రభుత్వం ప్రజలను నిలువునా మోసం చేసిందని మండిపడ్డారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డికి మద్దతుగా ప్రతి ఒక్కరు హస్తం గుర్తుకు ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో మాజీ టీపీసీసీ అధికార ప్రతినిధి చాడ లోకెందర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుదర్శన్, జగన్ రెడ్డి, ఆదమ్ షఫీ, ఎండీ రియాసత్, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆశ్వక్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ నాయకత్వంలోనే మైనార్టీలకు సంక్షేమం...

ఆల్విన్ కాలనీ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు జిల్లా గణేష్...

**కూకట్ పల్లి, మే 10 (ప్రజా జ్యోతి) :**
తెలంగాణ రాష్ట్రంలో మైనార్టీలకు అనేక విధాలుగా కెసిఆర్ న్యాయం చేశాడని ఆల్విన్ కాలనీ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు జిల్లా గణేష్



అన్నారు. నియోజకవర్గం పరిధి అల్విన్ కాలనీ డివిజన్ లో గల మజిత్ ప్రాంగణమలో అరేకపూడి గాంధీ ఆదేశాలతో శుక్రవారం నమాజ్ అనంతరం మైనారిటీ సోదరులను కలిసి చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కసాని జ్ఞానేస్వర్ కారు గుర్తుకు ఓటువేసి గెల్పించమని మైనారిటీ బిఆర్ఎస్ అధ్యక్షులు శర్ఫుద్దీన్ , కాసినాథ్ యాదవ్, శ్రీనివాస్ తో కలిసి జిల్లా గణేష కారు గుర్తుకు ఓటు వేసి కాసాని జ్ఞానేశ్వవర్ రావు ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వంలో మైనారిటీ సోదరులలకు రంజాన్ తోపా , మజిత్ కమిటీ లకు, ఇఫ్తర్ విందులకు సహాయం, షాది ముబారక్ తదితర కార్యక్రమాలను దిగ్విజయంగా ముందుకు తీసుకెళ్లిన ఘనత బిఆర్ఎస్ పార్టీదే అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇవన్నీ విస్మరించి మైనారిటీ సోదరుల మనోభావాలను దెబ్బతీసే విదంగా ఉందని వారు అన్నారు. కావున ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓటు రూపంలో తగిన గుణపాఠం ప్రజలే చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో జాన్, జగదీష్, లల్లన్ పజల్, రమేష్, రాములు గౌడ్, సాయి గౌడ్, రవి, వీరేశ్, హరీష్, వంశీ, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే ప్రజా సంక్షేమం

- కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని భారీ మెజార్టితో గెలిపించండి
- టీపీసీసీ ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ సున్నపు వసంతం

**చేవెళ్ల మే 10(ప్రజా జ్యోతి):**
చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలో బిజెపి,బిఆర్ఎస్ పార్టీలను ఓడించి కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని గెలిపించి చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండాను ఎగరవేయాలని టీపీసీసీ ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ సున్నపు వసంతం అన్నారు. శుక్రవారం సున్నపు వసంతం మండల కేంద్రంలో ప్రజా జ్యోతి ప్రతినిధితో మాట్లాడుతూ....చేవెళ్ల పార్లమెంట్లో కాంగ్రెస్ కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలను



వివరించాలన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో ఆరు గ్యారంటీలను రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలు చేసుకున్నామన్నారు. రాష్ట్రంలో దేశంలో ప్రజా పాలన కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమవుతుందని అన్నారు. ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని బీజేపీ పార్టీ గత పది సంవత్సరాల కాలంలో ఈ దేశానికి రాష్ట్రానికి చేసింది ఏమి లేదన్నారు. బిజెపి పాలనలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, దళితుల మీద దాడులు పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేసి బడా పెట్టుబడిదారులకు అప్పనంగా అమ్మేస్తూ భద్రత లేకుండా చేస్తుందని విమర్శించారు. రాష్ట్రంలో కెసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ,బిఆర్ఎస్ నాయకులకు బుద్ధి చెప్పాలని అన్నారు. రంజిత్ రెడ్డి చేవెళ్ల ప్రాంత ప్రజలకు సన్నిహితునిగా ఆపదలో ఉన్నవారికి అండగా గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉచితంగా ఆరోగ్య రథం ద్వారా వైద్య సేవలు అందించి అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారని గుర్తు చేశారు. కావున చేవెళ్ల ప్రాంత అభివృద్ధి రంజిత్ రెడ్డితోనే సాధ్యమని చేవెళ్ల పార్లమెంట్ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసుకోవడానికి చెయ్యి గుర్తుకు ఓటేసి రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ఉచిత బస్సు తప్ప... అంతా ఉత్తిదే

**తొమ్మిదో వార్డ్ కౌన్సిలర్ మాదారం నరసింహా గౌడ్**
**కాంగ్రెస్ దుష్ట పరిపాలనలో హామీలేవి నెరవేరవు**
**మన్నె శ్రీనివాస్ రెడ్డి గెలుపు పాలమూరు అభివృద్ధికి మలుపు**
**మున్సిపాలిటీలో జోరుగా బిఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం**

**కొత్తూరు మే 10 (ప్రజా జ్యోతి)**
ఉచిత బస్సు తప్ప... అంతా ఉత్తిదే అని తొమ్మిదో వార్డ్ కౌన్సిలర్ మాదారం నరసింహ గౌడ్ అన్నారు.పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కొత్తూరు మున్సిపాలిటీ 9వ వార్డులో కౌన్సిలర్ మాదారం నరసింహ గౌడ్,బిఆర్ఎస్ నాయకులు కలిసి ఎన్నికల ప్రచారం జోరుగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాష్ట్రంలో ప్రజలకు అన్ని సంక్షేమ పథకాలు అందాలంటే లోక్ సభ ఎన్నికలలో బిఆర్ఎస్ ని గెలిపించాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ పాలనలో రైతులు నష్టపోతున్నారని కాంగ్రెస్ దుష్ట పరిపాలనలో ఉచిత బస్సు తప్ప ఇతర హామీలేమి అమలు కావడం లేదని ఉచిత బస్సు పథకంతో ఆటో రిక్షా కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు.అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు. కాంగ్రెస్ కుట్రలు తెలిసిన మనకు బిఆర్ఎస్ శ్రీరామరక్ష అన్న విషయం ఇప్పుడు తెలంగాణ ప్రజలు గుర్తిస్తున్నారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ హాయంలో నీళ్లు నిధులు నియామకాలకు ఎలాంటి లోటు లేకుండా ప్రభుత్వం సాఫీగా సాగిందన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎరుకలి విష్ణుమూర్తి, సత్యం,శ్రీశైలం,నట్కో విష్ణు, యాసిన్, తదితరులు పాల్గొన్నారు.



# బూర నర్సయ్య గౌడ్ ను అఖండ మెజారిటీతో గెలిపించాలి

మచ్చలేని నాయకుడు బూర నర్సయ్య గౌడ్

గౌడ, కల్లుగీత వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు అయిలి వెంకన్న గౌడ్

బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సుగూరి దుర్గయ్య గౌడ్

బూర నర్సయ్య గౌడ్ కు సంపూర్ణ గౌడ్,కల్లుగీత వృత్తిదారుల సంఘాల సంపూర్ణ మద్దతు

**ఇబ్రహీంపట్నం, మే 10 (ప్రజాజ్యోతి) :** భువనగిరి పార్లమెంటు బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ ను అఖండ మెజారిటీతో గెలిపించాలని గౌడ, కల్లుగీత వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు అయిలీ వెంకన్న గౌడ్ అన్నారు. శుక్రవారం ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ కు గౌడ, కల్లుగీత వృత్తిదారుల సంఘాలు, బీసీ, గీతా కార్మిక సంఘాలు సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ, కల్లుగీత వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు అయిలీ వెంకన్న గౌడ్ మాట్లాడుతూ....భువనగిరి బీజేపీ ఎంపి అభ్యర్థి, మాజీ ఎంపి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ ను ప్రజలు మళ్ళీ ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. గతంలో ఎంపీగా ఉన్నప్పుడు ఎయిమ్స్ ఆస్పత్రి, కేంద్రీయ విద్యాలయాలు, పాస్ పోర్ట్ కేంద్రాలు, జాతీరహదారుల విస్తరణ అభివృద్ధి, గ్రామాల్లో వాటర్ ప్లాంట్లు, సిసి రోడ్లు, మౌలిక సదుపాయాల కల్పనకు ఎనలేని కృషి చేశారని గుర్తు చేశారు. సబ్బండ వర్గాలు, అట్టడుగు వర్గాల కోసం బూర నర్సయ్య గౌడ్ ఎంతో పోరాటం చేశారని గుర్తు చేశారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పుట్టిన జనగాం ప్రాంతం కూడా భువనగిరి నియోజకవర్గంలో రావడం కూడా గొప్ప విషయమన్నారు. ధర్మభిక్షం గెలుపుకు ఎలాగైతే కృషి చేశామో, ఆ దిశగా బూర నర్సయ్య గౌడ్ కు కూడా ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈసారి భూర నర్సయ్య గౌడ్ ను ఎంపిగా గెలిపిస్తే మరోసారి భువనగిరి పార్లమెంట్ మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. మే 13 న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ ను అత్యధిక మెజారిటీతో



గెలిపించాలని ఆయన భువనగిరి పార్లమెంటు ప్రజలను ఆయన కోరారు. సమావేశంలో బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు దుర్గయ్య గౌడ్, కల్లుగీత సంఘం జిల్లా అధ్యక్షులు తాళ్ళ శ్రీశైలం గౌడ్, బీసీ రచయిత సంఘం అధ్యక్షులు బైరు శేకర్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి గూటికి చేవెళ్ల మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్

- మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మిట్ట వెంకట రంగా రెడ్డిని పార్టీలోకి ఆహ్వానించిన ఎంపీపీ
- మిర్జగూడ కేసారం గ్రామాల నుంచి బిజెపిలోకి భారీగా చేరికలు

**చేవెళ్ల మే 10 (ప్రజా జ్యోతి):**
చేవెళ్ల మండలంలో బిజెపి పార్టీలోకి వలసల జోరు కొనసాగుతూనే ఉంది.చేవెళ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మిట్ట వెంకట రంగారెడ్డి చేవెళ్ల ఎంపీపీ మల్గారి విజయలక్ష్మి రమణారెడ్డి, మండల అధ్యక్షుడు పాండు రంగారెడ్డి మండల ప్రధాన కార్యదర్శి అత్తేలి అనంత్ రెడ్డి ఆధ్వర్యంలో





శుక్రవారం బిజెపి పార్టీలో చేరారు. ఎంపీపీ బిజెపి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మిట్ట రంగారెడ్డి మాట్లాడుతూ... దేశ ప్రధాని నరేంద్ర మోడీ తోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీ రెండు కుటుంబ పార్టీలేనన్నారు. కుటుంబ పార్టీలో ఉండలేక పార్టీ మారవలిసిన వచ్చిందని వారు వెల్లడించారు. బిఆర్ఎస్ పార్టీలో కష్టపడి పని చేసిన వారికి తగిన గుర్తింపు లేదని ఆ పార్టీ కుటుంబానికే పరిమితమైందన్నారు.

ఇంతకాలం బిఆర్ఎస్ పార్టీలో ఉంటూ... పార్టీ కోసం నాయకుల గెలుపు కోసం ఎంతో కష్టపడి పని చేశానన్నారు. మోడీ పాలనలో దేశ రక్షణ సామాజిక వర్గాల అభ్యున్నతి కోసం బిజెపి పార్టీ కృషి చేస్తుందన్నారు. సామాజిక వర్గాలకు సమ న్యాయం చేయాలనే సంకల్పంతో బిజెపి పార్టీలో చేరానన్నారు. నాతోపాటు పార్టీలో చేరిన కార్యకర్తల వెన్నంటి ఉంటానని హామీ ఇచ్చారు. మోడీ ప్రభుత్వ పాలనలో పటిష్టమైన దేశ భద్రతకు పెద్దపీట వేస్తూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగుతుందన్నారు. దేశ సంస్కృతి సంప్రదాయాలను గౌరవిస్తూ యేండ్ల నాటి రామ మందిర సమస్య పరిష్కరించి రామ మందిరం నిర్మించిన ఘనత మోడీది అన్నారు. బిజెపి ఎంపీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేస్తానన్నారు. అలాగే చేవెళ్ల మండలం కేసారం మీర్జా గూడ గ్రామస్తులు భారీ సంఖ్యలో బిజెపి పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ రమేష్, మల్గరి వైభవ్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు కృష్ణ గౌడ్, ఇంద్రసేనారెడ్డి, మైపాల్ రెడ్డి, అశోక్, సాయి, ఆయా గ్రామాల బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ వచ్చే రాష్టంలో కరెంటు కష్టాలు తెచ్చే

- బిఆర్ఎస్ అంటేనే సంక్షేమం
- ఆరు గ్యారంటీలు అని అందరిని ఆగం చేశారు
- ప్రజలంతా మరోసారి కెసిఆర్ ని కావాలంటున్రు
- కాసాని జ్ఞానేశ్వర్ ను గెలిపించండి
- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

**చేవెళ్ల మే 10(ప్రజా జ్యోతి):**
కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ప్రజలకు కష్టాలను కరెంటు కోతలను మిగిల్చిందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. శుక్రవారం బిఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ కు మద్దతుగా మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ ఆధ్వర్యంలో తంగడపల్లి మడికట్టు ఖానాపూర్ నాంచేరి ఇంద్రరెడ్డి నగర్ లో స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ... కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ప్రజలకు కష్టాలను రాష్ట్రంలో కరెంటు కోతలను మిగిల్చిందని ఎద్దేవా చేశారు. పదేళ్ల టిఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలో 24 గంటలు కరెంటు ఉండేదని కానీ కాంగ్రెస్ రాగానే కరెంటు కష్టాలు ప్రారంభమయ్యాయి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో గెలవడం కోసం ఆరు గ్యారెంటీలు అని ప్రజలను మాయ చేసి అధికారంలోకి వచ్చారన్నారు. వచ్చిన తర్వాత ఆరు గ్యారెంటీలకు గ్యారెంటీ లేకుండా పోయిందన్నారు. హామీల అమలులో కాంగ్రెస్ విఫలం చెందిందన్నారు. బిఆర్ఎస్ అంటేనే సంక్షేమం అని కెసిఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసుకున్నామని గుర్తు చేశారు. గ్రామాలలో హనుమంతుని గుడి లేని ఊరు లేదు కేసిఆర్ పథకం అందని గడపలేదన్నారు. కానీ కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన పథకాల గురించి ఊసే లేదన్నారు. కేసీఆర్ పాలనలో ప్రజలంతా సంతోషంగా ఉండే వారిని కాంగ్రెస్ పాలన రాగానే ప్రజలకు కష్టాలు వచ్చాయన్నారు. డిసెంబర్ 9న అధికారంలోకి రాగానే రెండు లక్షల రుణమాఫీ చేస్తానని రైతులను మోసం చేశారని ధ్వజమెత్తారు. కెసిఆర్ పాలనలో రైతులు రాజులుగా ఉండేవారన్నారు. కాంగ్రెస్ నాయకులు గ్రామాల్లో వెళ్లి ప్రచారం నిర్వహిస్తుంటే ప్రజలు హామీల గురించి నిలదీస్తున్నారు. ఇప్పటికీ కూడా గ్రామాలలో ప్రజలు మేము కాంగ్రెస్ మాటలకు మోసపోయామని మళ్లీ కెసిఆర్ సారు కావాలని అంటున్నారని అన్నారు. అలాగే బిజెపి నాయకులు 10 ఏళ్లలో తెలంగాణకు ఏమి ఇచ్చారో చెప్పాలన్నారు. రాష్ట్రానికి చేసిన అభివృద్ధిని



చూపించి ఓట్లు అడగాలి అన్నారు. బీసీల ఉద్యమ నాయకుడు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన కాసాని గెలిపించి కెసిఆర్ కు కానుకగా ఇద్దామన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో మొదటి విజయం కాసానిది కావాలన్నారు. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలంతా కాసాని జ్ఞానేశ్వర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు అంజన్ గౌడ్, నరహరి రెడ్డి, వెంకటయ్య, శంకర్, నర్సింలు మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ బ్యాగరీ నరసింహులు, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ నర్సింలు, ఉద్యమ కారుడు శేరి రాజు, గిరిధర్ రెడ్డి, ఏఎంసీ మాజీ డైరెక్టర్ వెంకటేష్, మహేష్, ఎర్రోళ్ల మహేందర్, మద్దెల చింటూ, మండల ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, మండల కార్యదర్శి ఊరడి రాంప్రసాద్, చాకలి రవీందర్, ముడిమ్యల మాజీ ఉప సర్పంచ్ అరిఫ్ మియా, మైనార్టీ మండల నాయకులు అబ్దుల్ గని, బీసీ సెల్ మండల అధ్యక్షుడు రాములు, కౌకుంట్ల మాజీ ఉపసర్పంచ్ ఇనాయత్, అలూరు మాజీ ఉపసర్పంచ్ కసిరే వెంకటేష్, బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు తోట చంద్రశేఖర్, రాజు, కృష్ణ, కుమార్, గడ్డమీది శేఖర్, ఎల్లేష్, ఆయా గ్రామాల బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తం

పేదల సంక్షేమాన్ని కోరేది కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలు ఆలోచించి ఓటు వేయాలి

శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మల్చలం లింగమయ్య

**శంషాబాద్,మే10(ప్రజాజ్యోతి)**
చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని ప్రతి కార్యకర్తకు అండగా ఉంటూ మీతో నడుస్తాం అని శంషాబాద్ మండలం కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మల్చలం లింగమయ్య అన్నారు. శుక్రవారం శంషాబాద్ మండల పరిధిలోని చౌదరిగూడ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ తరపున గడపగడపకు ప్రచారం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ఆశీర్వాదం ఈ సారి కాంగ్రెస్ పార్టీకి బలంగా ఉందని



రాజేంద్రనగర్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని మెజార్టీ సాధిస్తుందని అన్నారు,కాంగ్రెస్ పార్టీ విజయాన్ని ఎవరు ఆపలేరని ధీమా వ్యక్తం చేశారు.
కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలతో పేద ప్రజలకు మేలు జరుగుతుందన్నారు,
రైతులకు ఏకకాలం రెండు లక్షల రుణమాఫీ ఇల్లు లేని పేదవాడికి ఐదు లక్షల సహాయంతో ఇందిరమ్మ ఇల్లు వంటి సంక్షేమ పథకాలు అందించడం కోసం ప్రాణాలికలు సిద్ధం చేస్తున్నారు పేదల సంక్షేమం కోసం ఆలోచించే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.ఈ కార్యక్రమంలో, దేవేందర్, సుమన్ రావు,వెంకటేష్, విజయ్,మరియు తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మోడీ నీకు "డీకే" చరిత్ర తెలియదా..?

**దొంగలు ఎవరో.. గజ దొంగలు ఎవరో తెలుసుకొని రావాలి..**

**పాలమూరు తులసి వనంలో గంజాయి మొక్కలు**

**షాద్ నగర్ చౌరస్తాలో బ్యాలెట్ బాక్స్ ఏర్పాటు చేద్దామా..?**

**నా తప్పయితే ముక్కు నేలకు రాస్తా.. మీది తప్పైతే నాలుగు కోట్ల ప్రజలకు క్షమాపణ చెప్పండి**

**ప్రధాని మోడీకి రేవంత్ రెడ్డి సవాల్**

**దేవుడు పేరుతో పోలింగ్ బూతుల్లో బిచ్చం ఎత్తుకుంటున్నారు**

**కల్తీ కల్లు, దొంగసారా, కాంట్రాక్టులు, కమిషన్ల పేరుతో దోచుకున్నది ఎవరో..?**

**బిడ్డ బెయిల్ కోసం పాలమూరును తాకట్టు పెట్టిన కేసీఆర్**

**చెప్పిన సమయానికి ముందుగానే రైతు భరోసా వేశా**

**కేసిఆర్ ముక్కు నేల రాస్తావా..!?**

**త్వరలోనే సిద్దిపేటకు పట్టిన శనేశ్వర రావు పీడ విరగడవుతుంది**

**ఆగస్టు 15 తర్వాత మామా, అల్లుళ్ల సంగతి చెబుతా**

**షాద్ నగర్ "రోడ్డు షో" లో బిజెపి, బిఆర్ఎస్ ల తీరుపై సీఎం రేవంత్ రెడ్డి ధ్వజం**






**షాద్ నగర్, మే 10(ప్రజాజ్యోతి):** ప్రధానమంత్రి మోడీ, డీకే కుటుంబ చరిత్ర ఏంటో తెలుసుకుని పాలమూరు గడ్డపై కాలు మోపి ఉంటే బాగుండేదని, ఆయన పాలమూరు జిల్లాకు వచ్చి మాట్లాడిన మాటలు నన్ను చాలా బాధపెట్టాయనీ, దొంగలు ఎవరో ? గజదొంగలు ఎవరో? తెలుసుకోకుండా వాళ్లనే పక్కన కూర్చోబెట్టుకొని ప్రధాని మోడీ మాట్లాడిన తీరు బాధాకరమని తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో మహబూబ్ నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్లా వంశీ చంద్ రెడ్డి తరఫున శుక్రవారం రోడ్డు షో నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో జరిగిన రోడ్డుషోకు కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీ చంద్ రెడ్డి తదితర స్థానిక నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టణ మెయిన్ రోడ్డులో రోడ్డుషో నిర్వహించి స్థానిక చౌరస్తాకు చేరుకున్నారు. ఈ సందర్భంగా రోడ్డుషోను ఉద్దేశించి రేవంత్ రెడ్డి ప్రసంగిస్తూ.. పాలమూరు తులసి వనంలో గంజాయి మొక్కలా పెరిగిన "డీకే కుటుంబం" గురించి గద్వాల గడిలో జరిగిన అన్యాయాల గురించి ప్రధాని మోడీ తెలుసుకోకుండా పాలమూరు గడ్డపై అడుగుపెట్టడం శోచనీయమని అన్నారు. కల్తీకల్లు, దొంగసారా, కాంట్రాక్టులు, కమిషన్లు, కంకర వ్యాపారం ఇంకా ఎన్నో చీకటి వ్యాపారాలు చేస్తున్న డీకే చరిత్ర గురించి తెలుసుకోకుండా వాళ్ళని పక్కన పెట్టుకుని నన్ను విమర్శించడం ప్రధానికి తగదని హితవు పలికారు. షాద్ నగర్ అంబేద్కర్ చౌరస్తా సాక్షిగా మోడీకి సవాల్ చేస్తున్నా.. ఎవరి చరిత్ర ఏమిటో బ్యాలెట్ బాక్స్ నిర్వహిద్దామని డిమాండ్ చేశారు. డీకే చరిత్రను, నా చరిత్రను బ్యాలెట్ బాక్స్ లో ప్రజల మధ్యలో పెట్టి తేల్చుకుందామని దమ్ముంటే ప్రధాని ముందుకు రావాలని సవాల్ విసిరారు. గుజరాత్ రాష్ట్రం పెట్టుబడులకు స్వర్గధామంలా ఉండాలని తెలంగాణ మాత్రం మతకల్లోలాలో ఆర్థిక ప్రగతి నాశనం కావాలనే ఉద్దేశంతో గుజరాత్ బ్యాచ్ కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. పాలమూరు గడ్డపై పార్లమెంటు స్థానాలు కాంగ్రెస్ ఓడిపోతే తద్వారా తనను అపఖ్యాతి పాలు చేసేందుకు కడుపులో కత్తులు పెట్టుకొని డీకే తిరుగుతున్నారంటూ తీవ్రంగా స్పందించారు. డీకే కుటుంబానికి రాజకీయ జీవితాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని కాదని పూటకో పార్టీ మార్చి కడుపులో విషం నింపుకొని 70 ఏళ్ల తర్వాత పాలమూరు బిడ్డ ముఖ్యమంత్రి అయితే జీర్ణించుకోకుండా శత్రువులతో చేతులు కలిపి తన ప్రభుత్వాన్ని కూలదయడానికి ప్రయత్నం చేస్తున్నారని డీకే పై మండిపడ్డారు. గత 70 ఏళ్లలో పాలమూరుకు ఎలాంటి న్యాయం జరగలేదని ఇప్పుడు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ముందుకు సాగుదాం అనుకుంటే డీకే అరుణ లాంటి వాళ్ళు కాళ్లకు అడ్డం పడుతున్నారని అన్నారు. ప్రధాని మోడీ పాలమూరు జిల్లాకు వచ్చి ఏం ఒరగపెట్టారని ప్రశ్నించారు. పాలమూరు ఎత్తిపోతలకు జాతీయ హోదా ఇచ్చారా? లేక లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టుకు హామీ ఇచ్చారా.. ? భీమ నెట్టెంపాడు సంగంబండ తదితర ప్రాజెక్టులకు ఏదైనా మేలు చేశారా..? అని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. పాలమూరు గడ్డపై అడుగు మోపిన మోడీ ఈ పాలమూరు జిల్లాకు ఏం చేశారో? ఎలాంటి హామీ ఇచ్చారో ? ఒకటైనా చెప్పాలని రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు.

వెనుకబడ్డ ప్రాంతానికి వచ్చిన మోడీ ఏలాంటి భరోసా ఇవ్వకుండా తనపై నిందలు వేసి వెళ్లడం విచారకరమని రేవంత్ రెడ్డి అన్నారు. దొంగలను పక్కన కూర్చోబెట్టుకుని అబద్ధాలు మాట్లాడిన మోడీ కుట్ర రాజకీయాలను పాలమూరు బిడ్డలు గమనిస్తున్నారని అన్నారు. పాలమూరు జిల్లాలో కల్లు, ఇసుక, మట్టి, కంకర, గాలి, నీరు, చెట్టు, చేమ, పుట్ట దేనిని వదలకుండా సర్వం దోచుకున్న డీకే అవినీతి చరిత్రను మోడీ గుర్తించాలని హితవు పలికారు. నారాయణపేట సభలో చీడపీడలను పక్కన పెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం పై అక్కసు వెళ్లగకడం సరికాదన్నారు. డీకే చరిత్ర వివరాలు అడిగితే తను ఆధారాలతో సహా చెప్పే వాడినని అన్నారు. నిజాలు నిరూపిస్తే పాలమూరు బిడ్డలకు మోడీ క్షమాపణ చెబుతారా? అని అన్నారు.

తులసి వనం లాంటి పాలమూరులో గంజాయి గడీలు చీకటి ఒప్పందాలు చేసుకున్నాయని, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, బిజెపి గురించి సీఎం రేవంత్ రెడ్డి ప్రస్తావించారు. కెసిఆర్ తన బిడ్డ కవిత బెయిల్ కోసం పాలమూరు పార్లమెంటు రెండు స్థానాలను బిజెపికి పణంగా పెట్టారని అన్నారు. ఈ ఎన్నికల్లో బిజెపికి బీఆర్ఎస్ ఓట్లు వేసే విధంగా ఒప్పందం కుదిరిందని అన్నారు. ఈ వేదిక నుండి విజ్ఞప్తి చేస్తున్నా టిఆర్ఎస్ కార్యకర్తలారా వాస్తవాలు గ్రహించండి, బిడ్డ బేయిలు కోసం బీఆర్ఎస్ పార్టీని బిజెపికి పణంగా పెడుతున్నారని, బిజెపి గెలిస్తే రాష్ట్రంలో మతోన్మాదం పెచ్చుమిరిపోతుందని, పెట్టుబడులు గుజరాత్ కు, అల్లర్లు తెలంగాణకు మిగులుతాయని అన్నారు.

గుజరాత్ నాయకుల కుట్రలను తెలంగాణ ప్రజలు కనిపెట్టాలని సూచించారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ నాయకులు బిజెపికి ఓటేస్తే వచ్చే స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ నాయకులకు భవిష్యత్తు ఉండదని హెచ్చరించారు. ప్రజలు చీకొడతారని అన్నారు.

పల్లెంలో దేవున్ని పెట్టి బిజేపి పోలింగ్ బూత్ ల్లో ఓట్లను బిచ్చం ఎత్తుకుంటున్నారని ఇంతకు మించిన దౌర్భాగ్యం ఏముందని రేవంత్ రెడ్డి అన్నారు. ఎన్నికల సందర్భంగా శ్రీరామనవమి, హనుమాన్ జయంతి వేడుకలను తామే కనిపెట్టి చేసినట్టు వ్యవహరిస్తున్నారని బిజెపి పై రేవంత్ మండిపడ్డారు. మన తాత ముత్తాతలు శ్రీరామనవమి హనుమాన్ జయంతిలు మైసమ్మ పోచమ్మ పండుగలు చేయలేదా అని ప్రశ్నించారు. జహంగీర్ పీర్ దర్గాకు మేకపోతులను బలి ఇవ్వలేదా ?అన్నారు. హిందూ ముస్లిం భాయ్ భాయ్ అంటూ సామరస్యంతో బతుకుతున్న తెలంగాణలో మతచిచ్చు రేపుతున్న బిజెపి నుండి ప్రజలు జాగ్రత్త వహించాలని అన్నారు. తెలంగాణలో మత విద్వేషాలు రెచ్చగొట్టి పెట్టుబడులు తెలంగాణకు రాకుండా గుజరాత్ గ్యాంగ్ కుట్ర చేస్తోందని ఆరోపించారు. దేవుడు గుడిలో ఉండాలని భక్తి గుండెల్లో ఉండాలని, వారే నిజమైన హిందువులని మతసామరస్యాన్ని కాపాడే వారని ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకునే వారని అన్నారు. వంశీచంద్ రెడ్డిని ఎంపీగా గెలిపిస్తే పాలమూరు ప్రజల తరపున సిపాయిలా నిలబడతాడని, డీకే అరుణను గెలిపిస్తే ఢిల్లీ సుల్తానుల వద్ద పాలమూరు ప్రజల పౌరుషాన్ని తాకట్టు పెడతారని విమర్శించారు.

### జుమ్మెరాత్ బజారుకు "కారు"

కరీంనగర్ నుండి పాలమూరు వలస వచ్చిన కేసీఆర్ ను పాలమూరు ప్రజలు పల్లకిలో పార్లమెంటుకు పంపించి తెలంగాణ ఇప్పించారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గత పది ఏళ్లలో ముఖ్యమంత్రిని చేసిన పాలమూరు ప్రజలకు కేసిఆర్ ఒరగబెట్టింది ఏమీ లేదని విమర్శించారు. పదేళ్లుగా జరిగిన అన్యాయాలపై ఉద్యమించి పాలమూరు బిడ్డగా ముఖ్యమంత్రి అయ్యానని, 100 రోజులు గడిచిన ప్రభుత్వంపై కేసీఆర్, బిజెపి నేతలు ప్రభుత్వాన్ని కూలదోసె విధంగా మాట్లాడుతున్నారని అన్నారు. బిడ్డ బెయిల్ కోసం పాలమూరు జిల్లాను పణంగా పెట్టిన కేసీఆర్ ను ఆగస్టు 15 తర్వాత వదిలే ప్రసక్తే లేదని అన్నారు. కారు గ్యారేజీకి వెళ్లిందని త్వరలోనే జుమ్మెరాత్ బజారుకు కూడా వెళుతుందని జోస్యం చెప్పారు.

మే 9 వరకే రైతు భరోసా వేస్తానని చెప్పి అంతలోపే వేశానని ఇప్పుడు కెసిఆర్ ముక్కు నేలకు రాస్తారా అని ప్రశ్నించారు. మరోవైపు సిద్దిపేటకు పట్టిన శనేశ్వర రావుకు కూడా త్వరలోనే కనువిప్పు జరుగుతుందని జహంగీర్ పీర్ దర్గా సాక్షిగా ఆగస్టు 15 లోపే రైతు రుణమాఫీ వేస్తానని అన్నారు. పార్లమెంట్ అభ్యర్థి వంశీచంద్ రెడ్డికి లక్ష మెజార్టీ ఇవ్వాలని రేవంత్ రెడ్డి లక్ష పక్కా అంటూ నినాదాలు చేయించారు. స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అడిగిన విధంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని అన్నారు.

చటాన్ పల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి అదే విధంగా స్థానిక మున్సిపాలిటీకి దాదాపు 20 నుండి 30 కోట్ల రూపాయలు నిధులు ఇస్తానని భరోసా ఇచ్చారు. అదేవిధంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు కూడా నిధులు కల్పిస్తానని అన్నారు. శంషాబాద్ వరకు వచ్చే మెట్రోను షాద్ నగర్ వరకు రప్పిస్తానని అన్నారు. శంషాబాద్, షాద్ నగర్ ఇప్పటికే దాదాపు కలిసిపోయాయని ఇదో నగరంగా మార్చుతానని భరోసా ఇచ్చారు. ముదిరాజ్ ప్రజలకు డి నుండి ఏ కేటగిరీలోకి మార్చుతానని, మాల మాదిగలకు ఎస్సీ వర్గీకరణ చేపడతానని అన్నారు. వంశీచంద్ రెడ్డి గెలిస్తే అన్ని పనులు సజావుగా జరిగిపోతాయని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు.

### కాంగ్రెస్ శ్రేణుల్లో జోష్..

షాద్ నగర్ రోడ్ షో తో కాంగ్రెస్ శ్రేణులు ఉత్సాహాన్ని ప్రదర్శించారు. స్థానిక కేశంపేట చౌరస్తా నుండి మెయిన్ రోడ్డు మీదుగా చౌరస్తాకు రోడ్డుషో తో చేరుకున్న అభ్యర్థి వంశీచంద్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ జెడ్పిటిసిలు విశాల, వెంకటరామిరెడ్డి తదితర కాంగ్రెస్ శ్రేణులు ఉత్సాహంగా కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా కండువాలు కప్పుకొన్న మాజీ ఎమ్మెల్యే భీష్మ కిష్టయ్య, మాజీ ఎంపీపీ వన్నాడ ప్రకాష్ గౌడ్, మాజీ జెడ్పిటిసి సాయికృష్ణలు పార్టీలో చేరారు. ప్రసంగం అనంతరం రేవంత్ రెడ్డి తిరుగు ప్రయాణంలో తన వాహనం పైకి ఎక్కి మళ్ళీ రోడ్డుషో ప్రదర్శించారు.

# ఎడ్యూకేషనల్ లీడర్ అవార్డు అందుకున్న విద్య ప్రవీణ్‌పవార్




**ఆర్మూర్(ప్రజాజ్యోతి ఆర్.సి) మే10:** హైదరాబాద్ లోని బంజారా హిల్స్ రాడిసన్ బ్లూ ప్లాజా హాల్ లో టైం టు గ్రో మీడియా వారు నిర్వహించిన 20 వ ఎడ్యుకేషనల్ సమ్మిట్ (విద్య సదస్సు) లో భాగంగా ఆర్మూర్ పట్టణం లోని విద్య హైస్కూల్ అధినేత విద్య ప్రవీణ్ పవార్ కి విద్యా రంగం లో ఉత్తమ సేవలు అందిస్తున్నందుకు ఎడ్యుకేషనల్ లీడర్ అవార్డు ను ప్రదానం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో టైం టు గ్రో మీడియా వ్యవస్థాపకులు మన్మీత్ ఖురణ,తెలంగాణ ప్రభుత్వ మాజీ ముఖ్య కార్యదర్శి అజయ్ మిశ్రా, సిల్వర్ ఓక్ ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్ సీతా మూర్తి, తెలంగాణ రాష్ట్ర ప్రముఖ పాఠశాలల డైరెక్టర్ లు తదితరులు పాల్గొన్నారు.

## బాన్సువాడ నియోజకవర్గంలోని వివిధ గ్రామాలలో ఉపాధి హామీ కూలీల వద్ద పోచారం శ్రీనివాస్ రెడ్డి విస్తృత ప్రచారం



**కోటగిరి, మే 10, ప్రజా జ్యోతి.** బాన్సువాడ నియోజకవర్గంలోని పోతంగల్ మండలంలోని కోడిచెర్ల, హంగార్గా, శుక్రవారం ప్రచారం లో భాగంగా గ్రామాలలో ఉపాధి హామీ కూలీలకు వద్ద వెళ్లి తెలంగాణ ప్రభుత్వం చేసిన అమలు గురించి వివరించారు గ్రామాలలో బి ఆర్ ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి, గాలి అనీల్ కుమార్ గారి గెలుపు కొరకు ఎన్నికల ప్రచారం లో అత్యధిక మెజార్టీ తో గెల్పించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలాల పార్టీ అధ్యక్షులు ఎజాస్ ఖాన్, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దేశ- రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్తోనే సాధ్యం



**రెంజల్ ప్రజా జ్యోతి మే 10 :** రాష్ట్రంలోని ప్రజలకు అభివృద్ధి చెందాలంటే అటు దేశంలో ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంటేనే సాధ్యమవుతుందని మాజీ ఎంపీపీ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మోబిన్ ఖాన్ అన్నారు. రెంజల్ మండల కేంద్రంలోని చెరువులో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని గెలిపించాలంటూ, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి యొక్క నాయకత్వాన్ని బలపరచాలంటే, కాంగ్రెస్ పార్టీకి ' హస్తం' గుర్తుకు ఓటు వేయాలని అన్నారు. ఉపాధి పథకాన్ని కాంగ్రెస్ నిరుపేదల కోసం ఏర్పాటు చేసిందని, అధికారంలోకి రాగానే ఉపాధి కూలీలకు 400 రూపాయల వరకు పెంచుతారని, కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు నిరుపేదలకు, రైతులకు వారి సంక్షేమం కోసం అండగా నిలబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి నాగభూషణ్ రెడ్డి, మాజీ సర్పంచ్ రమేష్ కుమార్, కాంగ్రెస్ నాయకులు ధనుంజయ్, సాయ రెడ్డి, జావిద్, సాయిబాబా గౌడ్, ఇంద్రారెడ్డి, సాయ గౌడ్, శేఖర్, పోచయ్య, శీను, వెంకట్, వేణు, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## సిపిఐ ఎం పార్టీ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బోధన్ మండలంలోని ఏ రాజ్ పల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారం



**కోటగిరి, మే 10, ప్రజా జ్యోతి,** సిపిఐఎం పార్టీ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బోధన్ మండలంలోని ఎర్రాజు పల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారం లో భాగంగా ఇంటింటికి తిరుగుతూ మరియు చెరువులోని ఉపాధి హామీ కూలీల వద్దకు పోయి ప్రచారం చేయటం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ ఎం పార్టీ బోధన్ అసెంబ్లీ నియోజకవర్గం కార్యదర్శి. ఏశాల గంగాధర్. కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ నాయకులు సంజీవరెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా కేంద్రంలో ఉన్న బిజెపి రాష్ట్రంలో ఉన్న టిఆర్ఎస్ టిఆర్ఎస్ పార్టీ ప్రజా సమస్యలను పట్టించుకోవడంలో పరిష్కారం చేయడంలో ప్రభుత్వాలు విఫలమై అందుకని రాష్ట్ర ఎన్నికలలో టిఆర్ఎస్ కు ప్రజలు బుద్ధి చెప్పినారు పార్లమెంటు ఎన్నికల్లో కేంద్రంలో ఉన్న బిజెపికి కూడా బుద్ధి చెప్పి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్ రెడ్డి గారికి ఓటు వేసి గెలిపిస్తారు మరియు కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తదని అన్నారు బిజెపి బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు తమ ఇచ్చిన హామీలను పేటీఎం కూడా అమలు చేయలేదు పేదలకు 15 లక్షలు పాతవి ఇస్తామన్నారు ఇవ్వలేదు సంవత్సరానికి రెండు కోట్లు ఉద్యోగాలు అన్నారు వాటిని ఇవ్వలేదు అలాగే రాష్ట్రంలో టిఆర్ఎస్ టిఆర్ఎస్ ఇంటింటికి ఉద్యోగం అన్నారు ఇవ్వలేదు ప్రతి ఒక్కరికి డబల్ బెడ్ రూమ్ అని వాటిని కూడా ఇవ్వలేదు ఇట్లా అనేక సమస్యలు పరిష్కారం చేయకుండా ప్రజల్ని మభ్యపెట్టి మోసం చేయడం మూలంగా ఈరోజు ప్రజలు ఆ రెండు పార్టీలు నమ్మకుండా కాంగ్రెస్ను నమ్ముతున్నారు కాబట్టి దేశవ్యాప్తంగా ఇండియా కూటమిలో భాగస్వామ్యం అయినటువంటి కాంగ్రెస్ పార్టీని వామపక్ష పార్టీలను ఇతర పార్టీలను ప్రజలు గెలిపించాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం పార్టీ బోధన్ ఏరియా కమిటీ సభ్యులు బాలయ్య కుప్పిరియాల. ఆసరి లింగం. దర్జీ శ్రీనివాస్. లాయర్.గంగారెడ్డి సాయి రెడ్డి విజయ్ తదితరులు పాల్గొన్నారు..

# బీజేపీ తీర్థం పుచ్చుకున్న బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు



**మాక్లూర్,ప్రజాజ్యోతి,మే 10** బిఆర్ఎస్ మాక్లూర్ మండల అధ్యక్షుడు బడుగు సత్యనారాయణ శుక్రవారం బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు.నిజామాబాద్ ఎంపీ అరవింద్ సమక్షంలో ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ..మోదీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం చేసే అభివృద్ధికి ఆకర్షితులై బిజెపి పార్టీ లో చేరడం జరిగిందన్నారు.ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి,ఎంపీ అరవింద్ ద్వారా అభివృద్ధి జరుగుతుందని అందుకే పార్టీ లో చేరినట్లు తెలిపారు.వీరితో పాటు ఒడ్యాట్ పల్లి మాజీ ఉపసర్పంచ్ మహేష్,రాములు,ఇతరులు 50 మంది చేరారు.ఈ కార్యక్రమంలో మదన్ పల్లి ఎంపీటీసీ ఓడ్డేన్న,మాజీ సర్పంచులు సత్యనారాయణ గౌడ్,బొజన్న, తదితరులు పాల్గొన్నారు.

# బసవేశ్వర జయంతి వేడుకలో వంశీచంద్ రెడ్డి



**మహబూబ్ నగర్ మే 10 ( ప్రజా జ్యోతి బ్యూరో )** పట్టణంలో శుక్రవారం నిర్వహించిన శ్రీ మహాత్మ బసవేశ్వర 891వ జయంతి వేడుకలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి పాల్గొని బసవేశ్వరుడి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో కెఎస్ రవికుమార్, ఉమేష్, కార్తీక్, మల్లేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఖాజీపూర్ తండాలో ఇంటింటా ప్రచారం నిర్వహించిన బిఆర్ఎస్ నాయకులు

– మన్నే శ్రీనివాస్ రెడ్డికి మద్దతుగా ఖాజీపూర్ గ్రామంలో ఇంటింటా ప్రచారం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మే10:**నారాయణపేట జిల్లా మద్దూర్ మండలంలోని ఖాజీపూర్ గ్రామంలో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ఆదేశాల మేరకు కోస్గి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వీరారెడ్డి,సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ తోనే ఇంటింటికి సౌభాగ్యం సాధ్యమని బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి బిఆర్ ఎస్ పార్టీ ఎంతో కృషి చేసిందని ఖాజీపూర్ గ్రామ బిఆర్ఎస్ నాయకులు.శుక్రవారం రోజు ఖాజీపూర్ తండా లో గ మహబూబ్ నగర్ ఎంపీ అభ్యర్థి మన్నే శ్రీనివాస్ రెడ్డి,ని అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని ఇంటింటా ప్రచారం.మే 13న కారు గుర్తుకు ఓటు వేసి మన్నెం శ్రీనివాసరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ మమతసాయప్ప,నర్సింహులు,జుట్టు సాయప్ప,జుట్టు వెంకటప్ప,భీమ్ రాజ్,వడ్ల వెంకటయ్య పాల్గొనడం పాల్గొన్నారు.

# కులాంతర వివాహం జరిపించిన సబ్ రిజిస్ట్రార్

– న్యాయవాదుల సమక్షంలో ప్రేమ వివాహం



**అలంపూర్ డివిజన్ ( ప్రజాజ్యోతి) మే10:** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం మానపాడు మండలం చంద్రశేఖర్ నగర్ గ్రామానికి చెందిన షేక్షావలి,నంద్యాల జిల్లా వెలుగోడు మండలానికి చెందిన,మనీషా లకు గద్వాల శుక్రవారం సబ్ రిజిస్ట్రార్ చంద్రశేఖర్ రెడ్డి సమక్షంలో దండలు మార్చుకుని మిఠాయిలు పంచి వివాహం చేసుకొని వివాహ ధృవపత్రాన్ని పొందారు. ఈ కార్యక్రమానికి న్యాయవాది సురేష్ మహారాజ్ హాజరయ్యి నూతన వధూ వరులను ఆశీర్వదించి, సురేష్ మాట్లాడుతూ..సమ సమాజ స్థాపనకు ఏకైక మార్గం కులాంతర వివాహాలతోనే సాధ్యమని అన్నారు.దళిత జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు కాశపోగు జాన్ మాట్లాడుతూ.. భవిష్యత్తులో ఎన్ని కష్టాలు నష్టాలు వచ్చినా ఓర్పు సహనంతో సంసార జీవితం సుఖమంగా సాగి, ఇతరులకు ఆదర్శంగా నిలవాలని నూతన వధూవరులను దీవించారు. కార్యక్రమంలో న్యాయవాది నరసింహులు, ఎల్లప్ప,దస్తగిరి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# భరత్ ప్రసాద్ గెలుపు ఖరారయ్యింది

– భారీమెజార్టీ కోసమే మా ప్రయత్నం

– విజయ సంకల్ప సభ ఏర్పాట్లను పరిశీలించిన కేంద్రమంత్రి డా యల్ మురుగన్



**వనపర్తి జిల్లా ప్రతినిధి, మే 10(ప్రజా జ్యోతి):** నాగర్ కర్నూల్ బీజేపీ ఎంపీ అభ్యర్థి పోతుగంటిభరత్ ప్రసాద్ గెలుపు ఖరారయ్యిందని..భారీమెజార్టీ కోసమే మా ప్రయత్నమని కేంద్రమంత్రి.డా. యల్ మురుగన్ అన్నారు. అభ్యర్థి భరత్ ప్రసాద్ కు మద్దతుగా కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా ముఖ్యఅతిథిగా నిర్వహించబోయే విజయ సంకల్ప సభ ఏర్పాట్లను శుక్రవారం ఆయన పరిశీలించారు.అనంతరం లక్ష్మి కృష్ణ గార్డెన్స్ లో నిర్వహించిన మండల అధ్యక్షులు సమావేశంలో కేంద్రమంత్రి డా.ఎల్.మురుగన్ మాట్లాడుతూ బిజెపి జాతీయ పార్టీ లక్ష్యం అప్ కీ బార్ చార్ సవ్ పార్ సీట్లలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ స్థానం ఉండనున్నదని, బిజెపి గెలుపు ఎప్పుడో ఖరారు అయిపోయిందని..మెజార్టీ దిశగా రేపు విజయ సంకల్ప సభ నిర్వహిస్తున్నామని ధీమా వ్యక్తం చేశారు.కేంద్రంలో 400కు పైగా రాష్ట్రంలో మెజార్టీ స్థానాలు బిజెపి గెలవబోతుందని గ్రహించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిజెపి అధికారంలోకి వస్తే రాజ్యాంగం ప్రమాదంలో పడిపోతుందని ఎస్సీ ఎస్టీ బీసీల రిజర్వేషన్లు రద్దు చేస్తారని తప్పుడు ఆరోపణలు మార్ఫింగ్ వీడియోలతో అడ్డంగా దొరికిపోయరని మండిపడ్డారు.తెలంగాణ రాష్ట్ర ప్రజల గౌరవాన్ని మూసి పాలు చేశాడని నాగర్ కర్నూల్ పార్లమెంట్ లో భరత్ ప్రసాద్ గెలుపుతో వనపర్తి ప్రజల చిరకాల వాంఛ రైల్వే లైన్,మామిడి ప్రాసెసింగ్ యూనిట్లతో మామిడి రైతులకు అధిక ఆదాయం ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లతో యువతకు ఉపాధి అవకాశాలు దొరకనున్నాయని అన్నారు.రేపు జరగబోయే బిజెపి అగ్ర నేత కేంద్ర హెూం సహకార శాఖ అమిత్ షా విజయ సంకల్ప సభకు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు డి నారాయణ, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సభ్య రెడ్డి వెంకట్ రెడ్డి, అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, జక్కా రఘునందన్ రెడ్డి, పార్లమెంట్ ప్రభారీ ఎడ్ల అశోక్ రెడ్డి, అసెంబ్లీ ప్రబారి కండి హరి ప్రసాద్, అక్కల రామన్ గౌడ్, జ్యోతి రమణ, వెంకటేశ్వర్ రెడ్డి, సీతారాములు,కుమారస్వామి, బాశెట్టి శీను, చిత్తారి ప్రభాకర్, పెద్దిరాజు, బోయల రాము, శివారెడ్డి, మనీ వర్ధన్ సాగర్,అశ్విని రాధా, సుమిత్రమ్మ, రాఘవేందర్ గౌడ్, రవి నాయక్, బచ్చు రాము, వెంకటేష్, నారాయణ,నవీన్ రెడ్డి,తిరుపతి రెడ్డి,తిరుపతయ్య, అజయ్, వెంకటస్వామి, ఆంజనేయులు, ఖలీల్, ఓం ప్రకాష్ చారి తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తిలో నేడు అమిత్ షా బహిరంగ విజయ సంకల్ప సభ

– పాలిటెక్నీక్ కళాశాల మైదానంలో సభా ప్రాగణం

– సభ స్తలి వద్ద భారీగా బందోబస్త్



**వనపర్తి జిల్లా ప్రతినిధి, మే 10(ప్రజా జ్యోతి):** పార్లమెంట్ ఎన్నికలపై కమలం పార్టీ సీరియస్ ఫోకస్ పెట్టింది.తెలంగాణలో బీజేపీ అగ్రనేతలు వరసగా పర్యటిస్తున్నారు.ఈ క్రమంలో శనివారం కేంద్ర మంత్రి అమిత్ షా వనపర్తికి వస్తున్నారు.నేడు ఉదయం 11 గంటలకు వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నీక్ కళాశాల మైదానంలో భారీ విజయ సంకల్ప బహిరంగ సభ నిర్వహించనున్నారు.నాగర్ కర్నూల్ బీజేపీ ఎంపీ అభ్యర్థి.భరత్ ప్రసాద్ కు మద్దతుగా ఆయన ప్రసంగం చేయనున్నారు. కాగా బహిరంగ సభలో ఉదయం 11:15నిమిషాలకు కేంద్ర మంత్రి.అమిత్ షా ప్రశాంగించునున్నారు. మధ్యాహ్నం 12గంటల తర్వాత ముగియనుంది. అమిత్‌షా సభ బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా అడిషనల్ ఎస్పీలు రామదాసు తేజావత్,వీరారెడ్డి వనపర్తి జిల్లా కేంద్రంలో నేడు కేంద్ర హెూం శాఖ మంత్రి. అమిత్ షా పర్యటన సందర్భంగా జిల్లా కేంద్రంలో పాలిటెక్నిక్ కాలేజ్ ఆవరణలో నిర్వహించే బహిరంగ సభ, హెలిపాడ్ ఏర్పాట్లను శుక్రవారం జిల్లా అడిషనల్ ఎస్పీలు రామదాసు తేజావత్,వీరారెడ్డిలు పరిశీలించారు. ఇద్దరు అడిషనల్ ఎస్పీలు, ముగ్గురు డిఎస్పీలు,ఏడుగురు సీఐలు,30 మంది ఎస్ఐలు,60మంది ఏఎస్సై,హెడ్ కానిస్టేబుల్,199మంది పోలీస్ కానిస్టేబుల్, 21మంది ఉమెన్ పోలీసులు మొత్తం 322 మందితో పోలీస్ బందోబస్తును ఏర్పాట్లు చేయనున్నారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ.... కేంద్ర హెూంమంత్రి అమిత్ షా పర్యటన సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, ట్రాఫిక్ డైవర్షన్ చేయాలని, విధుల్లో ఉన్న పోలీసు అధికారులు,సిబ్బంది సంయమానం పాటించాలని అధికారులకు సూచించారు.కేంద్ర హెూం శాఖ మంత్రి పర్యటన సజావుగా అయ్యేటట్లు చూడాలని పోలీసు అధికారులకు తెలిపారు. అడిషనల్ ఎస్పీ రామదాసు తేజా వత్ తో పాటు వనపర్తి అడిషనల్ ఎస్పీ. వీరారెడ్డి, డిఎస్పి.వెంకటేశ్వరరావు,వనపర్తి సీఐ నాగభూషణం, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్.ముని, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్,అప్పలనాయుడు,స్పెషల్ బ్రాంచ్ ఎస్సైలు నరేష్ ,మల్లేష్, వనపర్తి టౌన్ ఎస్సైలు జయన్న, రామరాజు జిల్లా పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# బీజేపీ పాలనలోనే బీసీలకు ఎక్కువ అన్యాయం

– కుల గణనపై హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని గెలిపిద్దాం

– కాంగ్రెస్ పార్టీ నేత రాచాల యుగంధర్ గౌడ్




**వనపర్తి జిల్లా ప్రతినిధి, మే 10(ప్రజా జ్యోతి):** దేశవ్యాప్తంగా బీసీల ఆకాంక్షలు నెరవేరాలంటే కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడమే ఏకైక పరిష్కారమని కాంగ్రెస్ పార్టీ నేత రాచాల యుగంధర్ గౌడ్ పేర్కొన్నారు.శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సంధర్భంగా రాచాల మాట్లాడుతూ పదేండ్ల బీజేపీ పాలనలో బీసీలకు తీరని అన్యాయం జరిగిందని,ప్రధానిగా ఓబీసీకి చెందిన మోడీ ఉన్నప్పటికీ బీసీలకు న్యాయం జరగలేదన్నారు. తెలంగాణలో కాంగ్రెస్‌కు, దేశవ్యాప్తంగా 'ఇండియా' కూటమికి బీసీలంతా స్వచ్ఛందంగా మద్దతు ఇస్తున్నారన్నారు.దేశంలో మొదటిసారి ఓబీసీ ప్రధానిగా మోడీ గుర్తింపు పొందారని,కానీ ఓబీసీ డిమాండ్లలో ఒక్కటి కూడా పరిష్కారం కాలేదని,బీజేపీ పాలనలోనే బీసీలకు ఎక్కువ అన్యాయం జరిగిందన్నారు. చట్ట సభల్లో బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు, కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ, బీసీ కులగణన, మహిళా బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోటా కల్పించకుండా అన్యాయం చేశారని ఆరోపించారు.కాంగ్రెస్ నేతృత్వంలోని 'ఇండియా' కూటమి కేంద్రంలో అధికారంలోకి వస్తే సామాజిక ఆర్థిక సమగ్ర కులగణన అంశంపైనే మొట్టమొదటి సంతకం చేసి బీసీ రిజర్వేషన్లను పెంచుతామని,కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ, మహిళా బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోటా, సామాజిక రిజర్వేషన్ల పరిమితి ఎత్తివేత తదితర డిమాండ్లను మేనిఫెస్టోలో చేర్చడంతో పాటు వాటిని అమలు చేస్తామని వాగ్దానం ఇచ్చినందున బీసీలందరూ కాంగ్రెస్‌కు అండగా నిలబడాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ నేతృత్వంలోనే బీసీల ఆకాంక్షలు నెరవేరుతాయని, అందుకోసం ఆ కూటమిని అధికారంలోకి తేవడానికి బీసీ శ్రేణులంతా శక్తి వంచన లేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు.బీసీలు వారి లక్ష్యసాధన కోసం ప్రయాణం కొనసాగించాలని, అందుకు కొన్ని రాజకీయ నిర్ణయాలూ తీసుకోవాలన్నారు. బీసీ కులగణన చేసి రిజర్వేషన్లు పెంచుతామన్న పార్టీకి అండగా నిలబడాల్సిన సామాజిక బాధ్యత బీసీలపై ఉందన్నారు.అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సమగ్ర కులగణన కోసం రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేసి కులగణన చేపట్టడానికి జీవో తీసుకొచ్చిన కాంగ్రెస్ పార్టీకి బీసీలు ఈ ఎన్నికలలో అండగా నిలబడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు.ఈనెల 13వ తేదీన జరిగే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టి నాగర్ కర్నూలు ఎంపీ అభ్యర్థి డా: మల్లు రవి గారి చేతి గుర్తుపై ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టి నాయకులు సంపత్ కుమార్, మనిగిల్ల శివ, అమ్మపల్లి బాలు, మహేష్ యాదవ్,మ్యాదరి రాజు, శివ తదితరులు పాల్గొన్నారు.

# కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలి



**కొల్చారం ప్రజా జ్యోతి:** పార్లమెంట్ మెదక్ అభ్యర్థి వెంకట్ రాంరెడ్డి నీ భారీ మెజార్టీ తో గెలిపించాలని జిల్లా బి ఆర్ ఎస్ నాయకులు ముత్యం ప్రవీణ్ కుమార్ కోరారు.శుక్రవారం మండల కేంద్రం కొల్చారం లో ఉపాధి హామీ కూలీల వద్ద కారు గుర్తు కు ఓటువేయాలంటూ ముమ్మర ప్రచారం చేశారు. ఈ సందర్బంగా ప్రవీణ్ మాట్లాడుతూ భారాస అభ్యర్థి వెంకట్ రాంరెడ్డి ఉమ్మడి జిల్లా ప్రజలకు జిల్లా కలెక్టర్ సేవలందించి పేరు ప్రతిష్టలు సంపాదించుకున్నారని తెలిపారు. తెలంగాణ అధినేత మాజీ సిఎం కేసీఆర్ ఎంపిక చేసిన వెంకట్ రాంరెడ్డినీ అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని కోరారు. ప్రచారం లో మాజీ సర్పంచ్ రాజగౌడ్, మాజీ ఉపసర్పంచ్ లు చెన్నయ్య, చిన్న రాములు, వై కృష్ణ, పాంఢ్ర వెంకటేశం,ఆశన్న గారి అంజయ్య, పట్లోరి నర్సిములు, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# హస్తం పేదవాడు నేస్తం

– నవీన్ గుప్తా ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఇంటింటా ప్రచారం



**శివ్వంపేట ప్రజాజ్యోతి:** మండల కేంద్రమైన శివంపేటలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ కు మద్దతుగా ప్రచారం నిర్వహిస్తూ కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలను వివరిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బలపరిచిన బడుగు బలహీనవర్గాల అభ్యర్థి నీలం మధు ను గెలిపించాలని కోరారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హస్తం పేదవాడు నేస్తం అని ప్రజల కష్టాలు తెలిసిన కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు, ఈ ప్రచార కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బాసంపల్లి శ్రీనివాస్ గౌడ్,వారాల గణేష్,వంజరి గౌరీ శంకర్, బిజిలిపురం సత్తయ్య, నాగభూషణం, ప్రభు లింగం, ఈసారపు శ్రీనివాస్ గౌడ్,వజ్జ శీను,మల్లేష్,వజ్జ నాగేష్,కాముని నాగేష్, నారాయణ,ఆంజనేయులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌తోనే గ్రామాల అభివృద్ధి

– జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా



**శివంపేట ప్రజాజ్యోతి:** శివంపేట మండల కేంద్రంలో జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి వెంకట్రాం రెడ్డి కి మద్దతుగా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ తోనే గ్రామాల అభివృద్ధి చెందుతాయని, కారు గుర్తుకు ఓటేసి బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని కోరారు, ఈ ప్రచార కార్యక్రమంలో పత్రాల శ్రీనివాస్ గౌడ్, లక్ష్మీ నరసయ్య, వెంకటేశం, కొండల్, అశోక్, భూమేష్, నరసింహులు, హరి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,

## ఖాజీపూర్ తండాలో ఇంటింటా ప్రచారం నిర్వహించిన బిఆర్ఎస్ నాయకులు

– మన్నె శ్రీనివాస్ రెడ్డికి మద్దతుగా ఖాజీపూర్ గ్రామంలో ఇంటింటా ప్రచారం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మే10:** నారాయణపేట జిల్లా మద్దూర్ మండలంలోని ఖాజీపూర్ గ్రామంలో మాజి ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ఆదేశాల మేరకు కోస్గి మాజి మార్కెట్ కమిటీ చెర్మాన్ వీరారెడ్డి,సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు.బిఆర్ఎస్ పార్టీ తోనే ఇంటింటికి సౌభాగ్యం సాధ్యమని బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి బిఆర్ ఎస్ పార్టీ ఎంతో కృషి చేసిందని ఖాజీపూర్ గ్రామ బిఆర్ఎస్ నాయకులు.శుక్రవారం రోజు ఖాజీపూర్ తండా లో గ మహబూబ్ నగర్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి,ని అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని ఇంటింటా ప్రచారం.మే 13న కారు గుర్తుకు ఓటు వేసి మన్నెం శ్రీనివాసరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ మమతసాయప్ప,నర్సింహులు,జుట్టు సాయప్ప,జుట్టు వెంకటప్ప,భీమ్ రాజ్,వడ్ల వెంకటయ్య పాల్గొనడం పాల్గొన్నారు.

## కులాంతర వివాహం జరిపించిన సబ్ రిజిస్ట్రార్

– న్యాయవాదుల సమక్షంలో ప్రేమ వివాహం



**అలంపూర్ డివిజన్ ( ప్రజాజ్యోతి) మే10:** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం మానపాడు మండలం చంద్రశేఖర్ నగర్ గ్రామానికి చెందిన షేక్షావలి,నంద్యాల జిల్లా వెలుగోడు మండలానికి చెందిన,మనీషా లకు గద్వాల శుక్రవారం సబ్ రిజిస్ట్రార్ చంద్రశేఖర్ రెడ్డి సమక్షంలో దండలు మార్చుకుని మిఠాయిలు పంచి వివాహం చేసుకొని వివాహ ధృవపత్రాన్ని పొందారు.ఈ కార్యక్రమానికి న్యాయవాది సురేష్ మహారాజ్ హాజరయ్యి నూతన వధూవరులను ఆశీర్వదించి,సురేష్ మాట్లాడుతూ..సమ సమాజ స్థాపనకు ఏకైక మార్గం కులాంతర వివాహాలతోనే సాధ్యమని అన్నారు.దళిత జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు కాశపోగు జాన్ మాట్లాడుతూ.. భవిష్యత్తులో ఎన్ని కష్టాలు నష్టాలు వచ్చినా ఒర్పు సహనంతో సంసార జీవితం సుఖమంగా సాగి, ఇతరులకు ఆదర్శంగా నిలవాలని నూతన వధూవరులను దీవించారు. కార్యక్రమంలో న్యాయవాది నరసింహులు, ఎల్లప్ప, దస్తగిరి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## దిర్సంపల్లిలో బసవేశ్వర జయంతి



**దోమ మే 10 (ప్రజా జ్యోతి) :** మండల పరిధిలోని దిర్సంపల్లి గ్రామంలో బసవేశ్వరుని 891 జయంతి ని పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. బసవేశ్వరుని చిత్రపటాన్ని రథం పై ఊరేగిస్తూ శోభాయాత్ర ను నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు కరణం ప్రహ్లాద్ రావు పాల్గొని బసవేశ్వరుని జీవిత విషయాలను ఆ మహనీయుని త్యాగాన్ని కీర్తిని కొనియాడారు నేటి యువత అందరు ఆ మహనీయుల అడుగుజాడల్లో నడిచి వారి ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మల్లెపల్లి సతీష్ కుమార్, మల్లెపల్లి ఉదయ్ కుమార్, ప్రవీణ్ కుమార్, ఆనంద్, విజయ్ కుమార్, భాను ప్రసాద్, గాండ్ల చిన్నయ్య, బసవేశ్వర కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఓటు మన బతుకులను మార్చే ఆయుధం

– ఆలోచించి ఓటు వేయండి
– పని చేసేవారు చేయని వారెవరో గుర్తించాలి
– సౌమ్యుడైన మన్నే శ్రీనివాస్ రెడ్డి నే ఎంపీ గా గెలిపించాలి
– మాజీ మంత్రి లక్ష్మారెడ్డి



**మహబూబ్ నగర్ మే 10 ( ప్రజా జ్యోతి బ్యూరో )** ఓటు మన బతుకులను మార్చే ఆయుధం అని ఆలోచించి ఓటు వేయండని, పని చేసేవారు చేయని వారెవరో గుర్తించాలని, సౌమ్యుడైన మన్నే శ్రీనివాస్ రెడ్డి నే గెలిపించాలని మాజీ మంత్రి లక్ష్మారెడ్డి అన్నారు. శుక్ర వారం మిడ్జిల్ మండల కేంద్రము లో నిర్వహించిన కార్నర్ మీటింగ్ లో ఆయన మాట్లాడుతూ ఐదు నెలల్లోనే కాంగ్రెస్ చాతగాని పాలన సాగుతోందని ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, కెసిఆర్ పాలన లోనే ప్రజలు సంతోషంగా జీవించారని, మళ్ళీ కేసిఆర్ పరిపాలన రావాలని ప్రజలు కోరుతున్నారన్నారు. స్థానిక ఎమ్మెల్యే మల్లు రవి కే వెన్నుపోటు పొడిచారని, అదృష్టం కొద్ది ఎమ్మెల్యే అయ్యావని అయ్యవారిపల్లి లో ఇసుక దందా ను ప్రోత్సహించింది నువ్వు కాదా అన్నారు. నా హయాంలో నే మిడ్జిల్ అభివృద్ధి జరిగిందని, బిటి రోడ్లు, సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తి చేశానన్నారు. 50 ఏండ్ల కాంగ్రెస్ పాలన కాలంలో కనీసం తాగు నీటిని కుడా ఇచ్చిన పాపాన పోలేదని, సన్యాసిలా మాటలు మానుకొని అభివృద్ధి పై దృష్టి పెట్టాలని స్థానిక ఎమ్మెల్యేకు హితవు పలికారు. తెలంగాణలో ఎక్కువ సీట్లు మావే అని ధీమా వ్యక్తంచేశారు. కాంగ్రెస్ పార్టీ కి బుద్ధి చెప్పాలంటే కారు గుర్తుకు ఓటు వేసి మన్నె శ్రీనివాస్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## పోలింగ్ ఏర్పాట్లను పరిశీలించిన ఎన్నికల అధికారి వాసు చంద్ర



**పరిగి, మే 10 : (ప్రజా జ్యోతి)** లోక్ సభ ఎన్నికలలో సందర్భంగా ఈ నెల 13 న జరగనున్న పోలింగ్‌కు సంబంధించిన ఏర్పాటులను ఎన్నికల అధికారి ఎం.వాసు చంద్ర ఏఆర్ఒ, అర్డిఒ వికారాబాద్ శుక్రవారం పరిగి, సుల్తాన్‌పూర్, మల్లెమోనిగూడలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి సమీక్షించారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని అన్ని వసతులు కల్పించాలని, నీడ కొరకు షేడ్ తో పాటు తాగునీరు సదుపాయం ఏర్పాటు కు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పరిగి తహసీల్దార్, మున్సిపల్ కమీషనర్ వెంకటయ్య, పోలింగ్ స్టేషన్ నోడల్ ఆఫీసర్, బిఎల్ఓ లు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా జిల్లాలో 144 సెక్షన్ వికారాబాద్ జిల్లా ఎస్పీ కోటి రెడ్డి



**వికారాబాద్ ప్రతినిధి, మే 10(ప్రజా జ్యోతి):** ఈ నెల 13వ తేదీన పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా జిల్లాలో సిఆర్ పిసి 144 సెక్షన్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ కోటిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా జిల్లాలో శాంతి భద్రతలకు సంబంధించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శనివారం సాయంత్రం 6 గంటల నుండి 13వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు జిల్లాలో 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. జిల్లాలో ఎవరు కూడా నలుగురు, అంతకంటే ఎక్కువ మంది గుంపులు గుంపులుగా తిరగవద్దని, జిల్లాలో బహిరంగ సభలు, ర్యాలీలు నిషేధమన్నారు. పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ రోజున ఎవ్వరు కూడా పోలింగ్ కేంద్రాల చుట్టూ ఎవ్వరు కూడా గుమికుడి ఉండవద్దని, పోలింగ్ స్టేషన్ దగ్గరలో ఉన్న 100 మీటర్స్ లైన్స్ దాటి ఎవ్వరు లోపలికి రావద్దన్నారు. జిల్లాలో ప్రజలు ఈ విషయాల పైన దృష్టి సరించి పోలీస్ అధికారులకు సహకరించాలని, ఎవరైనా అధికారుల నియమ నిబంధనలను పాటించకుండా ఇబ్బందులకు గురిచేసే వారిపైన కఠినమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# బసవేశ్వరుని వచనాలు సుపరిపాలనకు ఆధారం

– బిఆర్ఎస్ అధ్యక్షుడు డాక్టర్ మెతుకు ఆనంద్



**వికారాబాద్ ప్రతినిధి, మే 10 (ప్రజా జ్యోతి):** బసవేశ్వరుని ప్రవచనాలు సుపరిపాలనకు ఆధారమని వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. శుక్రవారం శ్రీ బసవేశ్వర మహారాజ్ జయంతి ని పురస్కరించుకొని వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని బసవేశ్వరుని విగ్రహానికి పూలమాల వేసి నమస్సుమాంజలి తెలిపారు. శతాబ్దాల క్రితమే బసవేశ్వరుడు ప్రజాస్వామిక వ్యవస్థను దర్శించారని చెప్పారు. భగవాన్ బసవేశ్వరుని వచనాలు సుపరిపాలనకు ఆధారం అని కొనియాడారు.సమాజంలో కుల వ్యవస్థను, వర్ణ భేదాలను, లింగ వివక్షతను సమూలంగా వ్యతిరేకించిన అభ్యుదయ వాది శ్రీ బసవేశ్వర మహారాజ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, వీరశైవ సమాజం పెద్దలు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పిడుగుపాటుకు గేదె మృతి

**పరిగి, మే 10 : (ప్రజా జ్యోతి)** పరిగి మున్సిపల్ పరిధిలో పిడుగుపాటుకు గుర్రై గేదె మృతి చెందింది. పరిగి పట్టణం మున్నురువాడకు చెందిన రైతు గొల్ల గణేష్ తన గేదెలను శుక్రవారం మేతకు తీసుకువెళ్లాడు. సాయంత్రం సమయంలో ఉరుములు మెరిసి రైతు గొల్ల గణేష్ చెందిన గేదె పై పిడుగు పడడంతో గేదె అక్కడికక్కడే మృతి చెందింది. జీవనాధారమైన తన రెండు గేదెలలో ఒక గేదె మృతి చెందడంతో బాధితుడు బోరున విలపించాడు. పాలు అమ్మి జీవనం సాగిస్తున్న నన్ను ప్రభుత్వం ఆదుకోవాలని రైతు వేడుకున్నాడు.



### దుర్గం చెరువు గ్రామంలో జోరుగా ప్రచారం చేస్తున్న మోమిన్ పేట్ మాజీ మండల ప్రెసిడెంట్ వేమారెడ్డి

# ఇంటింటి ప్రచారం చేస్తున్న మాజీ మండల్ ప్రెసిడెంట్



**వేమారెడ్డి మే 10 (ప్రజా జ్యోతి)** మోమిన్ పేట్ కాంగ్రెస్ పార్టీసీనియర్ నాయకులతో మోమిన్ పాటుమాజీ మండల్ ప్రెసిడెంట్ వేమారెడ్డి ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది కాంగ్రెస్ పార్టీ అనుభవం కలిగిన నాయకులతో ఈరోజు ఆయన ప్రచారం నిర్వహించారు గడ్డం రంజిత్ రెడ్డి గెలుపు కోసం ఆయన ఎంతో కృషి చేశారు దుర్గం చెరువు గ్రామంలో కాంగ్రెస్ పార్టీలో రెండు వర్గాలు నిర్వహించారు మొదటి స్థానం సీనియర్ నాయకుడు మాజీ కాంగ్రెస్ పార్టీ మండల్ ప్రెసిడెంట్ వేమారెడ్డి దుర్గం చెరువు ఎస్సీ కాలనీలో ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది పార్లమెంట్ అభ్యర్థి రంజిత్ రెడ్డి గెలవడం ఖాయమని ఆయన చెప్పడం జరిగింది మన జిల్లాలో మన సమస్యలు తీరాన ఆయన తప్ప మరెవరు తీర్చరని ఆయన స్పష్టంగా చెప్పడం జరిగింది ప్రతి ఒక్కరూ 13వ తారీకు చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని గ్రామస్తులకు చెప్పడం జరిగింది కాంగ్రెస్ అనుభవం ఉన్న కార్యకర్తలు ఎం సుధాకర్ ఎం మాసయ్య ఎల్ సామెల్ కె శ్రీనివాస్. కొండకల్ కిష్టయ్య. కొండకల్ నాగయ్య. అనూ సాబ్.సొసైటీ నెంబర్ పల్లె ఆనందం. పల్లెబాలయ్య. ఏం బీ చ్చయ్య. ఎం ప్రభాకర్. కె వెంకటేశం. సాయం వల్ల రాజు. గౌస్ ఉద్దీన్. కాంగ్రెస్ సీనియర్ నాయకులతో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు 13 తారీకు గ్రామంలో ప్రతి ఒక్కరూ చేతి గుర్తుకు ఓటు వేయాలని చెప్పడం జరిగింది బ్యాలెట్ పేపర్ నంబర్ మూడో నెంబరు చేతి గుర్తు రంజిత్ రెడ్డి గెలిపించాలని చెప్పారు మన సమస్యలు తీరాలంటే ఆయనను గెలిపించుకోవాలని ప్రతి ఒక్కరితో చెప్పడం జరిగింది

### లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి

# రంజిత్ రెడ్డినీ గెలిపి%శీ%చాలని ప్రజలకు సీపీఎం విజ్ఞప్తి

**శేరిలింగంపల్లి,మే10(ప్రజాజ్యోతి):** లోక్ సభ ఎన్నికల్లో చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డి నీ గెలిపించాలని శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు సీపీఎం విజ్ఞప్తి చేస్తుంది.ఈ సందర్భంగా సీపీఎం శేరిలింగంపల్లి జోన్ కార్యదర్శి సి శోభన్, జోన్ కమిటి సభ్యులు వి మాణిక్యం, కె కృష్ణ, ఎస్ రవి, కె కృష్ణారెడ్డి, బి వరుణ్ మాట్లాడుతూ..కేంద్రంలో అధికారం లో ఉన్న బీజేపీ య్నెక్క నియంతృత్వ విధానాలకు వ్యతిరేకంగా విపక్ష పార్టీలతో ఇండియా కూటమి ఏర్పడింది.దేశ వ్యాప్తంగా బీజేపీ పాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.నల్ల చట్టాలకు వ్యతిరేకంగా రైతాంగం వీరోచితంగా పోరాడారు.వందలాది మంది రైతులు ప్రాణాలు కోల్పోయారు.నిరుద్యోగ యువత తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారు.అధిక ధరల తో ప్రజలంతా అసంతృప్తి తో ఉన్నారు.నోట్ల రద్దు సమయంలో,కరోనా సమయంలో దేశ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.మరో పక్క దేశ సంపద,వనరులు మొత్తం అంబాని అదాని లాంటి కార్పొరేటు శక్తులకు దార పోశారని అన్నారు.. రైతులకు రుణ మాఫీ చెయ్యకుండా కార్పొరేట్ వాళ్ళ అప్పులు మాఫీ చేశారని అన్నారు.ప్రజల ఆగ్రహాన్ని పక్క దారి పట్టించేందుకు మతాల మధ్య చిచ్చు రేపుతున్నారు.కానీ దేశ ప్రజలు బీజేపీ కుట్రలను అర్థం చేసుకుని ఈ ఎన్నికలలో తగిన బుద్ధి చెబుతారని సీపీఎం నాయకులు అన్నారు.ఈ ఎన్నికల్లో కేంద్రం లో బీజేపీ అధికారం కోల్పోయి ఇండియా కూటమి అధికారంలోకి వస్తుందని అన్నారు.

# మహాత్మా బసవేశ్వరుడు బోధించిన సిద్ధాంతాలు ఆచరణీయం

– రాష్ట్ర వైద్య ఆరోగ్య మంత్రి దామోదర రాజనర్సింహ



**అందోల్, మే10 (ప్రజాజ్యోతి):** మహాత్మా బసవేశ్వరుడు బోధించిన సిద్ధాంతాలు ఆచరణీయమని హైందవ మతాన్ని సంస్కరించిన ప్రముఖులలో మహాత్మ బసవేశ్వరుడిది ప్రత్యేక స్థానమన్నారు మంత్రి దామోదర. శుక్రవారం బసవ జయంతి సందర్భంగా అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలో గల ప్రముఖ సంఘసంస్కర్త, తత్వవేత్త, మహాత్మ బసవేశ్వరుని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనరసింహ మాట్లాడుతూ..మహాత్మా బసవేశ్వరుడు బోధించిన సిద్ధాంతాలు అందరికీ ఆదర్శ ప్రాయమన్నారు. బసవన్న, బసవుడుగా, విశ్వగురుగా వారు సమాజానికి అందించిన సేవలను, సిద్ధాంతాలను మంత్రి కొనియాడారు. కుల వ్యవస్థను, వర్ణ భేదాలను, లింగ వివక్షతను సమూలంగా వ్యతిరేకించిన గొప్ప అభ్యుదయ వాది అని, శాంతిని కోరుతూ ప్రజలంతా కలిసి ఉండాలనే వారి బోధనలకు అనుగనంగా మనమంతా నడుచుకోవాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలోని లింగాయత్ సమాజ ప్రముఖులు, బసవేశ్వరుని అభిమానులు, పట్టణ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

### మాజీ ఎమ్మెల్యే అంజన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన

# ఎమ్మెల్సీ అభ్యర్థి నాగర్కుంట నవీన్ రెడ్డి

– ఇలాంటి పుట్టినరోజులు మరిన్ని జరుపుకోవాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నా

**కొత్తూరు మే 10 (ప్రజా జ్యోతి)** మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ జన్మదిన సందర్భంగా షాద్నగర్ నియోజకవర్గ డైనమిక్ లీడర్ నాగర్ కుంట నవీన్ రెడ్డి అంజయ్య యాదవ్ ను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అంజన్న ప్రజల మనిషి అని,తన జీవితమంతా ప్రజాసేవకే అంకితం చేశారని, ప్రత్యర్థులను సైతం అక్కున చేర్చుకొని వారి కష్టాలను తీర్చే స్నేహశీలి అని అన్నారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు ఆయన తెలిపారు.



# పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ దే హవా

– మాజీ జెడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి

– కోడిచెర్ల బిఆర్ఎస్ పార్టీ యువకులు కాంగ్రెస్ లోకి చేరిక

– వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి

**కొత్తూరు మే 10 (ప్రజా జ్యోతి)** పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ దే హవా అని ప్రజల చూపు కాంగ్రెస్ వైపు ఉందని మాజీ జెడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కొత్తూరు మండలంలోని పెంజర్ల గ్రామంలో మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి నివాసంలో కొడిచెర్ల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మాజీ గ్రామ కమిటీ అధ్యక్షుడు జనార్ధన్ యాదవ్,రాజు గౌడ్,సాయి గౌడ్,నరసింహ గౌడ్,దయ్యాల నరసింహ,శ్రీశైలం యాదవ్, మోహన్ యాదవ్,శ్రీధర్, సత్తయ్య,నరసింహ, వెంకటయ్య,తదితరులకు మాజీ జెడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పార్లమెంట్ ఎన్నికల్లో వంశి చందర్ రెడ్డి గెలుపునకు కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కోడిచెర్ల కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు మల్ రెడ్డి,బాల్రెడ్డి,సిహెచ్ యాదయ్య,కృష్ణ,చందు రెడ్డి, నవీన్,శ్రీధర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అబద్ధాల బీఆర్ఎస్, బిజెపి పార్టీలను నమ్మకండి

- చేవెళ్ల నియోజక వర్గంలో ఓట్లు అడిగే నైతిక హక్కు వారికి లేదు
- ఎంపీ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ పార్టీ కనుమరుగవుతోంది..
- చేవెళ్ల షాబాద్ మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



**మన్మర్రి కాంగ్రెస్ పార్టీ నాయకులు, మన్మర్రి మాజీ సర్పంచ్ సత్యనారాయణ, అడ్వకేట్ నర్సింలు, బండ వెంకట్ రెడ్డి, అర్క శ్రీనివాస్ రెడ్డి, నర్సింహ రెడ్డి,బండ నర్సింహా రెడ్డి పుల్లనగారివిజయ్ కుమార్ రెడ్డి,బండ వెంకట్ రెడ్డి,రాంచెంద్రయ్య,%ూ% శెంకరయ్య %ూ%.బంధయ్య,యాదయ్య గౌడ్ తదితరులు పేర్కొన్నారు.**

**షాబాద్ ప్రజా జ్యోతి(10.05.2024)** పదేళ్లు కేంద్రంలో పదవిలో ఉన్న బిజెపి,పదేళ్లు రాష్ట్రంలో పాలనలో ఉన్న టిఆర్ఎస్ పార్టీలు కేవలం అబద్ధపు హామీలతో పబ్బం గడుపుకున్నారే తప్ప నిరుపేదల అభివృద్ధి కోసం ఏమి చేయలేదని ఇలాంటి అబద్ధపు పార్టీలను ఎవరు నమ్మవద్దు అని మన్మర్రి కాంగ్రెస్ పార్టీ నాయకులు, మన్మర్రి మాజీ సర్పంచ్ సత్యనారాయణ, అడ్వకేట్ నర్సింలు, బండ వెంకట్ రెడ్డి, బండ నర్సింహా రెడ్డి పుల్లనగారివిజయ్ కుమార్ రెడ్డి,బండ వెంకట్ రెడ్డి,రాంచెంద్రయ్య, యాదయ్య గౌడ్ తదితరులు పేర్కొన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీని ఐదు లక్షల నుంచి పది లక్షల వరకు పెంపు, 500 లకే వంట గ్యాస్ సిలిండర్ల పంపిణీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా, లాంటి పథకాలను అమలు అమలు చేశామన్నారు. రైతు భరోసా పంట సహాయం తో పాటు ఆగస్టు 15 నాటికి రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ కచ్చితంగా అమలవుతోందని కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఎంపీ ఎన్నికలు ముగిసిన వెంటనే గ్రామ సభలు నిర్వహించి ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ చేపడతామని ఆయన అన్నారు. రానున్న ఐదేళ్లపాటు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని కాంగ్రెస్ పార్టీ ప్రతిపాదించిన ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డికి మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మన్మర్రి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఖాదిరాబాద్‌లో ఘనంగా బసవ జయంతి వేడుకలు



**వట్‌పల్లి, మే10 (ప్రజాజ్యోతి):** మహాత్మా బసవేశ్వర జయంతి సందర్భంగా వట్‌పల్లి మండలం ఖాదిరాబాద్ గ్రామంలో బసవ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన బసవేశ్వర చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వీరశైవ లింగాయత్ పెద్దలు మాట్లాడుతూ మహాత్మ బసవేశ్వర చూపిన మార్గం సర్వజన హితమైందన్నారు. వారి బోదనలతో సమాజంలో చైతన్యం నింపిన గొప్ప మానవతావాదియైన బసవేశ్వర అడుగుజాడల్లో ప్రజలు నడుచుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రతాప్ రమేష్ జోషి, జంగం విశ్వనాథం, సంగప్ప, రాములు, అనిల్, శ్రవన్ లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో భారిగా చేరిన
# డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ యువజన సంఘం సభ్యులు



**శేరిలింగంపల్లి,మే10(ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి డివిజన్ పాపి రెడ్డి కాలనీ దుర్గా మాత టెంపుల్ దగ్గర కాంగ్రెస్ పార్టీ నాయకులు జరిపాటి జైపాల్, రవీందర్,అందెల కుమార్ యాదవ్,డివిజన్ అధ్యక్షుడు జాంగిర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు భారీగా చేరారు.డాక్టర్ బిఆర్ అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ పరిపాలన విధివిధానాలు పథకాలు గ్యారెంటీలు వాటిని అమలుపరచిన విధానాలు ప్రజల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న అంకితభావం నచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరామని చిత్తశుద్ధితో క్రమశిక్షణతో కాంగ్రెస్ పార్టీకి అన్ని వేళలా సహకరిస్తామని అధిష్టానానికి విధేయులుగా ఉంటామని అన్నారు.ఈ వలసల ప్రభంజనాన్ని చూస్తుంటే రాబోయే ఎంపి ఎలక్షన్ లో అత్యధిక సీట్లు సాధిస్తామని కాంగ్రెస్ నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జెరిపాటి జైపాల్,రవీందర్ ,డివిజన్ అధ్యక్షుడు జాంగిర్, జెరిపాటి రాజు,కుమార్ యాదవ్,కిరణ్ యాదవ్, వెంకట్ రెడ్డి,కార్తీక్ గౌడ్, భాస్కర్,పి సత్యనారాయణ యాదవ్,నరసింహ, బివి రాజు సమక్షంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు జయ నరసింహ, ఎమ్ రాజు,జి రవి,శివాజీ సోమన్న దేవమ్మ శ్యామలమ్మ,యువజన సంఘం సభ్యులు భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## కారు గుర్తుకు ఓటు వేసి
# కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

- షాబాద్ జడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి

**షాబాద్ ప్రజా జ్యోతి , మే 10:** పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలందరూ కారు గుర్తుకు ఓటు వేసి కాసాని జ్ఞానేశ్వర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని షాబాద్ జడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా షాబాద్ మండలంలోని ఉబ్బగుంట గ్రామంలో బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ కు మద్దతుగా కారు గుర్తుకు ఓటు వేయాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణలో ప్రజలంతా సంతోషంగా ఉన్నారని, ఆరు నెలల కాంగ్రెస్ పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ బిజెపిలకు తగిన గుణపాఠం చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడూరు నర్సింగ్ రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు నక్క శ్రీనివాస్ గౌడ్, శేరిగూడెం వెంకటయ్య, పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులున్నారు.



## బీసీ జాతీయ అధ్యక్షుడు ఆర్
# కృష్ణయ్య దాడి పై నిరసన తెలిపిన బీసీ సంఘ సభ్యులు



**శేరిలింగంపల్లి, మే10 ప్రజా జ్యోతి):** శేరిలింగంపల్లి రైల్వే బ్రిడ్జి చౌరస్తాలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహం దగ్గర జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణన్న పై దాడికి నిరసన తెలియజేసిన బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రాంచందర్ యాదవ్. తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడులో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపీ ఆర్ కృష్ణయ్య పై రాయి దాడి జరిగింది.దీనికి శేరిలింగంపల్లి రైల్వే బ్రిడ్జి చౌరస్తాలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహం దగ్గర బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచంద్ర యాదవ్ ఐక్యవేదిక సభ్యులు నిరసన తెలిపారు.ఈ సందర్భంగా బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ.. ఐదు దశాబ్దాలుగా బీసీల కోసం పోరాడుతున్న బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, మన బీసీ ముద్దుబిడ్డ అయినా ఆర్ కృష్ణన్న పై రాయి దాడిని పిరికిపంద చర్య అన్నారు.ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.బీసీలను చిన్నచూపు చూస్తూ బీసీలపై దాడులు చేయాలనుకునే వారికి బీసీలంతా ఐక్యమై పోరాటం చేస్తామని తగిన గుణపాఠం నేర్పుతామని హెచ్చరించారు.ఈ దాడికి నిరసనగా రాష్ట్రంలో జిల్లాలలో మండలాలలో గ్రామాలలో వాడవాడలో బిసి నాయకులు యువకులు మహిళలు పెద్ద ఎత్తున నిరసన తెలపాలని బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ అన్నారు నిరసన కార్యక్రమంలో బిసి ఐక్య వేదిక తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణ సీనియర్ జర్నలిస్ట్, శేరిలింగంపల్లి యాదవ సంఘం ఉపాధ్యక్షులు అందేలా సత్యనారాయణ యాదవ్, రాష్ట్ర బీసీ నాయకులు యాదయ్య, ఉమా శంకర్, తిరుపతయ్య సాగర్, రాజేష్, వెంకటేష్, దశరథ్, పాండు, రాము, మల్లేష్, రవి, సునీల్, రమేష్ బీసీ నాయకులు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు.

# దేశంలో అన్ని వర్గాల
# ప్రజల మద్దతు మోదీకే : కొండా విశ్వేశ్వర్ రెడ్డి



**శేరిలింగంపల్లి,మే10 (ప్రజాజ్యోతి):** దేశంలో కుల, మతాలు, ప్రాంతీయ బేధాలకు అతీతంగా ప్రజలంతా నరేంద్ర మోదీకీ, భారతీయ జనతా పార్టీకి మద్దతు పలుకుతున్నారని అన్నారనీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో శుక్రవారం ఉదయం కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో భారీ రోడ్ షో నిర్వహించారు.వివేకానంద నగర్ కమాన్ నుండి చిత్తారమ్మ టెంపుల్, దీనబంధు చౌరస్తా, వెంకటేశ్వర్ నగర్ కాలనీ,జలకన్య హొటల్, ఆల్విన్ కాలనీ లాస్ట్ బస్ స్టాప్,ఎల్లమ్మ బండ చౌరస్తా,ఉషా ముళ్లపూడి కమాన్ వరకు చేపట్టిన బైక్ ర్యాలీకి ప్రజల నుంచి భారీ స్పందన వ్యక్తమైంది.ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మరోసారి నరేంద్ర మోదీని ప్రధానమంత్రిని చేయడానికి యావత్ దేశం మెంత్తం సిద్ధమైందని అన్నారు.చేవెళ్లలో తాను రెండు లక్షల ఓట్ల మెజార్టీతో విజయం సాధించబోతున్నానని ధీమా వ్యక్తం చేశారు. తాను ప్రజల్లో ఉండి ప్రచారం చేస్తుంటే ప్రత్యర్థి రంజిత్ రెడ్డి మాత్రం పోల్ మేనేజ్ మెంట్ పేరుతో డబ్బు,మద్యాన్ని నమ్ముకున్నారని కొండా విశ్వేశ్వర్ రెడ్డి విమర్శించారు.ఈ రోడ్ షోలో శేరిలింగంపల్లి నియోజకవర్గ బీజేపీ ముఖ్యనాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో మహిళలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## భారీ మెజారిటీతో కెవి ఆర్ గెలుపు ఖాయం : కొండా సంగీతారెడ్డి



**శేరిలింగంపల్లి,మే10(ప్రజాజ్యోతి):** చేవెళ్ల పార్లమెంట్ లో నుంచి భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి భారీ మెజారిటీతో గెలవబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు.ఆయన సతీమణి కొండా సంగీతారెడ్డి. శుక్రవారం ఆమె శేరిలింగంపల్లి నియోజకవర్గం జూబ్లీహిల్స్ లోని హెూటల్ దస్పల్లా లో నిర్వహించిన బ్రాహ్మణ ఆత్మీయ సంబంధం లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కొండా సంగీతారెడ్డి మాట్లాడుతూ... రెండు లక్షల ఓట్ల మెజారిటీతో కొండా విశ్వేశ్వర్ రెడ్డి విజయం సాధిస్తారని ఆమె చెప్పారు. పార్లమెంట్ సెగ్మెంట్ లోని అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి మద్దతు పలుకుతున్నారని అన్నారు. ఆయన విజయాన్ని అడ్డుకోవడం కోసం ప్రత్యర్థి పార్టీలు ఎన్నో కుట్రలు చేస్తున్నాయని, కానీ వాటన్నింటినీ తట్టుకొని నిలబడటానికి ప్రజలంతా తమ వెంట నిలిచారని సంగీతారెడ్డి తెలిపారు. మే 13న ప్రతి ఒక్కరూ తరలివచ్చి ఈవీఎంపై రెండవ స్థానంలో ఉన్న కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆమె కోరారు. బ్రాహ్మణ ఆత్మీయ సమ్మేళనంతో పలువురు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పార్లమెంటు ఎన్నికల్లో
## కాసాని జ్ఞానేశ్వర్ రావుకి భారీ మెజారిటీ తథ్యం

– పర్వత సతీష్ కుమార్



**కూకట్ పల్లి, మే 10 (ప్రజా జ్యోతి) :** రానున్న పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ రావ్ గెలుపే లక్ష్యంగా పర్వత సతీష్ కుమార్ శుక్రవారం శేర్లింగంపల్లి నియోజకవర్గం పరిధి, వివేకానంద నగర్ డివిజన్ దీనివందు కాలనీలో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసుకున్నామని, అలాగే చేవెళ్లే పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ రావు ని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుందామని కోరారు. మౌలిక సదుపాయాలు కల్పనలో ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ఆధ్వర్యంలో ఎక్కడా ఇబ్బంది లేకుండా నిధులు కేటాయించి డివిజన్ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు సంజీవ, అనిల్, మనోజ్ రాజకుమార్, వెంకటరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శేఖర్ యాదవ్, ప్రవీణ్, వెంకటేష్, నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పసి ప్రాణం తీసిన సమ్మర్ క్యాంప్

– సుజాత స్కూల్ స్విమ్మింగ్ ఫుల్ మునిగి బాలుడు మృతి

– నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కళాశాల యజమాన్యం



**మొయినాబాద్ మే 10 (ప్రజా జ్యోతి)** సిమ్మింగ్ పూల్ లో మునిగి విద్యార్థి మృతి చెందిన ఘటన మండల పరిధిలో జరిగింది. పోలీసులు,తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని నాగిరెడ్డి కూడా రెవెన్యూలోని సుజాత పాఠశాలలో గత నెల రోజులుగా జరుగుతున్న సమ్మర్ స్పెషల్ క్యాంపు లో భాగంగా స్విమ్మింగ్ చేస్తుండగా అదే పాఠశాలకు చెందిన సురంగల్ గ్రామానికి చెందిన విద్యార్థి గౌండ్ల శివశౌర్య వయస్సు 5 .తండ్రి గౌండ్ల విక్రమ్. ఎలాంటి ముందు జాగ్రత్తలు లేకుండా సుజాత స్కూల్ మేనేజ్మెంట్ నిర్లక్ష్యంతో తన కుమారుడు స్విమ్మింగ్ పూల్ లో ఈత రాక నీళ్లల్లో మునిగిపోయినాడు. స్కూల్ మేనేజ్మెంట్ చికిత్స కోసం భాస్కర్ హాస్పిటల్ కి తరలించారు. అక్కడి నుండి మెరుగైన వైద్యం కోసం రైన్ బో హాస్పిటల్ కి తరలించారు. అక్కడ ఉన్న డాక్టరు చూసి అప్పటికే చనిపోయాడని. కుమారుని తల్లిదండ్రులకు తెలిపారు. ఫిర్యాదు మేరకు దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్లో కేసు దర్యాప్తు చేశారు.

# మోడీ పథకాలే మళ్ళీ గెలిపిస్తాయి

– బోడుప్పల్లో ఊపునందుకున్న బీజేపీ ప్రచారం

– ఇంటిఇంటికి తిరిగి ప్రచారం చేస్తున్న బెజడి బ్రాహ్మం



**మేడిపల్లి మే10 ప్రజాజ్యోతి** రాబోయే పార్లమెంట్ ఎన్నికల లో బీజేపీ పార్టీ జెండా ఎగురావేస్తుంది అని బోడుప్పల్ బీజేపీ పార్టీ కార్యదర్శి,423బూత్ అధ్యక్షులు బెజడి బ్రాహ్మం అన్నారు... ఎన్నికల ప్రచారం లో భాగంగా బోడుప్పల్ కార్పొరేషన్ పరిది 16డివిజన్ లోని భవాని నగర్ లో ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తూ మోడీ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకం లను ప్రజల కు వివరించారు... అందరూ ఈటెల రాజేందర్ గెలుపే లక్ష్యాంగా పని చేయాలి అని కోరారు.. ఈ కార్యక్రమం లో బీజేపీ నాయకులు గంట శరత్ చంద్ర, పబ్బ శివ కుమార్, తలారి రవి యాదవ్ ల తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే అంజన్న పుట్టినరోజు వేడుకలు

– శాలువతో సన్మానించిన టిఆర్ఎస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దేశాల జైపాల్



**కొత్తూరు మే 10 (ప్రజా జ్యోతి)** షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పుట్టినరోజు వేడుకలు పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే అంజన్నను శాలువతో టిఆర్ఎస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దేశాల జైపాల్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు మామిడి దామోదర్ రెడ్డి,మాజీ సర్పంచ్ వనం బాలరాజ్, షాద్నగర్ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దేశాల భీమయ్య,బి రాజు,రైతు కోఆర్డినేటర్ వనం శేఖర్,మాజీ వార్డు సభ్యులు కుమ్మరి పోచయ్య, జంగయ్య,షేక్ నూరుద్దీన్, రాములు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

– చేవెళ్ల మాజీ సర్పంచ్ శైలజ ఆగిరెడ్డి మండల మహిళా అధ్యక్షురాలు సమత వెంకట్ రెడ్డి

– రంజిత్ రెడ్డికి మద్దతుగా చేవెళ్లలో కాంగ్రెస్ నాయకుల ఇంటింటి ప్రచారం




**చేవెళ్ల మే 10 (ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని చేవెళ్ల మాజీ సర్పంచ్ శైలజ ఆగిరెడ్డి మండల మహిళా అధ్యక్షురాలు సమత వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రంజిత్ రెడ్డి గెలుపే లక్ష్యంగా చేవెళ్ల గ్రామంలో జడ్పిటిసి మాలతి కృష్ణారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు నాగిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ గంగి యాదయ్య టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్ పాల్గొని చేతి గుర్తుకే ఓటు వేసి రంజిత్ రెడ్డిని గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని బిఆర్ఎస్ బిజెపి మాటలను ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. దేశంలో గెలిచేది కాంగ్రెస్ పార్టీ అని రాహుల్ గాంధీ ప్రధాని అవుతారని ధీమా వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ గడ్డం రంజిత్ రెడ్డికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ పాటి దామోదర్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు అశోక్, మల్ రెడ్డి, కోఆప్షన్ సభ్యులు నారాయణ, పొట్ట దయాకర్, శివకుమార్, సాయి గౌడ్, మాణిక్యం, మల్లేష్, కొజ్జంకి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు భవిష్యత్తులో రాణించాలి

– డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కాంచన లత

– ఘనంగా చేవెళ్ల డిగ్రీ కళాశాల వార్షికోత్సవం, ఫేర్వెల్ పార్టీ

**చేవెళ్ల మే 10(ప్రజా జ్యోతి):** విద్యార్థులు భవిష్యత్తులో రాణించాలని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కాంచనలత పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో డిగ్రీ కళాశాలలో వార్షికోత్సవం ఫేర్వెల్ పార్టీలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కే బాలా రెడ్డి గారు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ... కళాశాల వార్షిక నివేదికను నివేదించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని కలిగి దానికి తగిన విధంగా కృషి చేయాలి అన్నారు. కళాశాల పూర్వ విద్యార్థులను ఆదర్శంగా తీసుకొని భవిష్యత్తును నిర్ణయించుకోవాలన్నారు. కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పిల్లల కోసం తొలిమెట్టు కార్యక్రమం స్ఫూర్తిదాయకంగా ఉందని కొనియాడారు. ఫేర్వెల్ పార్టీలో విద్యార్థులు పాటలతో సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు రూప్న రవీంద్రన్, డాక్టర్ ఎన్ జ్యోతి, సతీష్ రవీందర్ ఇతర అధ్యాపకులు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.



## పేదలకు అందుబాటులో ఉండే రంజిత్ రెడ్డిని గెలిపించండి

- బిజెపి మతం పేరుతో రాజకీయం చేస్తుంది
- పదేళ్ళు మోడీ తెలంగాణను పట్టించుకున్న పాపాన పోలే
- కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ ఎందుకు లేదు?
- కాంగ్రెస్ టీపీసీసీ అధికార ప్రతినిధి గౌరీ సతీష్



**చేవెళ్ల మే 10(ప్రజా జ్యోతి):** పేదలకు నిత్యం అందుబాటులో ఉండే రంజిత్ రెడ్డిని గెలిపించుకోవాలని టీపీసీసీ అధికార ప్రతినిధి గౌరీ శంకర్ అన్నారు. శుక్రవారం చేవెళ్ల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వామపక్ష పార్టీలైన కాంగ్రెస్, తెలంగాణ జనసమితి, సిపిఐ, సిపిఎం పార్టీలు సంయుక్తంగా విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో ప్రజా స్వామ్యం బతికించాలని అన్నారు. బీజేపీ మతం పేరిట రాజకీయం చేస్తుందని తెలిపారు. 10 ఏళ్ళు మోడీ తెలంగాణను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. కాజీపేట రైల్వే కోచ్ ఇవ్వలేదన్నారు. దేశంలో పేదరికం పెరిగిపోయిందని రైతులకు నల్ల చట్టాలు తీసుకువచ్చిన మోడీ రైతులకు ఉరి బిగించిందని వివరించారు. రాముడు అందరికీ దేవుడు బిజెపి వాళ్లకే దేవుడైనట్లు ప్రచారం చేయడం రాజకీయ స్వార్థం అన్నారు. భద్రదిరాముడి కి నిధులు కేటాయించలేదు. బిజేపీ మాటలు తెలంగాణ ప్రజలు నమ్మే స్థితి లో లేరన్నారు. కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ ఎందుకు లేదని బీజేపీకి ఎందుకు ఓటు వేయాలనీ ఆయన ప్రశ్నించారు. తెలంగాణలో కాంగ్రెస్, వామ పక్ష పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. చేవెళ్ల పార్లమెంట్ ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడుని ఎన్నుకోవాలని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి నియోజకవర్గము ఇన్చార్జి ఆర్ కె నాగిని, నియోజకవర్గ ఎన్నికల కోఆర్డినేటర్ క.శ్రీనివాస్ గౌడ్, టీజేఎస్ మండల ప్రెసిడెంట్ మహేందర్ గౌడ్, వెంకటేష్ సత్యనారాయణ, పిసిసి సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, సీనియర్ నాయకులు చేవెళ్ల మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బూటకపు మాటలతో కాంగ్రెస్ కాలయాపన

- హామీల అమలుపై పూటకో మాట చెబుతున్న కాంగ్రెస్‌కు పార్లమెంటు ఎన్నికల్లో కర్రు కాల్చి వాత పెట్టాలె
- ఉద్యమ కారుడు గాలి అనిల్ కుమార్‌ను ఎంపిగా గెలిపించాలని బిఆర్ఎస్ నాయకుల ప్రచారం



**అందోల్, మే10 (ప్రజాజ్యోతి):** గత అసెంబ్లీ ఎన్నికల్లో అబద్దపు హామీలతో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ హామీల అమలు విషయంలో బూటకపు మాటలతో కాలయాపన చేస్తూ పూటకో మాట చెబుతున్న కాంగ్రెస్ కు ఈ పార్లమెంటు ఎన్నికల్లో కర్రు కాల్చి వాత పెట్టాలని బిఆర్ఎస్ నాయకులు ఓటర్లను కోరారు. ఈ ఎన్నికల్లో జహీరాబాద్ పార్లమెంట్ నుండి బిఆర్ఎస్ పార్టీ తరపున ఎంపి అభ్యర్థిగా ఉద్యమ కారుడైన గాలి అనిల్ కుమార్ పోటీ చేస్తుండటంతో ప్రత్యర్థులు గెలుపు కోసం కాకుండా రెండవ స్థానం కోసమే పోటీ పడుతున్నారని అన్నారు. అందోలులో బిఆర్ఎస్ నాయకులు నిర్వహిస్తున్న విస్తృత ప్రచారం సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ డి.బి నాగభూషణం, మాజీ ఎంపిపి రామాగౌడ్, చాపల వెంకటేశం సారా శ్రీధర్ లు మాట్లాడుతూ అందోలు నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ నేతృత్వంలో బిఆర్ఎస్ పార్టీ ప్రతి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వాహిస్తు బిఆర్ఎస్ శ్రేణులు అహర్నిశలూ శ్రమిస్తూ నియోజకవర్గ పరిధిలో బిఆర్ఎస్ పార్టీకి మెజారిటీ ఓట్లు పడేలా కృషి చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత మాటలతో గద్దెనెక్కి 6 గ్యారెంటీల అమలులో కాలయాపన చేస్తుందన్నారు. రైతు బరోసాలో జాప్యం, రైతు రుణ మాఫిపై రోజుకో మాట చెబుతూ రైతులను ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీల అమలుకై డెడ్ లైన్లు పెడుతూ.. దేవుళ్ల మీద ఓట్లు కేసీఆర్ మీద తిట్లతో ఊదరగొడుతూ తెలంగాణ ప్రజానీకాన్ని మోసం చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ అసమర్థ పాలన ప్రజలంతా గమనిస్తున్నారని ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి కర్రు కాల్చి వాత పెట్టడానికి ప్రజలు సిద్దంగా ఉన్నారని అన్నారు. ఈ పార్లమెంటు ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి ఉద్యమకారుడైన గాలి అనిల్ కుమార్ ను గెలిపించాలని నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో బిఆర్ఎస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## రంజిత్ రెడ్డి గెలుపు ఖాయం

- చేవెళ్ళ గ్రామ మాజీ ఉప సర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్



**చేవెళ్ల మే 10 (ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి ముమ్మర ప్రచారం నిర్వహిస్తున్నారు. రంజిత్ రెడ్డి గెలుపే లక్ష్యంగా చేవెళ్ల మండల కేంద్రంలో నాయకులు కార్యకర్తలతో కలిసి చేవెళ్లలో హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఎన్నికల ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారం భాగంగా చేవెళ్ల మాజీ ఉప సర్పంచ్ మాట్లాడుతూ%ఈ% పార్లమెంటు ఎన్నికల్లో రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తామన్నారు. ఆయన గెలుపు కోసం కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలన్నారు. చేవెళ్ల పార్లమెంట్ కేంద్రం నుంచి భారీ మెజారిటీ అందిస్తామన్నారు. పిలిస్తే పలికే నేత అన్నారు. ప్రజలకు రాజకీయాల్లోకి వచ్చారన్నారు. అనతి కాలంలోనే అందరికి దగ్గరయ్యాడన్నారు. చేవెళ్ల పార్లమెంట్ ప్రజలకు రంజిత్ రెడ్డికి విడదీయలేని బంధం ఉందన్నారు. సొంత ఖర్చులతో ఆరోగ్య రథం ఏర్పాటుచేసి గ్రామాల ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్నరన్నారు. ప్రజల కష్టసుఖాలు తెలిసిన వ్యక్తిగా ఆపదలో తన ఇంటి తలుపు తడితే తోచిన రీతిన ఆర్థిక సాయం అందిస్తూ ప్రజలకు అండగా నిలుస్తున్నారని అన్నారు. ఎంపీగా ఈ ప్రాంత అభివృద్ధి కోసం పాటుపడరన్నారు. రంజిత్ పార్లమెంట్ కు పంపితే ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుంది అన్నారు. రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు సూచించారు.

## ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ, సమావేశం

- సమావేశంలో పాల్గొన్న అడిషనల్ డీఆర్డీఓ సుభాషిని
- మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం - 843 పనులకు 4.48 కోట్ల ఆడిట్
- ఉపాధి హామీ పనుల్లో తప్పులు జరిగితే సహించేది లేదు



**యాచారం, మే 10 (ప్రజాజ్యోతి):** 2023 - 24 ఏడాదికి గాను ఉపాధి హామీ పనుల్లో దొరలిన పొరపాట్లను వచ్చే ఏడాది కి మళ్లీ పునరావృతం కాకుండా క్షేత్రస్థాయిలో అధికారులు ప్రణాళిక బద్ధమైన చర్యలు తీసుకోవాలని అడిషనల్ డీఆర్డీఓ సుభాషిని పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం 15వ విడతల సామాజిక తనిఖీలో భాగంగా 2023 - 24 ఏడాదికి గాను శు క్రవారం మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుభాషిని మాట్లాడుతూ 843 పనులకు 4.48 కోట్ల ఆడిట్ జరిగిందని పేర్కొన్నారు. గ్రామాల్లో సామాజిక తనిఖీ బృందం గ్రామాల్లో తనిఖీలు నిర్వహించారని తనిఖీల్లో పలు విషయాలు తమ దృష్టికి వచ్చాయని పేర్కొన్నారు. కొన్ని గ్రామాల్లో అక్కడక్కడ అస్తవ్యస్తంగా మస్టర్లలో కూలీల పేర్ల నమోదు ప్రక్రియలో పొరపాట్లు జరిగాయని అన్నారు. ఉపాధి హామీ పనుల పర్యవేక్షణలో సంబంధిత అధికారులు అక్కడక్కడ నిర్లక్ష్యం వహించారని అసహనం వ్యక్తం చేశారు. పనుల నిర్వహణలో ఫీల్డ్ అసిస్టెంట్లు తమకు అనుకూలంగా ఉన్న వారి పేర్లను నమోదు చేశారని విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు. ఉపాధి హామీ పనుల్లో గ్రామస్థాయిలో ఇకమీదట తప్పులు జరిగితే సహించేది లేదని హెచ్చరించారు. సమావేశంలో అధికారులు పద్మావతి, సునీత, కొండయ్య, ఎంపీడీవో నరేందర్ రెడ్డి, సామాజిక తనిఖీ బృందం, ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## దేశ సమైక్యత, అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

- షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ - ఆగస్టు 15 నాటికి రైతు రుణమాఫీ చేసి తీరుతాం
- మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి



**నందిగామ, మే 10(ప్రజాజ్యోతి):** దేశం అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధిని సాధించాలంటే కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి చెప్పినట్టుగా ఆగస్టు 15 నాటికి రైతు రుణమాఫీ చేసి తీరుతామని మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి అన్నారు. బుధవారం చౌదరిగూడ మండల పరిధిలో తుమ్మలపల్లి గ్రామంలో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్యామ్ సుందర్ రెడ్డి తదితరులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి వస్తేనే బడుగు బలహీన వర్గాలకు అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమం అందుతుందని, మనకు ఇండ్లు వస్తాయి, రుణమాఫీ జరుగుతుంది, 200 యూనిట్ల ఉచిత కరెంట్ ఇస్తాం అని అన్నారు, ప్రతి ఒక్కరు తప్పకుండా చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజు మరియు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.